

ANDHRA PATRIKA
Regd. No. H/HD. 231
ఉదయం
*

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ఆంధ్రపత్రిక

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

సంపుటం: 76 సంచిక: 313 | హైదరాబాదు బుధవారం 14-2-90 | పుటలు: 8 వెల: 1-30 పైసలు

Thought for the day
The artist ought never to perpetuate a temporary expression.
– Emerson
BAPALAL & CO. JEWELLERS
24/1, Cathedral Road, Madras - 600 086. Phone : 473030
Perpetuating permanent expressions for over three generations.

పిట్కో, మొరెస్కో ఖాతాలకు తాళాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:

బోఫోర్స్ వివాదానికి సంబంధించి స్విస్ బాంకులలో పిట్కో, మొరెస్కో, మొయినియో పేర్ల గ్రహించిన్న రహస్య ఖాతాలకు ఫెడరల్ కోర్టు స్తంభింపచేసే సూచనలు వున్నాయి. స్విస్ బాంకులలోని కొన్ని రహస్య ఖాతాలను స్తంభింపజేయాలని సి.బి.ఐ. అందజేసిన విజ్ఞప్తి పత్రం సరైన పద్ధతిలోనేవుందని స్విస్ అధికారులు చెప్పడంతో యీ ఖాతాలకు స్తంభింపచేస్తారనే విశ్వాసం కలిగిందని సి.బి.ఐ వర్గాలు తెలిపాయి.

తాము అందించిన లేఖను బెర్నె ఫెడరల్ జడ్జి పెరేడిన్ పరిశీలిస్తున్నారని, రహస్య ఖాతాలు కల కొందరికి నోటీసులు జారీచేస్తారని ఆశిస్తున్నామని ఆవర్గాలు చెప్పాయి.

ఇదిలావుండగా విన్ చద్దా, హిందూజా సి.బి.ఐ ఎదుట హాజరుకావడానికి గడువును అధికారులు పొడిగించారు. గతంలో విధించిన గడువు సోమవారంతో సమాప్తమయింది. స్విస్ అధికారులు దర్యాప్తు విషయంలో బాగా సహకరిస్తున్నారని సి.బి.ఐ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే స్విస్ అధికారులు బోఫోర్స్ దర్యాప్తు కోసం ఈ నెల 28 వరకూ ఆరు రహస్య ఖాతాలను స్తంభింపచేశారు.

విన్ చద్దా సమన్లకు అందకుండా పోతున్నారని, ప్రవాస భారతీయుడైన హిందుజా బ్రిటన్‌లో లేరని సి.బి.ఐ వర్గాలు తెలిపాయి.

ఛద్దా, హిందూజాలకు సి.బి.ఐ గడువు పెంపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:

బోఫోర్స్ కుంభకోణం విషయంలో సి.బి.ఐ. (కేంద్ర నేరపరిశోధకశాఖ) ముందు హాజరుకావడానికి విన్ చద్దా, జి.పి.హిందూజాలకు గడువు పెంచుతున్నట్టు సి.బి.ఐ. మంగళవారం ప్రకటించింది.

బోఫోర్స్ కుంభకోణంపై దాఖలుచేసిన ప్రాథమిక దర్యాప్తు నివేదికలో పేర్కొన్న 14 మందిలో వీరిద్దరూకూడా వున్నారు. సి.బి.ఐ. ముందు హాజరుకావడానికి విన్ చద్దా, హిందూజాలకు ఇచ్చిన గడువు సోమవారంతో ముగిసింది. గడువు నిన్నటితో ముగిసినప్పటికీ వారిద్దరికీ సి.బి.ఐ నోటీసు ఇంకా అందచేయవలసివుందని సి.బి.ఐ. వర్గాలు తెలిపాయి.

అయితే గడువును ఎంతవరకు పెంచిందీ ప్రకటించలేదు.

కాశ్మీర్ సమస్యపై డిక్యులర్ దౌత్యం

ఐక్యరాజ్యసమితి, ఫిబ్రవరి 13:

పాకిస్తాన్‌లో ఏర్పాటైన "జాతీయ మండలి"దృష్టిలో అవసరమైతే కాశ్మీర్ సమస్య విషయంలో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శిని మధ్యవర్తిగా వ్యవహరించవలసిందిగా కోరగలమని సమితిలో పాక్ రాయబారి నసీం అహ్మద్ తెలిపారు.

సమితి ప్రధాన కార్యదర్శి డిక్యులర్‌ను కలుసుకొన్న అనంతరం విలేకరులతో మాట్లాడుతూ "కాశ్మీర్ సమస్య పరిష్కారానికి ఇదో మార్గం"అని అన్నారు.

"సాధ్యమైన అన్ని శాంతియుత మార్గాలలో అంతర్జాతీయ, జాతీయ వేదికలపై జమ్ము- కాశ్మీర్ ప్రజల ఆశయానికి, ప్రయోజనాలకు మద్దతు"యివ్వడానికి పాక్ పార్లమెంటు శనివారంనాడు ఒక "జాతీయ మండలి"ని ఏర్పాటు చేసింది.

సమితి ప్రధాన కార్యదర్శి మధ్యవర్తిత్వంపై జాతీయ మండలి ఎప్పుడు నిర్ణయం తీసుకుంటుందని ప్రశ్నించగా ఆ సంస్థకు కాలప్రణాళికను నిర్ధారించటం తనపనికాదని అహ్మద్ అన్నారు.

కాశ్మీర్ సమస్యపై అహ్మద్ పాక్ వైఖరిని వివరించిన అనంతరం సమితి ప్రధాన కార్యదర్శి డిక్యులర్ హింసాకాండను, ప్రాణనష్టాన్ని నివారించడానికి సంబంధిత పక్షాలన్నీ నిగ్రహంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

భారత భూభాగంపై తమ ప్రభుత్వం కల్లోలాన్ని సృష్టిస్తోందని నిరాధార, అసమంజస ఆరోపణలు వచ్చినందున పరిస్థితిలోని "నిజానిజాల"ను తెలియజేయడానికే తాను ప్రధానకార్యదర్శిని కలిశానని, విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశానని నసీమ్ అహ్మద్ వివరించారు.

భద్రతామండలి తీర్మానాల మేరకు ఐక్యరాజ్యసమితి పర్యవేక్షణలో పక్షపాత రహితంగా ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహించడం ద్వారా జమ్ము-కాశ్మీర్ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని సాధించాలని డిమాండ్ చేస్తూ ఒక ప్రకటనను ఆయన సంపిణీచేశారు.

విద్యార్థులతో సహా నిరాయుధులైన ప్రదర్శకులపై భారత దళాలు కాల్పులు

(మిగతా 2వ పేజీలో)

కిడ్నాప్‌అయిన ఎ.ఇ. విడుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

సికింద్రాబాద్, ఫిబ్రవరి 13(నవవార్త): కిడ్నాప్‌కు గురైన పంచాయితీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ నర్సారెడ్డిని నక్సలైట్లు మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు విడిచిపెట్టారు. నర్సారెడ్డి తన సొంత పనిమీద పోల్కంపల్లి వెళ్లి వస్తుండగా నక్సలైట్లు ఆదివారం ఉదయం ఆయనను కిడ్నాప్ చేసిన విషయం పాఠకులకు తెలిసింది.

డి.ఐ.జి. శ్రీ శ్రీరాములు అభ్యర్థన మేరకు ముగ్గురు పత్రికా విలేకరులు మధ్యవర్తిత్వం నెరపి శ్రీ నర్సారెడ్డి విడుదలకు కృషి చేశారు. 17 మంది మిలిటెంట్లు తాను పారిపోకుండాను, పోలీసులు దాడిచేయకుండానూ గ్రెనేడ్లతోనూ, తుపాకులతోనూ రాత్రింబవళ్లు కాపలాకాసినట్లు శ్రీ నర్సారెడ్డి చెప్పారు.

అసెంబ్లీఎన్నికల్లో కాంగ్రెస్‌బోణీ

ఇంఫాల్, ఫిబ్రవరి 13:

మణిపూర్ శాసనసభకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ విజయపరంపర సాధించడం మొదలుపెట్టింది. కడపటివార్తలందేసరికి ప్రకటించిన పది స్థానాల్లో ఆరుస్థానాలు కాంగ్రెస్‌పార్టీ కైవసం చేసుకొంది.

సగూర్‌బంద్ నియోజకవర్గం నుండి మణిపూర్ ముఖ్యమంత్రి శ్రీ ఆర్.కె. జయచంద్రసింగ్ ఎన్నికయ్యారు. ఆయన తన సమీప ప్రత్యర్థి మణిపూర్ పీపుల్స్ పార్టీ అభ్యర్థి శ్రీ ఎన్. కుమార్‌సింగ్‌ను 1648 ఓట్ల ఆధిక్యతతో ఓడించారు. శ్రీ జయచంద్రసింగ్ ముక్కోణపు పోటీని ఎదుర్కొన్నారు.

రాష్ట్రమంత్రి శ్రీ నిమాయ సింగ్ లూమాంగ్ తనసమీప మణిపూర్ పీపుల్స్‌పార్టీ అభ్యర్థిపై నాలుగువేల ఓట్ల తేడాతో ఎన్నికయ్యారు.

ఇప్పటివరకు ప్రకటించిన ఫలితాల్లో జనతాదళ్ రెండు స్థానాలు మణిపూర్ పీపుల్స్‌పార్టీ రెండు స్థానాలను కైవసం చేసుకొన్నాయి.

60 స్థానాలుగల శాసనసభలో సోమవారం 58 స్థానాలకు ఎన్నికలు జరిగాయి.

మాటేలుమీకంట్లోమీ వేలుమానోట్లో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:

పాకిస్తాన్ అధీనంలో ఉన్న భూభాగం నుంచి అక్రమిత కాశ్మీర్‌లోకి ప్రవేశింపజూస్తున్న పౌరులపై భారత్ తుపాకీలను ఎక్కుపెట్టకూడదని పాకిస్తాన్ విజ్ఞప్తి చేసింది.

పాకిస్తాన్ విదేశాంగ కార్యదర్శి, సోమవారం నాడు భారత విదేశాంగా కార్యదర్శి ఎస్.కె. సింగ్‌కు ఈ విజ్ఞప్తి చేసినట్టు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

ఈ విషయాన్ని ఒక సీనియర్ దౌత్యవేత్త నుంచి రాబట్టిన అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ పాకిస్తాన్, ఇంకా సమాచారాన్ని అందిస్తూ, కాశ్మీరీయులకు మద్దతుగా నిరసన ప్రకటిస్తున్న పౌరులపై భారత్ కాల్పులు జరపకూడదని శ్రీ సింగ్‌కు పాకిస్తాన్ విదేశాంగ కార్యదర్శి తెలిపినట్టు పేర్కొంది.

అయితే దీనికి భారత్ ప్రతిస్పందన గాని, కాశ్మీర్‌లోకి ప్రవేశిస్తున్న పాకిస్తాన్ పౌరులను ఆపటానికి పాకిస్తాన్ భారత్‌కు హామీలేమైనా ఇచ్చిందా? అన్న విషయం కాని వెల్లడించటంలేదు.

అయితే రెండు దేశాల సరిహద్దులలో శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు భారత్, పాకిస్తాన్ సీనియర్ సైనికాధికారులు కలిసి వ్యవహరిస్తుననట్టు పాకిస్తాన్ రేడియో తెలిపింది.

ఈ నెలలో సరిహద్దులను దాటటానికి పాకిస్తాన్ పౌరులు రెండుసార్లు చేసిన ప్రయత్నాలలో భారత్-పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. ఈ పౌరులపై సానుభూతి ప్రకటిస్తున్న పాకిస్తాన్ వారు అక్రమంగా భారత్‌లోకి చొరబడ్డాన్ని మాత్రం ఖండించటం లేదు.

కాశ్మీర్ ఉద్రిక్తతలలో పాకిస్తాన్ జోక్యముందని భారత్ నిరూపించలేక పోయిందని పాకిస్తాన్ ఐక్యరాజ్యసమితి ప్రతినిధి ఖాసిమ్ అహమద్ యు.ఎన్. ప్రధాన కార్యదర్శికి చెప్పినట్టు రేడియో ప్రకటించింది. కాశ్మీర్ పోరాటానికి పాకిస్తాన్

(మిగతా 2వ పేజీలో)

ఇదే పాక్ వైఖరి

ఫైళ్ళుపదిలం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13:

రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి శ్రీ కోనేరు రంగారావు కోటి రూపాయల ముడుపులు పుచ్చుకొని సహకార గృహ నిర్మాణ సంఘాలకు మినహాయింపులు ఇచ్చారనే ఆరోపణకు సంబంధించిన 33 ఫైళ్ళు తన వద్దనే వున్నాయని ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి చెప్పారు.

మద్రాసు నుంచి విమానంలో వచ్చిన ముఖ్యమంత్రి మంగళవారం విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధుల సమావేశంలో పలు ప్రశ్నలకు జవాబులు ఇచ్చారు.

ముప్పైమూడు ఫైళ్ళను తన వద్దకు తెప్పించుకున్నందుకు కుంభకోణం గురించి ఆరోపించిన భారతీయ జనతాపార్టీ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ బండారు దత్తాత్రేయకూడా తనకు అభినందనలు చెప్పారని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తిని అభివృద్ధి చేయడానికి కేంద్ర మంత్రులు శ్రీ అరిఫ్‌మహ్మద్‌ఖాన్, శ్రీ గురుపాదస్వామి తమతో పూర్తిగా సహకరిస్తామని వాగ్దానం చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

తాను, శ్రీ అరిఫ్‌మహ్మద్‌ఖాన్ కలిసి విమానంలో ప్రయాణించామని, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ రోశయ్య మరికొందరు పార్లమెంటు సభ్యులతో కలిసి కూడా శ్రీ గురుపాదస్వామి, శ్రీ అరిఫ్‌మహ్మద్‌ఖాన్‌లతో విద్యుత్ సమస్య గురించి ఢిల్లీలో చర్చలు జరిపారని అన్నారు.

రాష్ట్రంలో గ్యాస్ ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేసే కేంద్రాల్ని పైపులైనులు చేయకుండా ఆయా ప్రదేశాల్లోనే నెలకొల్పడానికి కేంద్ర మంత్రులు సంసిద్ధత వ్యక్తం చేసినట్లు ఆయన చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం 8వ ప్రణాళికలో రాష్ట్రానికి కేటాయించిన నిధుల్లోనే విద్యుత్ ఉత్పత్తిని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలను సిద్ధం చేస్తామని అన్నారు. అయితే ఇతర రాష్ట్రాలనుంచి మన రాష్ట్రానికి విద్యుత్తును సరఫరా చేసే విషయంలో కేంద్ర ప్రభుత్వంతో ఎలాంటి నిర్ణయం జరగలేదని ఆయన మరో ప్రశ్నకు జవాబిచ్చారు.

తాను ఒరిస్సా, మహారాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులతరఫున ప్రచారం చేస్తానని, తన ప్రచార తేదీలను శ్రీ కె.ఎన్.సింగ్ నిర్ణయిస్తారని ముఖ్యమంత్రి అన్నారు.

మార్చి 14న రైల్వే బడ్జెట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:

వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రైల్వే బడ్జెట్‌ను మార్చి 14న లోక్‌సభకు సమర్పిస్తారు. ఈ విషయాన్ని మంగళవారం విడుదలచేసిన ఒక అధికార ప్రకటనలో తెలియచేశారు.

చెన్నా ప్రకటన

అవకతవకల పరిశీలనకు ఆరునెలలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:

నంజీవినీ వనస్పతి యంత్రాల కొనుగోలులో జరిగిన అవకతవకల పరిశీలనకు కనీసం ఆరు నెలలు పడుతుందని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ శ్రీ టి.ఎన్. చతుర్వేది తెలిపారు.

ఈ పరిశీలన అంతా సుదీర్ఘ సంక్లిష్ట విధానాలతో కూడుకొనివుందని ఆయన విలేకరులతో ఇష్టాగోష్ఠి సమావేశంలో అన్నారు. "దీనితో సంబంధంవున్న వారందరి వ్యాఖ్యలను మేము సేకరించాలి. మా ప్రశ్నలన్నింటికీ సమాధానాలు యివ్వడానికి వారు ఎంతో వ్యవధి తీసుకుంటారు. దీనివల్ల పరిశీలనలో అనవసర జాప్యం అనివార్యమవుతుంది" అని శ్రీ చతుర్వేది చెప్పారు.

వనస్పతి యంత్రాల దిగుమతికి సంబంధించిన ఫైళ్లను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ పరిశీలనకు పంపాలని ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని విలేకరులు ఆయనకు తెలిపారు.

"ఇది నాకు నిజంగా కొత్తవార్త" అని ఆయన అన్నారు. ప్రాథమిక విచారణలో ఈ అవకతవకల గురించి కూలంకషంగా పరిశీలించలేదని ఆయన అన్నారు.

సరిహద్దులు సడలిపోయాయి

నాగ్‌పూర్, ఫిబ్రవరి 13:

కాశ్మీర్, పంజాబ్ సమస్యలపై నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న మెతకధోరణిని విమర్శిస్తూ కాంగ్రెస్(ఐ) అధ్యక్షుడు, మాజీ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ మంగళవారంనాడు మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.

రాష్ట్రంలోని నాలుగు శాసనసభ నియోజకవర్గాలలో ప్రసంగిస్తూ శ్రీ రాజీవ్ సరిహద్దు రాష్ట్రాలలో ఇది వరకెన్నడూలేని విధంగా పరిస్థితి దిగజారిపోయిందని అన్నారు.

కాశ్మీర్‌లో రుబియా సయ్యిద్ కేసును అడ్డుపెట్టుకొని ఉగ్రవాదులు కేంద్ర ప్రభుత్వాన్ని తమ కోరికలకు లొంగిపోయేట్లు చేస్తే, పంజాబ్‌లో ఉగ్రవాదులు గురుద్వారాలో తిరిగి ఆయుధాలను పేర్చటం మొదలుపెట్టారని ఆయన వ్యాఖ్యానించారు.

రాంచి నుంచి ఇక్కడికి వచ్చిన శ్రీ రాజీవ్‌తోపాటు ప్రచార సభల్లో ముఖ్యమంత్రి శరద్‌పవార్, రిపబ్లికన్ పార్టీ నాయకుడు రామ్‌దాస్ అత్వాలేలు కూడా పాల్గొన్నారు.

రూబియా కిడ్నాప్‌పై ప్రజల్లో చాలా అనుమానాలు ఉన్నాయని శ్రీ రాజీవ్ అన్నారు. ఒక ఖైదీకి మారుగా రూబియాను విడిపించడానికి ఫరూక్ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసుకున్న తరుణంలో, కేంద్ర ప్రభుత్వం ఐదుగురు తీవ్రవాదులను వదిలిపెడతామని హామీ ఇచ్చిందని ఆయన విమర్శించారు. ఈ ఐదుగురిలో ఒకరు పాకిస్తాన్ దేశస్థుడని ఆయన చెప్పారు. అప్పుడు ఫరూక్ ప్రభుత్వం తీవ్రవాదుల ఇళ్లను సోదా చేసినప్పుడు ఒక ఇంటిలో శ్రీ ముఫ్తీ సయ్యిద్‌కు చెందిన వస్తువులు కొన్ని కనిపించాయని శ్రీ రాజీవ్ వెల్లడించారు. ఒక ఉగ్రవాది ఇంటికి శ్రీ సయ్యిద్ వస్తువులు ఎలా చేరగలిగాయి? అని ఆయన ప్రశ్నించారు.

కాంగ్రెస్(ఐ) అధికారంలో ఉండగా కాశ్మీర్‌లోకి పాకిస్తాన్ తన ప్రజలను చొప్పించటానికిగాని, మనపై పాకిస్తాన్ విదేశాంగమంత్రి బెదరింపు ప్రకటనలు చెయ్యటానికి సాహసించి ఉండేవారు కాదని శ్రీ రాజీవ్ అన్నారు.

రైతుల రుణాల మాఫీ విషయంలో నేషనల్ ఫ్రంట్ సందిగ్ధ పరిస్థితిలో ఉందని శ్రీ రాజీవ్ అన్నారు.

శాసనసభ ఎన్నికల్లో సీట్ల పంపిణీలో పార్టీలో తలెత్తిన అసమ్మతిపై వ్యాఖ్యానిస్తూ శ్రీ రాజీవ్ తక్కువ సంఖ్యలో ఉన్న తిరుగుబాటు నాయకులు కాంగ్రెస్(ఐ) పార్టీని ఏమీ చెయ్యలేరని అన్నారు.

సోవియట్ నాయకుల ప్రత్యేకసమావేశం

మాస్కో, ఫిబ్రవరి 13:

సోవియట్ అధ్యక్షపదవిని పటిష్టం చేయడానికి జాతీయ కాంగ్రెస్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సోవియట్ నాయకత్వం పిలుపునిచ్చింది.

పాండిచ్చేరిలో కాంగ్రెస్, డి.ఎం.కె హోరాహోరీ

పాండిచ్చేరి, ఫిబ్రవరి 13:

పాండిచ్చేరి శాసనసభ ఎన్నికల్లో ఆధిక్యతను దక్కించుకోడానికి అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్షమైన ద్రవిడ మున్నేట్రకళగమ్ తీవ్రంగా పోటీ పడుతున్నాయి. 30 స్థానాలున్న శాసనసభలో కాంగ్రెస్ 17 స్థానాలకు, డి.ఎమ్.కె. 18 స్థానాలకు పోటీ చేస్తున్నాయి.

అంటే ఒంటరిగా ఆధిక్యతను సంతరించుకోలేమన్న అనుమానంతో అధికారం కైవసంచేసుకోడానికి మిత్రపక్షాలపై ఆధారపడుతున్నాయి. 1969 నుండి కూడా ఇక్కడ అధికారంలో సాగిన పక్షాలు మిత్రపక్షాల దయాదాక్షిణ్యాలమీదనే ఆధారపడ్డాయి. ఈసారి కూడా ఏ రాజకీయపక్షానికి అవసరమైన ఆధిక్యత రాకపోవచ్చని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

కాంగ్రెస్ తమిళనాడులో తన మిత్రపక్షమైన అన్నా డి.ఎం.కె.తో పొత్తు కుదుర్చుకుంది. అన్నా డి.ఎం.కె. 13 స్థానాలలో పోటీ చేస్తోంది. జనతాదళ్, సి.పి.ఐ., సి.పి.ఎం.లతో డి.ఎం.కె. పొత్తు కుదుర్చుకొంది. జనతాదళ్ 7, సి.పి.ఐ 3, సి.పి.ఎం. 2 స్థానాలకు పోటీ చేస్తున్నాయి.

ప్రచార జోరు అధికంగానే ఉన్నప్పటికీ అనుకున్నంతసవ్వడి కనబడడం లేదు. అభ్యర్థులు ఇంటింటికీ తిరిగి ఓట్లడుగుతున్నారు. ఇక్కడ వాల్‌పోస్టర్లు, లౌడ్‌స్పీకర్లు బహిరంగసభలు తక్కువగానే ఉన్నాయి.

పాండిచ్చేరి భారతదేశంలో కలిసినప్పటినుండి పూర్తి పదవీకాలం అధికారంలో ఉన్నది. మహమ్మద్ ఫరూఖీ మంత్రివర్గమే కావడంతో కాంగ్రెస్ పరిస్థితి కొంచెం మెరుగ్గా ఉన్నట్లు కనబడుతోంది. కాంగ్రెస్‌కు 15 మంది సభ్యులు మాత్రమే ఉండడంతో ఫరూఖీ ప్రభుత్వం కూడా అరుగురు సభ్యుల అన్నా డి.ఎం.కె. మద్దతు పొందవలసి వచ్చింది.

ఒక విశ్వవిద్యాలయస్థాపన, విమానాశ్రయం, చేపలుపట్టడానికి కేంద్రం, ఇంగ్లీషు-ఫ్రెంచి కౌశిమిల్లులు తిరిగి తెరిపించడం మొదలైనవి 5 సంవత్సరాల అధికారంలో సాధించిన విజయాలుగా ఆయన చెప్పుకొంటున్నారు. అయితే కేంద్రంలో అధికారంలోఉన్న జనతాదళ్ కే పాండి ప్రజలు వోటు చేస్తారని డి.ఎమ్.కె, జనతాదళ్ ఆశిస్తున్నాయి. కేవలం రు.60కోట్లు ఆదాయం ఉన్న ఈ కేంద్రపాలితప్రాంతానికి కేంద్రప్రభుత్వం రు.120 కోట్ల బడ్జెట్ రాయితీ ఇవ్వడం దీనికి ప్రధానకారణం.

ఈ వాదనను ఖండిస్తూ కేంద్రంలో వామపక్షం అధికారంలోఉన్నా రాయితీ తప్పదని ముఖ్యమంత్రి శ్రీ ఫరూఖీ అన్నారు. స్థిరంగాపాలనసాగించిన తమ పక్షానికే ప్రజలు అధికారం కట్టబెడతారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

వైజ్ఞానికంగా స్త్రీలు ఇంకా అభివృద్ధిచెందాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13:

దేశంలో పురుషులతోపాటు సమానంగా స్త్రీలు కూడా విజ్ఞాన శాస్త్రరంగంలో అభివృద్ధి చెందవల్సి ఉందని స్త్రీ, పురుషులు సమానంగా విజ్ఞానరంగంలో అభివృద్ధి చెందిననాడే దేశం పూర్తిస్థాయిలో ప్రగతి చెందుతుందని రాష్ట్ర గవర్నర్ శ్రీ కృష్ణకాంత్ అన్నారు.

ఆయన మంగళవారం సాయంత్రం నగరంలో జరుగుతున్న పారిశ్రామిక ప్రదర్శనలో బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ఆయన ప్రసంగించారు. సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందినా ఫలితంగా ఉండదని, సాంకేతికరంగంతోపాటు విజ్ఞాన శాస్త్రరంగాభివృద్ధి కూడా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. విజ్ఞాన శాస్త్రం నగ్నసత్యం బోధిస్తుందని, దాన్ని ఎవరూ కాదనలేరని శ్రీ కృష్ణకాంత్ అన్నారు.

పారిశ్రామిక ప్రదర్శనలు ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని, దేశానికి స్వతంత్ర్యంకోసం పోరాడుతున్నప్పుడు జరిగిన కాంగ్రెస్‌సభలో ఒకప్రారి ప్రముఖ నాయకుడు శ్రీ లాలాజపతిరాయ్ స్వతంత్ర పోరాటంలో భాగంగా పారిశ్రామిక ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేయాలని సూచించారని చెప్పారు. అప్పటి నుంచి ప్రారంభం అయిన ప్రదర్శనలు ఈ రోజు వరకు విజయవంతంగా కొనసాగడం ఎంతో ఆనందాన్ని కల్గిస్తోందని ఆయన అన్నారు.

హైదరాబాద్ నగరంలో 1938లో ప్రారంభం అయిన పారిశ్రామిక ప్రదర్శనకు గొప్ప చరిత్ర ఉందని, ఎగ్జిబిషన్ సొసైటీతో పాటు ఉస్మానియా పట్టభద్రులసంఘం చేస్తున్న కృషికూడా ప్రశంసనీయ మైందని శ్రీ కృష్ణకాంత్ అన్నారు.

వీరు ఎన్నో విద్యాసంస్థలను నడుపుతున్నందుకు, ముఖ్యంగా మహిళలకోసం సాంకేతిక విద్యాకళాశాలు కల్పించడం కూడా గొప్ప విప్లవమని గవర్నర్ శ్రీ కృష్ణకాంత్ వర్ణించారు.

లాకప్‌హత్యలు 111, 202 ఎన్‌కౌంటర్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13:

1980-90 దశాబ్దకాలంలో 202 మందిని రాష్ట్ర పోలీసులు ఎన్‌కౌంటర్లలో కాల్చివేసారని రాష్ట్రపౌరహక్కుల సంఘం అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది శ్రీ కె.జి. కన్నాభిరాన్ ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డికి వ్రాసిన ఒక బహిరంగలేఖలో పేర్కొన్నారు.

కేవలం తొమ్మిది జిల్లాలలోనే ఈ ఎన్‌కౌంటర్లు జరిగాయని, కరీంనగర్ జిల్లాలో 51, ఆదిలాబాద్ జిల్లాలో 42, వరంగల్ జిల్లాలో 38, నిజామాబాద్ జిల్లాలో 27, విశాఖపట్నం జిల్లాలో 12, ఖమ్మం జిల్లాలో 11, పశ్చిమగోదావరి జిల్లాలో 10, నల్లగొండ జిల్లాలో 10, రంగారెడ్డి జిల్లాలో ఒకరు ఎన్‌కౌంటర్లో మరణించారని శ్రీ కన్నాభిరాన్ తన లేఖలో వివరంగా పేర్కొన్నారు.

1984 నుంచి 1989 వరకు రాష్ట్రంలో లాకప్ చావుల్లో 111 మంది ప్రాణాలు కోల్పోయారని, వీటన్నింటికి పోలీసులు ఏవో కథలు అల్లుకున్నారని, ఏ వ్యక్తి ఏ తేదీన ఎక్కడి పోలీస్‌స్టేషన్‌లో మరణించాడో వివరంగా ఆయన పేర్కొన్నారు. ఇరవై ఎనిమిదిమంది పోలీసుల కష్టడినుంచి అదృశ్యమయ్యారని, వీరి అదృశ్యంకు సంబంధించి ప్రభుత్వం విచారణకు ఆదేశించడంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం టి.ఎల్.ఎన్. రెడ్డి కమిషన్‌ను నియమించినప్పటికీ కమిషన్ పరిధిలోకి కేవలం పీపుల్స్‌వార్ గ్రూపుకు చెందిన గోపగాని అయిలయ్య, రాజమల్లులనే చేర్చారని, మరో ఇద్దరి అదృశ్యంపై కరంగల్ ఆర్డీవో, వాన్కకొండ ఎం.ఆర్.ఓ. లు దర్యాప్తు చేస్తున్నారని, మిగిలిన అదృశ్యచర్యలపై ఎలాంటి విచారణ జరగడంలేదని శ్రీ కన్నాభిరాన్ వివరించారు. ఎన్‌కౌంటర్లు చేయడంలో రాష్ట్ర పోలీసులు సిద్ధహస్తులని, ప్రతి ఏటా సగటును 33 మంది చొప్పున గత ఇరవై సంవత్సరాలనుంచి 660 మందిని కాల్చివేసారని ఆయన వివరించారు.

రాష్ట్రంలో అదృశ్యమైన వ్యక్తులందరిని టి.ఎల్.ఎన్. రెడ్డి కమిషన్ పరిధిలోకి తేవాలని గత ప్రభుత్వానికి పౌరహక్కుల సంఘం ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసిన పట్టించుకోలేదని, చివరకు తాము రాష్ట్రహైకోర్టులో రిట్ పిటిషన్ వేయగా హైకోర్టు ఆదేశించినప్పటికీ పట్టించుకోలేదని ఆయన తనలేఖలో పేర్కొన్నారు. సంఘ విద్రోహశక్తుల పేరిట రాష్ట్రంలోని అమాయక ప్రజలను పోలీసులు వేధిస్తున్నారని, ప్రజాస్వామ్య పద్ధతులలో ఎన్నికలలో పోటీచేస్తున్న అభ్యర్థులనుకూడా సంఘ విద్రోహశక్తులనే సాకుతో వేధించారని ఆయన తూనే వున్నారని ఆయన వివరించారు.

టాడా

1985లో పంజాబ్ టెర్రరిస్టులకోసం ప్రారంభించబడిన టాడా చట్టంను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత తెలుగుదేశం ప్రభుత్వం 2140 మంది మీద ప్రయోగించి అక్రమంగా వేధింపులకు గురిచేసిందని, దేశంలో మొత్తం 19 వేల మందిపైనే టాడా చట్టం క్రింద నేర ప్రయోగం జరిగితే కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే 2140 మందిపై ఈ చట్టం అమలు జరపడంలోనే ప్రభుత్వ ఉద్దేశ్యం అర్థమయిందని శ్రీ కన్నాభిరాన్ ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డికి తనలేఖలో తెల్పారు.

రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల్లో గతప్రభుత్వం శాశ్వతంగా పోలీస్‌స్టేషన్లు ఏర్పాటుచేసిందని, దాంతో పోలీసు దౌర్జన్యాలకు విద్యార్థులు కూడా బలికాకతప్పలేదని, స్కూల్‌షిప్పులు పెంచాలని సమ్మెచేసే విద్యార్థులుకూడా టాడా చట్టంక్రింద అరెస్టు

(మిగతా 2వ పేజీలో)

చెన్నాకు కన్నాభిరాన్ బహిరంగలేఖ

లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలో వంద గ్రామపంచాయతీలకు, కొన్ని మండల ప్రజాపరిషత్తులతోపాటు రెండు అసెంబ్లీ నియోకవర్గాల్లో సి.పి.ఐ.(ఎం.ఎల్) గ్రూపులమద్దతుతో గెలుపొందిన వారు పోలీసు వేధింపులకు

రాయచోటి 'తమ్ముడి'కి రక్షణకల్పించండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 13:

ఈ నెల 27వ తేదిన రాయచోటి అసెంబ్లీ ఉప ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ పాల కొండరాయుడుకి తగిన రక్షణ కల్పించాల్సిందిగా తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ మంత్రులు సర్వశ్రీ యనమల రామకృష్ణుడు, రాంచంద్రయ్యలు మంగళవారం నాడు విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు.

శ్రీ పాలకొండరాయుడుని, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను రాష్ట్ర ప్రభుత్వం అనేక పేధింపులకు గురి చేస్తున్నదని నియోజకవర్గ ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి భయపడుతున్నారని శ్రీ రామచంద్రయ్య ఆరోపించారు. కడప జిల్లాలోని డి.ఐ.జి., డిఎస్.పి., సర్కిల్, సబ్ ఇన్‌స్పెక్టర్లను భారీ ఎత్తున బదిలీచేసి, కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వున్న పోలీసు అధికారులను అక్కడ నియమించినట్లు ఆయన ఆరోపించారు.

కడప జిల్లా పోలీసు అధికారులు కాంగ్రెస్ పార్టీ అధికారులుగా ఆయన అభివర్ణించారు. రాయచోటి నియోజకవర్గంలో ఎక్కడపడితే అక్కడ జనాలను విపరీతంగా కొట్టి కాంగ్రెస్ పార్టీకి చెందినవారినివదలి, తెలుగుదేశం పార్టీకి చెందినవారిపై అక్రమకేసులు బనాయిస్తున్నారని వారు ఆరోపించారు.

శ్రీ పాలకొండరాయుడుని అనేక పేధింపులకు గురిచేస్తున్నారని, తనకు తగిన రక్షణ కల్పించాల్సిందిగా పార్టీ అధినేత శ్రీ ఎన్.టి. రామారావుకు సోమవారం శ్రీ రాయుడు టెలిగ్రాం చేసినట్లు ఆయన చెప్పారు. ఈ విషయాన్ని శ్రీ రామారావు రాష్ట్ర ఎన్నికల అధికారికి, కమీషనర్‌కు లేఖ రాసినట్లు వారు చెప్పారు. రాయచోటిలో ప్రశాంతంగా ఎన్నికలు జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలనివారు కోరారు. రాష్ట్ర సహకార శాఖామంత్రి శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి గత మూడు రోజులుగా రాయచోటిలో మకాంవేసి తెలుగుదేశం కార్యకర్తలను తీవ్రవేధింపులకు గురిచేస్తున్నారని శ్రీ రామచంద్రయ్య ఆరోపించారు.

తెలుగుదేశంపార్టీకి చెందిన 34 మంది కార్యకర్తలను పరిగి పాపిరెడ్డి గ్రామంలో అక్రమంగా కేసులు బనాయించారని ఆయన ఆరోపించారు. నవంబర్ 21 జరిగిన పార్లమెంటు ఎన్నికలలో ఎన్నికల అధికారిని హత్యచేసి బోగస్ పోసి తగులపెట్టారని ఆయన అన్నారు. కడప పార్లమెంటు ఎన్నికలలో రిగ్గింగ్ చేసిగెలిచిన శ్రీ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి రాయచోటిలో తెలుగుదేశం పార్టీ నాయకులు రిగ్గింగ్‌చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించడం విచారకరమని శ్రీ రామచంద్రయ్య అన్నారు. శ్రీ వై.ఎస్.ను 'మాస్టర్- ఆఫ్ రిగ్గింగ్'గా మాజీమంత్రి శ్రీ రాజశేంగౌడ్ విలేకరుల సమావేశంలో అభివర్ణించారు.

కాంగ్రెస్ పార్టీలో ఉన్నంతకాలం శ్రీ పాలకొండరాయుడుని ఉత్తముడు అని అభివర్ణించిన శ్రీ వైఎస్. కాంగ్రెస్ పార్టీనుండి బయటకు రాగానే మంచివాడుకాదని అనడం శోచనీయమని, పార్టీలు మారినంతమాత్రాన వ్యక్తుల అభిప్రాయం ఒకే విధంగా ఉంటాయని ఆయన అన్నారు.

రాయచోటిలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిస్తామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ కె. రోశయ్య ప్రకటన తమకు ఏ మాత్రం నమ్మకం లేదని అన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి కేంద్ర ఎన్నికల కమీషనర్ శ్రీ పేరిశాస్త్రిని కలిసి ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించామని ఆయన పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలో చేరాలని బలవంతం చేయడంపట్ల ఆయన తీవ్రంగా విమర్శించారు.

ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టపరుస్తామని పావురంగంటపాటూ అనర్గంగా ఉపన్యాసం చేసిన ముఖ్యమంత్రి డాక్టర్ మర్రిచెన్నారెడ్డి జిల్లా ప్రజాపరిషత్ అధికారులకు ఉన్న అధికారాలను కాలరాయడం శోచనీయమని వారు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం మీద నమ్మకంలేని కాంగ్రెస్ నాయకులు పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టం చేస్తామనడం శోచనీయమని వారు విమర్శించారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఒక వైపు దివాళా తీసిందని ప్రకటన చేస్తూనే మరోవైపు కార్పొరేషన్ చైర్మన్‌లకు జీతాలు పెంచుతున్నట్లు రహస్య ఉత్తర్వులు జారీచేయడంలో అర్థంలేదని వారు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన ప్రజాభివృద్ధి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దుచేస్తూవస్తున్నదని ప్రజాభివృద్ధి పథకాలు రాజకీయాలకు అతీతంగా ఉండాలని శ్రీ రామకృష్ణుడు, శ్రీ రామచంద్రయ్య పేర్కొన్నారు.

నరోజనిదేవి కంటి ఆస్పత్రి రజతోత్సవభవన సముదాయాన్ని ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి. ఫోటోలో మంత్రులు శ్రీ నమరసింహారెడ్డి, శ్రీ శ్రీనివాసులురెడ్డి వైద్యులు శ్రీ పి.శివారెడ్డి, శ్రీ బ్రహ్మజీరావు, శ్రీ రంగారెడ్డి వున్నారు.

రాష్ట్రానికొక భారత్ భవన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:

జాతీయ సమైక్యతను పెంపొందించి, వివిధ రాష్ట్రాల విద్యార్థులు యితర రాష్ట్రాలకు వెళ్లడానికి, సంస్కృతి ఐక్యతను పెంచడానికి విశ్వవిద్యాలయ నిధుల సంఘం (యు.జి.సి) దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన విశ్వవిద్యాలయాలలో "భారత్ భవన్ హాస్టళ్ల"ను నెలకొల్పుతుంది.

ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక "భారత్ భవన్ హాస్టల్"ను నెలకొల్పుతారు. కేంద్రపాలిత ప్రాంతాల్లో యీ హాస్టళ్ల స్థాపన విషయాన్ని యు.జి.సి నిర్ణయిస్తుంది.

మెట్రోపాలిటన్ నగరాలలోని విశ్వవిద్యాలయాల ఆవరణలోనే యీ హాస్టళ్లను ఏర్పాటు చేస్తారు. వైస్ ఛాన్సలర్ అధ్యక్షునిగా, నగరంలోలేదా రాష్ట్రంలో వున్న విశ్వవిద్యాలయాల ప్రతినిధులు సభ్యులుగా వుండే ఒక సంఘం యీ హాస్టల్‌ను నిర్వహిస్తుంది.

ప్రతి హాస్టల్‌లోను కొన్ని శాతం సీట్లు ఆ విశ్వవిద్యాలయం వున్న నగరం లేదా రాష్ట్రానికి చెందిన విద్యార్థులకు కేటాయిస్తారు. మిగిలిన సీట్లు యితర రాష్ట్రాల విద్యార్థులకు, అన్ని రాష్ట్రాలకు చెందిన షె.కు, షె.తె, అంధ, వికలాంగ విద్యార్థులకు కేటాయిస్తారు. 30 శాతం సీట్లను విద్యార్థినులకు యిస్తారు. ఈ హాస్టల్‌లో ఒక సమాచార, మార్గదర్శక కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేస్తారు.

ఈ పథకం అమలు చేయడానికి రు.100 కోట్లు ఖర్చవుతాయి. ఈ పథకం అమలులో అదనపు నిధులకోసం యు.జి.సి భారత ప్రభుత్వాన్ని కోరుతుంది.

రష్యాపై హాలెండ్ విజయం

లాహోర్, ఫిబ్రవరి 13:

హాలెండ్ ఆటగాడు ఫ్లోరిస్ బోవర్‌లెండర్ చేసిన హ్యాట్రిక్‌తో ఏడవ ప్రపంచ హాకీ కప్ పోటీల్లో యూరప్ చాంపియన్ హాలెండ్ 5-2 స్కోరుతో రష్యాపై విజయం సాధించింది.

సోమవారం జరిగిన పోటీలో హాలెండ్, ఫ్రాన్సును 2-1 స్కోరుతో తేలికగా ఓడించినా ఈ పోటీలో చాలా బాగా ఆడటంతో ఇదే పూల్‌లోఉన్న భారతజట్టు హాలెండ్ నుంచి గట్టి పోటీని ఎదుర్కోవలసి ఉంటుంది.

ఈ పోటీలో బోవర్‌లెండర్ చేసిన మొదటిగోలు ప్రపంచ కప్‌లో వెయ్యవ గోలుగా నమోదయింది.

ఆస్ట్రేలియా విజయం

పూల్ 'ఎ' పోటీలో ఆస్ట్రేలియా, అర్జెంటీనాపై 4-1 స్కోరుతో గెలుపొందింది. గత హాకీ ప్రపంచకప్ విజేతలైన ఆస్ట్రేలియా ఆట మొదటి నుంచి బాగా ఆడుతూ అర్జెంటీనాను ఓడించింది.

డిక్యులర్ దౌత్యం

(1వ పేజీ తరువాయి)

సాగించినా, భారత సోయికులు, ప్రముఖులు ఉద్రిక్తతలను పెంచే నిరాధార వ్యాఖ్యలను చేసినా పాకిస్తాన్ ప్రభుత్వం "నిగ్రహం"తో వ్యవహరించిందని నసీమ్ అహ్మద్ అన్నారు.

ఆక్రమిత కాశ్మీర్ నుండి ప్రదర్శకులు భారత్‌లోకి పోకుండా నిలువు చేస్తారా అని ప్రశ్నించగా "సరిహద్దులలోని ప్రతి అంగుళాన్నీ కాపలా కాయడం అసాధ్యం. ప్రదర్శకులలో చాలామంది పిన్నవయస్కులు. వారికి అడ్డూ ఆపూ వుండవు" అని అహ్మద్ చెప్పారు.

కాశ్మీర్ ఆందోళనలో పాక్‌హస్తం ఎంతమాత్రమూ లేదని ఆయన స్పష్టం చేశారు. "ప్రమాదానికి దారితీసే పరిస్థితుల్లో మేము పొరపాట్లు చేయం"అని ఆయన అన్నారు.

సిమ్లా ఒప్పందం క్రింద యీ విషయాలను భారత్‌తో చర్చిస్తారా అని ప్రశ్నించగా ఆ ఒప్పందాన్ని భారతదేశం తన కార్యాచరణ సౌక్ర్యంగా గత 18 ఏళ్లుగా వినియోగించుకుందని అన్నారు. కాశ్మీర్‌లో 'విషాదకర'పరిణామాలకు యీ ఒప్పందం పాకిస్తాన్‌ను "మౌనసాక్షి"గా వుండమని నిర్దేశించడం లేదని నసీమ్ అహ్మద్ అన్నారు.

ఆరోగ్యసేవలకోసం ప్రజలనుండి విరాళాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13:

రాష్ట్రంలో ఆసుపత్రులను విస్తరించడానికి, వైద్య పరిశోధనా కేంద్రాలను నెలకొల్పడానికి ప్రజలనుంచి వనరులను సమీకరించవలసిన అవశ్యకత ఎంతైనా ఉన్నదని ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి అన్నారు.

మంగళవారంనాడు నరోజినీదేవి ఆసుపత్రిలో ఆడిటోరియంను, సిల్వర్‌జూబిలీ బ్లాకును ముఖ్యమంత్రి ప్రారంభిస్తూ పైవిధంగా అన్నారు.

నరోజినీదేవి 101వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

రాష్ట్రంలో వైద్య గ్రాడ్యుయేట్లు నిరాశానిస్పృహలో ఉన్నారని, వారి సేవలను సమర్థవంతంగా వినియోగించవలసిన అవసరం ఉన్నదని ముఖ్యమంత్రి అన్నారు.

• గ్రామీణ ప్రాంతాలలో వివిధ ఆసుపత్రులలో శాశ్వత వైద్యశిబిరాలను ఏర్పాటుచేయవలసిన అవశ్యకత ఉన్నదని, సంచార వైద్యశిబిరాల కంటే ఆసుపత్రులలో వైద్య శిబిరాలు మేలని ఆయన అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో పేదప్రజలకు వైద్యసౌకర్యాలు మరింత పటిష్టంగా అమలుజరపాలని ప్రభుత్వం కృషిచేస్తున్నదని ఆయన అన్నారు.

పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ ఆసుపత్రులలో సౌకర్యాలను మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

ఈ సమావేశానికి వైద్య ఆరోగ్య, రోడ్లు భవనాల శాఖామంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి అధ్యక్షత వహించారు. రెవిన్యూశాఖ మంత్రి శ్రీ డి.కె. సమరసింహారెడ్డికూడా ప్రసంగించారు.

మావేలు మీకంట్లో

(1వ పేజీ తరువాయి)

మద్దతునిస్తూ పాకిస్తాన్ పార్లమెంట్ శనివారం ఆమోదించిన తీర్మానం ప్రతులను కూడా అహమద్ ప్రధాన కార్యదర్శికి అందించాడు.

"అజ్యం పోయకండి"

పాకిస్తాన్ పౌరులు సరిహద్దుదాటి కాశ్మీర్‌లో ప్రవేశించటాన్ని ఖండిస్తూ పాకిస్తాన్ ముఖ్య సైనికాధికారి జనరల్ మీర్జాఅస్లామ్ బేగ్ రాజకీయనాయకులు ప్రజలను ఉద్రేకపరచకుండా నియంత్రణతో వ్యవహరించాలని కోరారు.

'ఇరానియన్ డే'సందర్భంగా సోమవారం నాడు విలేఖరులతో ముచ్చిస్తూ బేగ్ పాకిస్తాన్ పౌరులు సరిహద్దు దాటటం అక్రమమని వారిపై భారత్ సైనికులు కాల్పులు జరపటంలో ఆశ్చర్యమేమీ లేదని అన్నారు.

కాశ్మీర్ సమస్య పాకిస్తానీయులు సరిహద్దు దాటినంత మాత్రాన పరిష్కారం కాదని ప్రజలను అదుపులో ఉంచాల్సిన బాధ్యత రాజకీయ నాయకులపై ఉందని అన్నారు.

వాస్తవాధీన రేఖను తొలగించాలి

ఆక్రమిత కాశ్మీర్ అధ్యక్షుడు సాదర్ మహమ్మద్ కయూమ్ ఖాన్ మాట్లాడుతూ, కాశ్మీర్‌లో వాస్తవాధీన రేఖ ఏర్పరచటంలో అర్థం లేదని దీనిని రద్దు చేయాలని అన్నారు.

నవాయి వక్త్ దినపత్రిక కిచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, సోమవారం నాటి సంఘటనలో పాకిస్తాన్ సైనికులు కాల్పులు జరిపి భారత్ సైనికుల దృష్టిని మళ్లించకపోయివుంటే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోయి ఉండేవారని ఖాన్ అన్నారు. ఈ పత్రిక సోమవారం సంఘటనలో ముగ్గురుభారతీయులు మరణించినట్టు ప్రకటించింది.

కాశ్మీర్ పై ఇస్లామాబాద్‌లో సమావేశం

కాశ్మీర్‌పై ఇస్లామాబాద్‌లో సోమవారం నాడు ఉన్నతస్థాయి సమావేశం జరిగినట్టు 'జంగ్'పత్రిక పెర్కొంది. పాకిస్తాన్ సైనిక దళంలోని కీలక సంస్థల చీఫ్‌లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

గణితశాస్త్రం అభివృద్ధి కార్యక్రమం

ఆదోని, ఫిబ్రవరి 13:

సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీం అనుసరించి గణితంలో అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా యన్.సి.ఈ.ఆర్.టి. అధ్యర్యంలో ఆదోని మున్సిపల్ హైస్కూలులో ఈ నెల 7 వ తేదీ నుంచి గణిత ఉపాధ్యాయులకు శిక్షణా శిబిరం ప్రారంభమైంది. ఈ శిబిరము 15 దినములు ఫిబ్రవరి 21 వరకు నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలోని సెంకడరీ స్కూళ్ళ గణితోపాధ్యాయులు 40 మంది ఈ శిబిరంలో పాల్గొంటున్నారు.

స్థానిక కాలేజి గణితవిభాగం అధిపతి శ్రీ కె.హెచ్. ప్రాణేశ్‌కుమార్ శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు. అంతకు ముందు మున్సిపల్ హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ జి.యస్. రామనాథశర్మ అతిథులకు ఆహ్వానం పలికారు.

• ఆదోని నెహ్రూ మెమోరియల్ హైస్కూలు గణితోపాధ్యాయులు శ్రీ కప్పగంతుల సాంబశివశాస్త్రి, జూపాడు బంగ్లా ప్రభుత్వ హైస్కూలు గణితోపాధ్యాయులు శ్రీ యన్. ఎలియా, స్థానిక వై.యం.కె. హైస్కూల్ అసిస్టెంటు శ్రీ కె. శివశంకరయ్య, మున్సిపల్ హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ జి.యస్. రామనాథశర్మ 'రిసోర్సు పర్సనల్' గా వ్యవహరిస్తున్నారు. (కం)

ఆసియాలో పెరుగుతున్న సైనిక వ్యయం

వాషింగ్టన్, ఫిబ్రవరి 13:

ఆసియా ఖండంలోని వివిధ దేశాల్లో 1995 నాటికి మొత్తం రక్షణ వ్యయం రికార్డుస్థాయిలో 13 వేల కోట్ల డాలర్లకు చేరుకొంటుంది. రెండవ ప్రపంచయుద్ధ కాలంలో బలమైన సైనిక శక్తిగా నిలచిన జపాన్ తిరిగి సాయుధశక్తిగా రూపొందుతోంది.

గత సంవత్సరం ఈ ప్రాంతంలో పాకిస్తాన్, దక్షిణకొరియా, తైవాన్, ఇండోనేషియా, థాయ్‌లాండ్, మలేషియా, సింగపూర్, బ్రూనేలు ఖర్చుపెట్టిన 35 బిలియన్ డాలర్ల మొత్తాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ అంచనా వేశారు. జపాన్, చైనా, భారత్‌లు తమ అవసరానికి మించి సైనిక శక్తిని పెంచుకున్నాయని 'ఆసియాలో ఆయుధపోటీ' అన్నఅంశాన్ని విశ్లేషిస్తూ 'వాషింగ్టన్ టైమ్స్' పేర్కొంది. అయితే సైన్యాన్ని విస్తరించడానికి ఈ దేశాలు చేస్తున్న ప్రయత్నాలను ప్రక్కకుపెడితేనే అవసరానికి ఘంచిన శక్తి తయారయిందని వివరించింది.

భారతసైనిక విస్తరణ, పొరుగుదేశాలకు హామీలివ్వడం కూడా ఈ ప్రాంతంలో ఆశ్చర్యాందోళనలు కలిగించిందని వాషింగ్టన్ టైమ్స్ వ్యాఖ్యానించింది.

చౌటాలా చాటింపు

(1వ పేజీ తరువాయి)

ఉపప్రధాని శ్రీ దేవీలాల్ పెద్దకొడుకు శ్రీ ఓం ప్రకాశ్ చౌటాలాగారి రంగులకల! దానికి 28 గ్రామాల రైతులు బలి!! ఈ వివాదాస్పదమైన ప్రాజెక్టు గురించి గుర్‌గావ్ డిప్యూటీ కమిషనర్ శ్రీ వశిష్ఠ నోరు విప్పడం లేదు. అయితే శ్రీ రాజీవ్ ప్రభుత్వంలో మాజీ మంత్రి, ప్రస్తుతం యీ నియోజకవర్గ జనతాదళ్ ఎం.పి. శ్రీరావుబీరేంద్రసింగ్ దీనిగురించి ఉత్సాహంగా యిలా చెప్పారు. "ఇది సమగ్రమైన వర్యాటక కేంద్ర పథకం. డిస్నీలాండ్‌తో పాటు దీనిలో జంతుప్రదర్శనోద్యానవనం, సరదాజీవులకోసం యింకెన్నో ఉత్సాహకర విషయాలు వుంటాయి.!!!" ఈ "వినోదోద్యానం" కోసం సేకరించేస్థలంలో చాలాభాగం అరావలీ వర్వతసానువులలోని బీడు భూమి అని ఆయన అన్నారు. అయితే ఈ గ్రామాల్లో 12 గ్రామాలకు "నంబర్‌దార్" (రెవెన్యూ ప్రతినిధి) అయిన శ్రీ రాజ్‌సింగ్ యీ మాటలతో ఏకీభవించడం లేదు. అంతేకాక దమాజ్, మాజ్రా, దమ్‌దమా, లోండ్సీ గ్రామాలకు యు.ఎన్.ఎ. ప్రతినిధిని తీసుకువెళ్లి "డిస్నీలాండ్" కోసం ఉద్దేశించిన భూమిని శ్రీ సింగ్ చూపించారు. " ఇవి బీడుభూములు కావు. ఎకరా

ఈ "డిస్నీలాండ్" ఆలోచనను విమర్శించేవర్గాలు దానికి 28 వేల ఎకరాలు అవసరం లేదని అంటున్నారు. ఈ ప్రాజెక్టు వెనుక 'రియల్‌ఎస్టేట్' వ్యాపారపు దురాలోచనవుందని వారి ఆరోపణ. "దీనిలో కొద్దిభాగం డిస్నీలాండ్‌కు కేటాయించి మిగిలిన భూమిని ప్రయివేట్ భవననిర్మాతలకు కట్టబెడతారా"ని వారు విమర్శించారు.

ఈ భూమివున్న 28 గ్రామాల సర్పంచ్‌లు కలిసి "డిస్నీలాండ్ విరోధినమితి" ని స్థాపించి ప్రధాని శ్రీ వి.పి.సింగ్‌ను కలుసుకొన్నారు. "రైతుల ప్రయోజనాలకు దెబ్బతగిలే ఏ పనీ జరగదు" ని ప్రధాని హామీ యిచ్చారని శ్రీ రాజ్‌సింగ్ తెలిపారు.

జనతాదళ్ ఎం.పి. శ్రీరావు బీరేంద్రసింగ్ కూడా " ఈ ప్రాజెక్టు వాస్తవరూపం దాల్చినా వ్యవసాయ భూమిని చాలా స్వల్పంగా సేకరించేటట్లు చూడడానికి కృషి చేస్తున్నాన" ని అన్నారు.

ఇక ఉపప్రధాని, కేంద్రవ్యవసాయ శాఖ మంత్రి, హర్యానా ముఖ్యమంత్రి తండ్రి శ్రీ దేవిలాల్ యీ "డిస్నీలాండ్" ను సమర్థించారు. "రాష్ట్ర బడ్జెట్ ఎంతవుందో అంత ఆదాయం ఒక ఏడాదిలో దీనివల్ల వస్తుంది" అని ఆయన వాదన.

ఢిల్లీకి నైరుతి దిశగా డైపూర్‌హైవే మీదపోతుంటే వందలాది ఫార్మ్‌హౌస్‌లను అమ్మేదజన్లకొద్దీ కంపెనీల బోర్డులు కనిపిస్తాయి. దందమా, దాని పరిసరగ్రామాలలో ఎకరం భూమి ధరను యీ కంపెనీలు 3 నుండి 4 ఇక్కలు చేశాయి. అనలు సంగతి ఏమిటంటే యీ భూములనే "డిస్నీలాండ్" కోసం ప్రభుత్వం సేకరించదలచింది.

అయితే ఎంతవద్దు వరిపోరం చెల్లించినా కిషన్‌చంద్, ఆయన సహచరులైన 27 మంది సర్పంచ్‌లు తమ గ్రామాలభూముల విక్రయానికి ఒప్పుకోవడం లేదు. "ఎకరానికి 20 ఇక్కలు యిచ్చినా మా భూములను వదలిపెట్టం" అనివారు స్పష్టం చేశారు.

"డిస్నీలాండ్ విరోధినమితి" లో సర్పంచ్‌లు, యువజన నాయకులు వున్నారు. ఎలాటి రాజకీయ అండలేకుండానే తాము పోరాడతామని వారు చెప్పారు.

"మా ఆందోళనకు ఎలాటి రాజకీయ రంగురావివ్వం. దాని వల్ల వివిధ రాజకీయ పార్టీల మధ్య ఘర్షణ రేగుతుంది" అని ఒక గ్రామపెద్ద దిల్బాగ్‌సింగ్ అన్నారు.

తమ భూమిని కాపాడుకోవడానికి "డిస్నీలాండ్" తో పోరాడటానికి సన్నద్ధులైన యీ గ్రామస్థులకు యిక వరదాలా పొట్కాస్ట్ ఏలుస్తూ... తమవంట దిగుబడి గురించి కలలుకంటూ... కబుర్లాడుకునే సాయంత్రాలులేవు. పొట్కా గుడగుడ శబ్దాలు ఆందోళన నిండిన వారి గుండె చప్పుళ్లతో ఏకమై అందమైన పల్లెటూరి సాయంకాలాలను "రక్తవర్ణసంధ్యలు"గా మార్చేస్తున్నాయి.!!!

యంటెక్ అడ్మిషన్లకై విజ్ఞప్తి

ఆదోని, ఫిబ్రవరి 13:

యంటెక్ ఎంట్రెన్సు జరిపి ఫలితాలు ప్రకటించినా అడ్మిషన్లు ఇంతవరకు కాలేదని వెంటనే జాప్యం చేయక అడ్మిషన్లు జరుగాలని టి.జి.యల్.వి. పాలిటెక్నిక్ అసోసియేట్ లెక్చరరు శ్రీ కె. శివప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

1989-90 విద్యా సంవత్సరానికి జె.యన్.టి.యు. ఎంట్రెన్సు పరీక్ష యం. టెక్ లో 27 ఆగష్టు 1989 న నిర్వహించడం జరిగిందని అక్టోబరు 3 వ వారంలో ఫలితాలు ప్రకటించడం జరిగిందని కాని ఇంటర్వ్యూలు ఇంతవరకు నిర్వహించలేదని ఆయన అన్నారు. ర్యాంకు పొందిన ఉద్యోగ, నిరుద్యోగ పట్టభద్రులు 1990 లో జి.ఎ.టి.ఎ. పరీక్షలో కూర్చోడానికి వెనుకా ముందు ఆలోచిస్తున్నట్లు ఆయన అన్నారు. కర్నాటక లేక పొరుగురాష్ట్రాలలో యం. టెక్ చదవాలా లేక ఇక్కడే అడ్మిషన్ ప్రోగ్రాం వరకు కాచుకొని ఉండాలా అని నిర్ణయించలేకపోతున్నారని, ఈ ప్రోగ్రాం దేశంలో క్రొత్తదని, ఈ విషయం ఎ. ఐ.సి.టి. ఈ గమనించి, విద్యా సంవత్సరం వృధా కాకుండా అధికారులు వెంటనే అడ్మిషన్లు చేపట్టాలని టి.జి.యల్.వి. పాలిటెక్నిక్ అసోసియేట్ లెక్చరరు శ్రీ కె. శివ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. (కం)

వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

కర్నూలు, ఫిబ్రవరి 13:

సరుకులు కొనుగోలు చేసే సమయంలో వినియోగదారులు అప్రమత్తంగా వ్యవహరించి, నష్టపోకుండా జాగ్రత్తపడాలని తూనికలు, కొలతల శాఖ కర్నూలు రీజియనల్ డిప్యూటీ కంట్రోలరు శ్రీ రామచేంద్రరావు వినియోగదారులను హెచ్చరించారు. ప్రతిసంవత్సరం తమశాఖ దుకాణాలలోని తూనికలరాళ్లను తనిఖీచేసి సీళ్లువేస్తుంటామని, వినియోగదారులు సరుకులు కొనే సమయంలో జాగ్రత్తగా పరిశీలించి, సీళ్లులేని రాళ్లతో తూకంవేసే దుకాణదారులపై తమ శాఖకు ఫిర్యాదు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

గ్యాస్ వినియోగదారులు గ్యాస్ సిలిండర్లు కొనుగోలు చేసే సమయంలో, సిలిండరుకు సీలు ఉన్నదీ లేదీ గమనించి సిలిండరు తీసుకోవాలని, సరుకుల ధరల విషయంలో వినియోగదారులకు సందేహం ఉంటే వెంటనే అదికారులకు ఫిర్యాదు చేయాలని సీనియర్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి.వి. నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు. వినియోగదారుల రక్షణకై ఏర్పాటు చేసిన ప్రజాన్యాయస్థానాల పనితీరుపట్ల ఆయన పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. (కం)

క్రికెట్ ఆటలో అంపైర్ల అవకతవకలు

ఆదోని, ఫిబ్రవరి 13:

కర్నూలు జిల్లా పత్తికొండలో సింహాచలం మెమొరియల్ క్రికెట్‌క్లబ్ అధ్యర్యంలో రాయలసీమస్థాయిలో జరిగిన క్రికెట్ ఫైనల్‌లో అనేక అవకతవకలకు పాల్పడినట్లు ఆదోని జాక్‌పాట్ 11 ప్రతినిధి శ్రీ హేమాజీరావు ఆరోపించారు.

ఈ నెల 3 తేదిన ఆదోని జాక్‌పాట్ జట్టుకు, పత్తికొండ డి.ఆర్.యన్.ఆర్.యం.సి.సి. జట్టుకు జరిగిన ఫైనల్‌లో ఆదోనిజట్టు 30 ఓవర్లలో 185 పరుగులు సాధించడం జరిగింది.

అంపైర్లుపక్షపాతం వహించారని, ప్రతి ఓవర్‌లో 3 వైడుబాల్స్ అని పత్తికొండ టీం స్కోరును పెంచుకోవడం జరిగిందని, ముగ్గురిని యల్.బి. డబ్ల్యు అని ఔటు చేశారని, బౌలర్లు ఔటుకోసం అపీల్ చేస్తే అంపైర్లు అనభ్యంగా ప్రవర్తించారని, ఇలాంటి అవకతవకలతో నిర్ణయతవలె వ్యవహరించే అంపైర్ల చేతులలో అంతర్జాతీయ టీమును కూడా పత్తికొండ జట్టు ఓడించగలదని శ్రీ హేమాజీరావు అన్నారు.

తటస్థమైదానంలో మ్యాచ్ తమసత్తా నిరూపించుకోవాలని ఆదోని జాక్‌పాట్ టీము పత్తికొండ టీంను సవాలు చేసింది. (కం)

డిగ్రీపరీక్షలు వాయిదా వేయాలి

జోగిపేట, ఫిబ్రవరి 13:(నవవార్త)

జోగిపేటలోని డిగ్రీ కళాశాలలో ఈ సంవత్సరం కొత్తసిలబస్ (కామన్‌కోర్స్) ప్రవేశపెట్టారు. ఈ సిలబస్ రెండునెలల తరువాతనే విద్యార్థులకు అందింది. సెలవులు చాలావచ్చినందున సిలబస్ పూర్తి కాలేదు. అదికాక 15 రోజులు ముందు పరీక్షలున్నదృష్ట్యా డిగ్రీపరీక్షలు వాయిదా వేయాలని కళాశాల విద్యార్థినాయకుడు శ్రీ ఆర్. రాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆదోనికాటన్ మిల్సు నూతనకార్యవర్గం

ఆదోని, ఫిబ్రవరి 13:

ఆదోని కాటన్ మిల్సుకు 1990 సంవత్సరంకుగాను అధ్యక్షులుగా శ్రీ గట్టు అబ్దుల్‌షుకూర్, ఉపాధ్యక్షులుగా, శ్రీ చాంద్‌పీరా, శ్రీమతి చంద్రమ్మ, జనరల్ సెక్రటరీగా శ్రీ కె.నరసన్న, సెక్రటరీగా శ్రీ బి.ఈరన్న, సంయుక్త కార్యదర్శిగా శ్రీ పాల్, కోశాధికారిగా శ్రీ కె. పెద్దరాజు, కమిటీమెంబర్లుగా సర్వశ్రీ యు.తిమ్మన్న, రంగన్న, మల్లయ్య, రంగయ్య, ఉరుకుందప్ప, హనుమంతు, ఈరన్న, కె.ఈరన్న, గోన్ భావి అంజని, కె.ఎక్కన్న,కె. ఈరన్న, అంజని, రాముడు, ఈరన్న, క్రిష్ణ, దానిలక్ష్మన్న, రాజు, హనుమంతు, రుద్రయ్య, శ్రీమతి కె. అంజని, శ్రీమతి జి. అంజనిలను నూతన పాలకవర్గంగా ఎన్నుకొన్నారు. (కం)

దళితులకు స్ఫూర్తి మండేలా

హైదరాబాద్, ఫిబ్రవరి 13:

నల్లప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం, ఆర్థిక సాంఘీక అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా పోరాడిన నెల్సన్ మండేలా విడుదలపట్ల ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ కత్తి పద్మారావు ఒక ప్రకటనలో హర్షం తెలియచేసారు. భారతదేశంలోని దళితుల సాంఘీక, ఆర్థిక, రాజకీయ విముక్తి పోరాటాలుకూడా మండేలా స్ఫూర్తితో ముందుకుపోగలవని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

భారతదేశంలో ఇంకా అన్ని రంగాల్లో కూడా అస్పృశ్యత వియతాండవం చేస్తూనే వుందని ఆయన అన్నారు.

దళితజాతుల హక్కులకోసం జరుగుతున్న పోరాటాలను భారతప్రభుత్వం అణిచివేస్తోందనీ, దళితుల మీద జరుగుతున్న దాడుల విషయంలో ప్ర

ఉపాధ్యాయ్‌గార్ పథకం అమలుతీరుపై కౌన్సిలర్ల విమర్శ

నారాయణం, ఫిబ్రవరి 13:

రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవలి లో బడుగు, బలహీనవర్గాల ప్రజల ప్రవేశపెడుతున్న పథకాలు మంచి అవి అమలు జరిపే విధానం , పనిచేసే తీరులోనూ పనిలేదని పరితంగా ముఖ్యంగా శివారు మున టీలలో ప్రజలు ఎసంతృప్తికి గురౌ గా, సంబంధిత స్థానిక నాయకులు బ్బందులనెదుర్కొనవలసి వస్తున్న రాఘవేంద్రనగర్ కౌన్సిలర్ శ్రీ న్నారావు తెలియజేశారు.

జీ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి ప్రవే న "నెహ్రూరోజ్‌గార్ యోజన" క్రింద స్వయం ఉపాధి పథకం దానికి రుణాలు ఇవ్వటానికి శివారు పాలిటీలలో ఏకటించటం జరి

మత, వివిధ మునిసిపాలిటీలలోకి రులు ఎలా స్థానిక వార్డు కౌన్సిల శిలుకుండా ముందుగా వార్డులో పేర్లు సేకరించటంతో, కదలిక తరువాత వార్డులలో కౌన్సిల సమస్యలు ఎదురైనాయని కొందరు

పాధ్యాయఖాళీలలో గీవారి నియామకం

నిర్మల్, ఫిబ్రవరి 13:

లాబాద్ జిల్లాలో శిక్షణ పొందిన ధ్యాయ అభ్యర్థులు లేకపోవడంతో, పూర్తి చేసిన వారిని ఉపాధ్యాయు నియమించే ప్రయత్నాలు జరుగుతు నని అదిలాబాద్ జిల్లా ప్రజాపరిషత్ ర్ శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి తెలియ . నర్సాపూర్(జి) గ్రామంలో అంతర్ క్రీడోత్సవాల ముగింపు కమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లాలో 19 శాతం తమే అక్షరాస్యులున్నారని, నిరక్ష తను నిర్మూలించడానికి తీవ్రంగా రియత్నిస్తుందని అన్నారు.

కు అధ్యక్షత వహించిన నిర్మల్ సభ్యురు శ్రీ వేణుగోపాలాచారి నిస్తూ, తన పదవిని అగౌరవపర నే ఉద్దేశ్యంతో కొన్ని రాజకీయశ లెటర్ బాంబులు సృష్టించా అయితే వాళ్ళ దుష్ప్రచారమే విజయం చేకూర్చిందని వ్యాఖ్యా రు.

సభలో దిలావూర్ మండల పి అధ్యక్షుడు శ్రీ పి.రమేష్‌రెడ్డి, పూర్(జి) సర్పంచ్ శ్రీ తల్లోజ రెడ్డి తదితరులు ప్రసంగించారు.

కళాశాలభవనం లాలేమయ్యాయి?

తుంగతుర్తి, ఫిబ్రవరి 13:

గొండ జిల్లా తుంగతుర్తిలో జూని కళాశాల వున్నా, భవనం లేక తో విద్యార్థులకు చాలా ఇబ్బం లుంటోంది. జూనియర్ కళాశా కూడా హైస్కూల్‌లోనే షిఫ్టుల నడుపుతున్నారు. జూనియర్ భవన నిర్మాణంకోసం పిరా నమూలు చేశారు. అయితే ఆ లు అన్నీ కొంత మంది వ్యక్తుల దుండిపోయాయి.

లాలు తమూలు చేసిన వెంటనే భవన నిర్మాణం ప్రారంభం కాని, తమ వద్ద వున్న డబ్బుని ల్లో జమ చేయటంకాని వెంటనే పోతే, పెద్ద ఎత్తున ఆందోళన లమని డి.వై.ఎఫ్.ఐ తుంగతుర్తి కార్యదర్శి శ్రీ ఎ.వెంకటే ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

నీలోఫర్ ఆసుపత్రిలో ఇ.సి.జి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఎన్.శ్రీనివాసులురెడ్డి.

చెన్నా హయాంలోనైనా మాకోరికలు తీరవా?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13:

తమ న్యాయమైన 23 డిమాండ్లు డా. మర్రి చెన్నారెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా తీరగల వన్న ఆశాభావాన్ని రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల సంఘం వ్యక్తం చేసింది. తమ న్యాయమైన 23 డిమాండ్లు పరి ష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ల సంఘం 1989వ సంవ త్సరం జూలై మాసం నుండి నవంబర్ వరకు వంద రోజులు రిలే నిరాహార దీక్షలు, ధర్నాలు నిర్వహించినా తమ కోర్కెలు తెలుగుదేశం ప్రభుత్వం పరి ష్కరించకుండా నిర్లక్ష్య వైఖరి అవలం బించిందని సంఘం ఆరోపించింది.

ప్రస్తుతం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు ఇస్తున్న మూలవేతనాన్ని 1380 రూపాయల నుండి 1810 రూపాయల వరకు పెంచాలని, ఎస్.జి. ఓల వేతనాల విషయంలో, ఆర్.టి.సి. బస్సు వర్క్‌షాప్ల విషయంలో ఇతర రాష్ట్రా లతోపోల్చి సమర్థించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల వేతన విషయంలో ఇతర రాష్ట్రాలతో పోల్చకపోవడం శోచనీయ మని సంఘం రాష్ట్రశాఖ అధ్యక్షులు శ్రీ బ్రహ్మానందం ఒక ప్రకటనలో విమర్శించారు.

ఏ ఆందోళన చేయకుండా తరు ఖనాడు, కర్ణాటక రాష్ట్రాలలో అసి స్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు మూల వేతనాన్ని పెంచారని ఆయన తెలి పారు. రెండు సంవత్సరాలుగా తెలు గుగంగ, శ్రీ శైలం ప్రాజెక్టులలో పని చేస్తున్న తాత్కాలిక ఇంజనీర్ల సర్వీసు లను వెంటనే క్రమబద్ధం చేసి తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించా లని ఆయన డిమాండ్ చేశారు.

వంతెనప్రారంభోత్సవం జరిగినతీరుకు నిరసన

లాలాపేట, ఫిబ్రవరి 13:

లాలాపేటలోని రైల్వే క్రాసింగ్ మీద నూతనంగా నిర్మించిన ఓవర్ బ్రిడ్జి ప్రారంభోత్సవం పాలకులు సర్వత్రా ప్రచారంతో సాగిస్తూ సంబంధిత పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, నగర కార్పొ రేటర్లను పైతం ఆహ్వానించకుండా నిర్లక్ష్యం చేయటం జరిగిందని ఆయన విమర్శించారు. ముజ్లిస్ చేతిలో నున్న కార్పొరేషన్ పాలకవర్గానికి సరైన అవ గాహనలేని కారణంగా అత్యంత భారీ ఎత్తున నిర్మించిన వంతెన ప్రారంభా నికి అది ఎదరెవరి పార్లమెంట్, శాస నసభ్యులు, కార్పొరేటర్ల పరిధిలోకి వస్తుందో కూడా తెలియని స్థితిలో, కనీసం వారిని లాంఛనంగానైనా ఆహ్వా నించి వారితో కలిసి వంతెన ప్రారంభం చేయటం జరిగేదని ఆయన అన్నారు. ఆహ్వానించినవారిలో ఎర్ర పర్రి నిరం జాబాద్ పార్లమెంట్ శాసనసభ్యులు శ్రీమతి టి.మరగెమ్మ, సికింద్రాబాద్ పార్ల మెంట్ సభ్యులు శ్రీ నంది ఎల్లయ్య, శాసనసభ్యులు శ్రీ పి. సత్యనారాయ ణ, శ్రీమతి దేవి రవీంద్రనాథ్‌లు, కార్పొ రేటర్లు శ్రీ ఎదయ్య, శ్రీ పి.కృష్ణ, శ్రీ జి.విశ్వనాథంలు ఆహ్వానించబడినవ వారిలో వున్నారు. అయితే పాలకవర్గం కేవలం శ్రీ ఎదయ్య, శ్రీ విశ్వనా థంలను ఆహ్వానించి కార్యక్రమం మమ అని వారని తెలిపారు.

తరువాత జరిగిన కార్పొరేషన్ సర్వ సభ్య సమావేశంలో తమ పేర్లను ఆహ్వా నపత్రంలో వేయనందుకు శ్రీమతి దేవి రవీంద్రనాథ్, శ్రీ పి.కృష్ణ కొడవ దేయగా మళ్లీ వారి పేర్లను వేసి కార్యక్ర మాలు జరిపించ వలసిందిగా చెప్పారు. అనంతరం కూడా పాలకవర్గం తాము చేసిన పొర పాటును గ్రహించలేక శ్రీమతి టి.మ గెమ్మ, శ్రీ నంది ఎల్లయ్య, కంటో న్మెంట్ శాసనసభ్యులు శ్రీ డి.నర్సిం గరావులను ఆహ్వానించకుండా నిర్లక్ష్యం చేయటం జరిగిందని తెలిపారు. దానికి నిరసనగా శ్రీమతి టి.మరగెమ్మ ప్రారం భోత్సవానికి హాజరుకాకపోగా, సర్వజనుల పోరాటంలో శ్రీ నంది ఎల్లయ్య, శ్రీ డి.నర్సింగరావులు హాజరైనా, కనీసం వారికి వేదికమీదనుండి చేసిన గౌరవం కూడా జరగలేదని ఆయన అన్నారు. ఎంపిక చేసిన ప్రతినిధులైన వారిని పాలకవర్గం ఒకరకంగా అవమానించడమే నని ఆయన చెప్పారు.

ఆ తరువాత, ప్రారంభోత్సవసభలో మాట్లాడుతూ శ్రీ చెన్నారెడ్డి గతంలో తాను ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో ఈ బ్రిడ్జికి శంకుస్థాపన చేశానని, అయితే 10 సంవత్సరాల తరువాత తిరిగి తన చేతులమీదుగా ఇదే బ్రిడ్జికి ప్రారంభో త్సవం చేయటం సంతోషంగా వుందని చెప్పటం జరిగింది. దానికి ప్రతిక్షేప సభ్యులు అభ్యంతరం చెబుతూ, గొడ వలు చేయటం సబబుకాదని, ఆయన చెప్పిన విషయాలు యథార్థమేనని, తెలి యని విషయాలను ప్రతిక్షేపం చక్రీకరించి విమర్శించటం మంచిదికాదని శ్రీ పల రామ్ అన్నారు. (కం)

"బూర్జువాస్వేచ్ఛను"ను అనుమతించం

బీజింగ్, ఫిబ్రవరి 13:

అమెరికా, ఇతరపశ్చిమదేశాలు గత 40 ఏళ్ళనుండి తమ భావాలను ఎగుమతి చేయాలని కృషిచేస్తున్నాయి. దాని "బూర్జువాల స్వేచ్ఛ"కు చైనా అనుమ తించబోదని, సామ్యవాద విలువలను కాల రాయదని ప్రభుత్వదీక్షే ఒకటి పేర్కొంది.

చైనా, సోవియట్‌యూనియన్, ఇత రసామ్యవాద దేశాలలో "స్వేచ్ఛీక రణ"కు అమెరికా అనుసరిస్తున్న విధానం 1950లో అమెరికా విదేశాంగ మంత్రి జాన్ ఫాస్టర్ డల్లెస్ నాటిదని బీజింగ్ రివ్యూ తెలిపింది.

రష్యా, ఇతర తూర్పుయూరప్ దేశా లలో ఎన్నికూర్పులు వచ్చినా చైనాలో సామ్యవాదలోటుకు ఓటులవాదని ప్రజ లను, ఇతరదేశాలని నమ్మించాలని చైనా చేస్తున్న ప్రచారంలో భాగంగా ఈ ద్యానం ప్రచురితమైంది.

ఇళ్ళస్థలాలు మంజూరుచేయండి

తుంగతుర్తి, ఫిబ్రవరి 13:

ఇతర ప్రాంతాల నుంచి బ్రతుకుతెరు వుకోసం వచ్చిన గిరిజనులు ఇండ్లస్థలాలు లేక నానా ఇబ్బందీ పడుతున్నారు. వరంగల్, నల్గొండ, ఖమ్మం తది తర ప్రాంతాలనుండి కుటుంబం నా స్థరపడిన గిరిజనులకు నివాసవసతిలేదు. కనుక వెంటనే ఇళ్ళస్థలాలను ఇప్పించవల సినదిగా కోరుతూ, కలెక్టర్, ఎం.ఆర్.ఒ, శాసనసభ్యులకు వారు వినతిపత్రాలు సమ ర్పించారు.



చిరంజీవి, కృష్ణ, జమునలకు 17నజాతీయఐక్యతా అవార్డులు

హైదరాబాద్, ఫిబ్రవరి 13:

1990 జాతీయ ఐక్యతా అవార్డులు సినీ నటులు చిరంజీవి, కృష్ణ, జమున, విజయశాంతి, కోదండరామిరెడ్డి, ముచ్చ రామిరెడ్డిలకు యింకా ఆదివారంగా, అదిల్ ఆబాద్ అలపాటి రామచంద్రరావు, కానిస్టేబుళ్ళు ప్రభుత్వరావు యూనియన్ 17వ కృష్ణా బిరాయ్ హోటల్‌లో ప్రదానం చేస్తున్నట్లు శ్రీ హరిభజన్ సింగ్, శ్రీ ఎస్.పి.జి.తిలక్ ప్రకటిం చారు.

ఆ రోజున జరిగే అఖిల భారత జాతీయ ఐక్యతా మహాసభలకు ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి ప్రారంభం చేస్తారు. ప్రధాన న్యాయమూర్తి శ్రీ యోగేశ్వరదయాల్ అధ్యక్షత వహిస్తారు.

ఇంటర్ విద్యార్థుల సమావేశం

ఇంటర్మీడియట్ మొదటి ఏడాది విద్యార్థుల సమావేశం 8వ జరిగింది. ఆర్థికశాస్త్ర అధ్యాపకులు శ్రీ కర్నాటి లింగయ్య నూతన సమాచార ప్రశ్నావ ళి తంచలన కలిగే లాభాలు వివరించారు.

విద్యార్థులు త్వరగా జవాబులు వ్రాయ డానికి, ఎక్కువ మార్కులు తెచ్చుకోవ డానికి ఇది తోడ్పడగలదని సూచించారు. ఇంజనీరింగ్, మెడికల్ ఎంట్రెన్స్ పరీ క్షల ప్రశ్నాపత్రాలకు కూడా జవాబులు వ్రాయడం సులభమవుతుందన్నారు.

ఈ వివరణ విద్యార్థులకు తృప్తి కలి గించింది. వారు ఇష్టపూర్వకంగా యీ ఏడాది పరీక్షలకు హాజరై సమాధానాలు వ్రాయాలని నిశ్చయించారు.

'ఎడ్సెట్'కమిటీచర్యపై సంగ్రామపరిషత్ విమర్శ

రాష్ట్రంలో 300 షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల విద్యార్థుల ఉన్నత సీట్లను విజయవంతం చేయనీ జరిగాయని "ఎడ్సెట్" కమిటీ తీసుకున్న నిర్ణయాన్ని శాంతి స్థానాల పరిషత్ కార్యదర్శి శ్రీ జి.రేవికేశ్వర్ల నిర సించారు. గణితశాస్త్ర భౌతిక శాస్త్ర లలో తగిన మార్కుల విద్యార్థులలేనం కమిటీ తెలిపిందని, అయితే 175 మంది స్త్రీలను విడిగా సీట్లలో యివ్వలేదని తెలిపారు. ఈ విషయం దర్శిం చేందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎ-హాస్టల్‌లో 13 ఉదయం షెడ్యూల్డ్ తెగలకు, షెడ్యూల్డ్ కులాలకు, బి.సి తదితర విద్యార్థుల సమావేశం జరు గుతుందని వెల్లడించారు.

సైన్యంలోకి రిక్రూట్మెంట్

సికింద్రాబాద్ రిక్రూటింగ్ కార్యా లయం సైన్యంలో చేరగోరేవారికి అర్హత పరీక్షను మార్చి 1వ తేదీన మహబూ బ్‌నగర్, సోలాపూర్ స్టేడియంలో నిర్వహి స్తుంది. నీ తిరుగాణ జిల్లాలో, కర్నూలు జిల్లా అభ్యర్థులు హాజరవ్వవలసి వచ్చిన 16-23 సంవత్సరాల మధ్య వుండాలి. కనీస విద్యార్హత మెట్రిక్ ఉత్తీర్ణత, కాల్ అప్ లెటర్స్ రానివారు హాజరవకూడదు.

'గిరిజనుల' పునరావాసంపై సదస్సు

గిరిజన సాంస్కృతిక పరిశోధన-శిక్షణ కేంద్రం 'భారతీ'లో ముఖ్యంగా ఆంధ్రప్ర దేశ్‌లో గిరిజన నిర్వాసితులు వారి పున రావాసం'పై ఒక సదస్సును 14నుంచి 16వరకు నిర్వహిస్తుంది. లఘువ ర్తిశ్రమల జాతీయసంస్థ ఆడిటోరియం, యూసఫ్‌గూడాలో యీ సదస్సు జరు గుతుంది. మంత్రి శ్రీమతి గీతారెడ్డి ప్రారంభం చేస్తారు.

మండేలావిడుదలకుహర్షం

దక్షిణాఫ్రికా నల్లజాతి యోధుడు శ్రీ నెల్సన్ మండేలా విడుదల ప్రపంచ విప్లవకారులకు ఒక గొప్ప విజయమని దక్షిణాఫ్రికాలో మండుచున్న సూర్యు నిలా వెలుగొందుచున్న శ్రీ నెల్సన్ మండేలా నాయకత్వంలో నల్లజాతీయులు పూర్తి స్వాతంత్ర్యంకోసం పోరాటం సాగించవలసియున్నదని, నల్లజాతి ప్రజలు జరిపే అన్ని రకాల పోరాటాలకు ఐక్య యువజన సమాన్యా ఆంధ్రప్రదేశ్ కమిటీ పూర్తి మద్దతును తెలియజేస్తున్న దని ప్రధాన కార్యదర్శి శ్రీ యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు.

సారంగపూర్‌లో ప్రెస్‌క్లబ్

నిర్మల్, ఫిబ్రవరి 13:(నవవార్త)

ఆదిలాబాద్ జిల్లా సారంగపూర్‌లో ఆదివారంనాడు నూతనంగా ప్రెస్‌క్లబ్ ఏర్పాటైంది. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడుగా శ్రీ చంద్రసేన్, ఉపాధ్యక్షుడిగా శ్రీ సేనాపతి, ప్రధానకార్యదర్శిగా శ్రీ ఎస్. గోవర్ధన్, కోశాధికారిగా శ్రీ వెంకట రామిరెడ్డి ఎన్నికయ్యారు.

మండేలా విడుదలతో డిక్లార్క్ చొరవ

కోహన్స్‌బర్గ్, ఫిబ్రవరి 13:

తాను అధికారంలోకి వచ్చిన కేవలం 5 మాసాల వ్యవధిలోనే అనేక ప్రధా నమైన సంస్కరణలను ప్రవేశపెట్టటం ద్వారా జాతి వివక్షత విధానాన్ని అంతమొందించేందుకు నల్లజాతివారితో ఒప్పందం కుదరగలదన్న ఆశాకిరణాన్ని దక్షిణ ఆఫ్రికా అధ్యక్షుడు శ్రీ ఫ్రెడరిక్ డిక్లార్క్ కల్గించారు. శ్రీ డిక్లార్క్ ప్రవే శపెట్టిన అనేక సంస్కరణలు యూనత్ ప్రసంచాన్ని అబ్బురపరచాయి.

నల్లజాతి నాయకుడు శ్రీ నెల్సన్ మండేలా విడుదలకు దోహదం చేసిన పరిణామాలను వరుసగా ఈ క్రింద ఇస్తున్నాం.

అక్టోబర్ 15 : దీర్ఘకాలంగా జైలు శిక్ష అనుభవిస్తున్న ఆఫ్రికా జాతీయ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ వాల్టర్‌సిసులు, మరో 7 మంది రాజ కీయ ఖైదీల విడుదల చేయాలని డిక్లార్క్ ఆదేశాలు జారీ చేసారు.

నవంబర్ 16: అన్ని జాతులవారికి దేశంలోని బాచ్‌లన్నిటినీ అందుబాటు లోకి తీసుకువస్తున్నట్లు శ్రీ డిక్లార్క్ ప్రకటించారు. కేవలం శ్వేతజా తీయులకు మాత్రమే పార నడుపా యాలు కల్పిస్తున్న ప్రత్యేక నడుపాయాల చట్టాన్ని రద్దుచేయనున్నట్లు ఆయన తెలి యజేశారు.

నవంబర్ 28: అత్యంత పేరు గాంచిన దేశరక్షణ మండలిని క్యాబినేట్ స్థాయి పతిపత్తికి తగ్గించారు. దాని పరి ధిలోని ఆయుధాలను జాతీయ మేనే జ్‌మెంట్ వ్యవస్థను రద్దుచేసారు.

డిసెంబరు 7: జాతీయ సేవా పథకాన్ని రెండేళ్లనుండి ఒక ఏడాదికి తగ్గించారు. దేశరక్షణ వ్యయంలో కోత విధించారు.

డిసెంబరు 13: నలజాతి నాయ కుడు శ్రీ నెల్సన్ మండేలాతో శ్రీ డిక్లార్క్ తొలిసారిగా సమావేశం.

ఫిబ్రవరి 2 : ఆఫ్రికా నేషనల్ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ (ఎన్.పి. పి.), పాన్ ఆఫ్రికనిస్ట్ కాంగ్రెస్ (పి.ఎ.సి.)లపై ఉన్న నిషేధాన్ని రద్దు చేయనున్నట్లు శ్రీ డిక్లార్క్ పార్లమెం టులో ప్రకటించారు. అత్యవసర పరిస్థి తిని పాక్షికంగా ఎత్తివేసి రాజకీయ ఖైదీ లందరినీ విడుదల చేయనున్నట్లు ఆయన ప్రకటించారు.

మండేలా విడుదలకు పి. సి. సి. హర్షం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 13:

నెల్సన్ హోలిహల మండేలాను సుదీర్ఘ కారాగారవాసం తరువాత దక్షిణాఫ్రికా ప్రభుత్వం విముక్తి కల్పించినందుకు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ హర్షం ప్రకటిం చింది. సోమవారం నాడు గాంధి భవ న్‌లో జరిగిన పి.సి.సి. కార్యవర్గ సమా వేశంలో ఈ మేరకు ఒక తీర్మానంను ఆమోదించారు. మండేలాకు విముక్తి లభించడం నల్ల జాతి ప్రజల విజయ మని సమావేశం అభిప్రాయపడింది.

ఈ సమావేశానికి పి.సి.సి. ఉపాధ్యా క్షుడు శ్రీ కోట పున్నయ్య అధ్యక్షతవ హించారు. ఈ సమావేశంలో పి.సి.సి. నాయకులు శ్రీ కె. కేశవరావు, శ్రీ మజ్జి తులసిదాసు, శ్రీ ఎం.వి. నారా యణరావు, డా. ఎం.ఎ. నయీం, శ్రీమతి భారతి తదితరులు తమ ప్రసంగాలలో నెల్సన్ మండేలాకు గల్గిన విముక్తి పట్ల హర్షం వ్యక్తం చేశారు.

దినఫలం

-2-1990బుధవారం

గంటలపంచాంగం

శ్రీ శుక్లనామ సం. మాఘ బ. పంచమి, బుధవారం.

1990వ సం. ఫిబ్రవరి 14, బుధ బుధ. బ. పంచమి: తె. హస్త: వ. 12-11. వర్జ్యం: -04 మొదలు 10-51 వరకు.

990వ సం. ఫిబ్రవరి 15, గురు గురు. బ. షష్ఠి: పూర్తి, 2-51. వర్జ్యం: రా. 9-08 10-56 వరకు.

: పత్రికారంగాన శ్రమించువా కాధిపతులకు, రచయితలకు, గానికి అనుకూలదినం.

: బంధుమిత్ర సమాగమం. లు. ప్రభుత్వాదరణ, యత్న అప్పనప్పలు తీర్మానంకావటం , ఉత్తమ 'దినఫలం' అని .

: అభిమానులున్నారు. యకమైన దినం. కుటుంబా ది. కొందరు నూత్నవాహన చేస్తారు.

టకం : ఆశయసిద్ధి, వ్యాపా రాభివృద్ధి, వృత్తియందు పెంపు, త్ర సమాగమం, రాజకీయా లు.

: దూరప్రాంతాలకు వెళ్లవ గత్యమున్నది. స్థితిగతులందు మార్పురానున్నది. సభామర్యాదయు న్నది.

కన్య: సుఖశాంతులకు లోపంలేదు. ఏదో ఊరికి వెళ్లాలని సంకల్పించి, మామకోటం జరుగుతుంది. ఆదాయ వృద్ధి, కార్యక్రమం సాఫీగా సాగుతుంది.

తుల: అభిమానులున్నారు. వ్యాపారం చురుకుగా సాగుతుంది. యత్నకార్యసిద్ధి, వ్యాపారనిమిత్తం దూరప్రాంతాలకు వెళ్ల మన్నారు.

వృశ్చికం : ఆప్తమిత్ర సహాయము న్నది. స్థితియందు పెంపున్నది. ఇరుగు పొరుగు సహాయమున్నది. రాజకీయంగా మేలున్నది. ఆరోగ్యవృద్ధి, నూతన మిత్రులు చేరనున్నారు.

ధనుస్సు: అప్రయత్నాదాయసిద్ధి, సుఖశాంతులు, ఆదాయవృద్ధి, వ్యాపా రమందు అనుకూలత, రాజకీయ వ్యవ హారాలందు మేలు.

మకరం: అనుకున్న వ్యవహారం సాను కూలంకాగలదు. అప్రయత్న లాభా యమున్నది. బంధువుల రాక చెప్పదగిన ముఖ్యాంశం. గ్రహించాలి.

కుంభం: శుభసమయం, ధనలోపం లేదు. వస్తువాహనసేకరణకు అవకాశం. ఒకవేళ ప్రయాణం సానుకూలంకాగ లదు.

మీనం: రాజకీయమందు అనుకూల తగలదు. వస్తువాహనసేకరణకు అను కూలం, ఆప్తమిత్ర సహాయమున్నది. గ్రహించాలి.

-విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

ఆదాయపన్ను సిబ్బంది సమావేశంలో సోమవారంనాడు ప్రసంగిస్తున్న ఆదాయపన్ను శాఖ చీఫ్ కమీషనర్ శ్రీ గణేషన్

పెండ్లిముందు, పెండ్లితర్వాత

మీరు పక్షిని కాలిపోయినవారు బలహీనంగా ఉన్నవారు బాధిస్తున్నారా? అయితే నేడే సంప్రదించండి!

సెక్స్ సుఖభర్గా బాధపడేవుంతటా పుట్టబోతి గాంధీ శ్రీ సంవత్సరాల ఉపశమం కలిగిన డా॥రాయ్ (Govt. Road) మరియు డా॥ఎస్.రాయ్ (Govt. Road).

ఉన్నారుకల శిక్షకాల వ్యాధులకు సుఖిస్తేని రీతిలో శాస్త్రీయ చికిత్స. పరిపూర్ణ ఆరోగ్యానికి, సూత్రాల యత్నవారికి అద్భుత చికిత్సా విధానం.

వేళలు: ఉదయం 8 గం॥నుండి మధ్యాహ్నం 1 గం॥వరకు, సాయంత్రం 4 గం॥నుండి రాత్రి 9 గంటలకు

రాయ్ మెడికల్ హాల్

స్థాపితం:1950 ● సైయింట్ మేరీస్ రోడ్, మునోమర్ టవర్స్ పక్కన, సికింద్రాబాద్ ● ఫోన్: 76795.

కుటీర్

మీ చర్మాన్ని కోమలంగా వుంచుతుంది

దీని అతిముఖ్యమైన మూలపదార్థం వేప

ఇది కె.వి.ఐ.సి వారి నుండి ప్రసిద్ధిగన్నవేప వుత్పాదనలలో ప్రప్రథమం

కుటీర్ టాయ్‌లెట్ సబ్బు

అన్ని ఖాదీ భండారములలో లభ్యం

కె.వి.ఐ.సి గ్రామీణాభివృద్ధికి సహకారం

ఈ సీరియల్ సమర్పిస్తున్నవారు MINAR FANS

మరో మన్వంతరం

జొన్నలగడ్డ నాగేశ్వరరావు

8

ధర్మరాజు..... నిజంగా ధర్మరాజే.... ప్రపంచ ధర్మము తెలిసిన రాజు. స్త్రీ పురుష సంబంధాలలోని నిజాయితీ తెలిసిన రాజు. సమస్త ప్రపంచం సమిష్టిగా బ్రతకాలనే రాజు. నీ, నా తేడా లేని వసుధైక కుటుంబాన్ని పత్రిక ద్వారా ప్రచారం చేస్తున్న రాజు.

"రియల్లీ హీ శ్రేష్ఠ్ ది పాథర్ ఆఫ్ అవర్ సొసైటీ...."

ఆమె కళ్ళు ధర్మరాజు చూపాన్ని ఊహించుకుంటూ భక్తిగా చమర్చాయి.

* * * * * * *

ఆమె....

అలాగే టేబుల్ ముందు కూర్చుంది. తన ముందున్న బ్రతుకు పుస్తకంలోని ఒక సేజీని తెరచింది.

* * * * * * *

'డియర్ వెంకూ'

'యస్ బాస్'

'షూట్ ఎట్ సైట్'

'యస్ బాస్!'

కెమెరా క్లిక్‌మంది. వాళ్ళకి కాస్త దూరంగా, గాంధీపార్క్‌లో సిమెంట్ బెంచిమీద అందమైన అమ్మాయి కూర్చుని వుంది. సిమెంటు బెంచీవె నకాల ఎర్రమందారాల చెట్టు వత్తుగా విరబూసివుంది. అందమైన అమ్మాయి తెల్లగావుంది. పంజాబీ డ్రెస్‌లో మరింత సొంపుగా వుంది. నొసటిమీద ముందు భాగంలో కత్తిరించబడిన నల్లటి వెంట్రుకలు నాజూగ్గా వ్రేలాడుతున్నాయి.

ఆమె సాయం సమయాల్లో ఎప్పుడూ అక్కడే కూర్చుంటుంది. ఆ సమయాల్లో ఆమె అందంగా, మధురోహల చందంగా వుంది. ఆమెను చెట్లచాటు నుండి వెంకు రకరకాల యాంగిల్స్‌లో ఫోటోలు తీశాడు!

ఆనంద్ ఆ తర్వాత మెల్లిగా ఆమె దగ్గర కొచ్చాడు. అతన్ని చూసి ఆమె మొదట్లో కాస్త బెదిరిపోయింది. ఆమెను చూస్తూ నవ్వాడు ఆనంద్!

ఆనంద్ లూజ్‌గా వున్న షర్ట్ వేసుకున్నాడు బిగుతుగా వుండే అమెరికన్ జీన్ పాంటు తొడిగాడు, మెడలో బంగారు చైన్ వుంది. కుడిచేతికి వడులుగా, పాన్సీగా మరో చైన్‌వుంది. ఎడమ చేతికి గోల్డ్ చైన్‌తో రిస్ట్‌వాచివుంది. కాళ్ళకు తెల్లటి షోడువుంది.

ఆనంద్ ఆమె పడుతున్న గాభరా చూసి -

'డోంట్ వర్రీ! ఐయామ్ ఆనంద్! 'పార్క్‌లో చిన్నది' 'మూవుల్లో వలవులు' లాంటి చిత్రాల్లో నటించాను. పాప్ సంగీత మంటే నాకెంతో యిష్టం. టి. వి, రేడియోల్లో నెలకు రెండుసార్లయినా కనిపిస్తూంటాను. పాడే అడవాళ్ళంటే నాకెంతో ఇష్టం. మా యూనిట్‌లో ఓ లేడీ సింగర్ కోసం వెదుకుతున్నాం. మీరుండే ఇంటికి ముందు పాత పుస్తకాల షాపు వాడున్నాడు చూడండి-ఆ ఎత్తుగా, సన్నాగా, డుబ్బు ఏడులా....

ఆమెకు భయం తగ్గింది.

'ఎందుకండీ వద్దు! పార్కుల్లో పూవుల్నీ, అస్త మిస్తున్న సూర్యుడ్ని - ఆకాశంలో కదిలే మేఘాల్ని, అందంగా ఉండే భవంతుల్నీ తీసుకోండి! అంతేగాని.... ఇలా అమ్మాయిల ఫోటోలు తీయటం అంత మంచి పనికాదు' అంది.

'పూవుల ప్రక్క, భవంతిముందు అందమైన అమ్మాయి వుందనుకోండి, వాటికి ప్రాణం వస్తుంది! అమ్మాయి నిలబడని అందమైన భవంతిని తీశాడనుకోండి - అది ప్రాణంలేని శవంలా కనిపిస్తుంది. మమ్మల్ని మరీ శవాల ఫొటో గ్రాఫర్ల క్రింద జమకట్టకండి' ఆనంద్ మాటలకు ఆ అమ్మాయి ఈసారి చిన్నగా నవ్వింది.

'ప్లీజ్ కూర్చోండి! ఒక్క ఫోటో....' ఆనంద్ మరింత ప్రాధేయ పూర్వకంగా అడిగాడు.

ఆ అమ్మాయి కూర్చుంది. ఆమె పెదాలమీద చిరునవ్వు అలాగే వుంది. వెంటనే 'వెంకు' ఒక షాట్ తీశాడు.

'థాంక్స్!' అన్నాడు ఆనంద్.

తర్వాత ఆ అమ్మాయివంక ఆనంద్ పరిశీలనగా చూశాడు. చూసిన కొద్దీ మరింత అందంగా కనిపించింది.

'ఫర్ యువర్ ఇన్‌ఫర్‌మేషన్....ఇప్పుడు 'నిషా' ఎ. సి. థియేటర్‌లో ఆడే సినిమాలో....నేనో చిన్ని పాత్రవేశాను. ఛైర్‌మన్‌గారబ్బాయి పాత్ర. కావడానికి నేను యం. యల్. ఎ. గారబ్బాయి ననుకోండి. సినిమాలో చిన్న పైజు విలన్ను! నిజజీవితంలో పెద్ద పైజు హీరోను కావాలని - ఎక్కడ అన్యాయాలు జరిగినా ఎదుర్కొని దీనుల్నీ, హీనుల్నీ కాపాడాలని కంకణం కట్టుకున్నాను.'

ఈసారి అమ్మాయి ఆనంద్ వంక విచిత్రంగా చూసి -

'ఇప్పటి వరకూ ఎవరినైనా కాపాడారా?' అంటూ కొంటెగా నవ్వింది!

'మొన్నటికి మొన్నే గదండీ! ఈ గాంధీ పార్కు ప్రక్కనే జరిగిన గలాటా వినలేదా మీరు!'

'వినలేదు'

'ఎవరో పాపం మునలమ్మండీ! పారుగూరను కుంటాను. తనకున్న ఒక్కగా నొక్క కొడుకు పట్నం పారిపోయి నచ్చాడంట! ఇంత పట్నంలో ఎక్కడని వెదుకుతుంది! అక్కడికి వాళ్ళనీ, వీళ్ళనీ అడిగింది

బాబూ! నా కొడుకు ఎర్రగా, సన్నగా, ఎత్తుగా వుంటాడు. గళ్ళ చొక్కా వేసుకున్నాడు. తెల్లలుంగీ కట్టుకున్నాడు. నేను డబ్బు లివ్వలేదని ఇంటిమీద లిగి ఇలా వచ్చేశాడు. వాడికోసం డబ్బులు తెచ్చాను బాబూ! వాడిని చూడకుండా రోజుండలేను....! అంటూ భోరు భోరున ఏడ్చేసిందంట!

మన పట్నాల్లో ఉండే వెధవలకి ముసలమ్మ ఆవేదన, పోయిన కొడుకూ కాదండీ కావాల్సింది, ఆమె మాటల మధ్య అమాయకంగా అంది 'చూడండి! వాడికోసం డబ్బు తెచ్చానూ' అని....అదిపట్టుకున్నారు.

'నీ కొడుకును చూపిస్తామని....ఈ వాటర్ టాంక్ వెక్కనే ఆ చిన్ని గొందిలోకి తీసుకెళ్ళారు. ఆమెను గొంతు పిసికి ఆ మూటను కాజేయ బోయారు.

కొన్ని విషయాలు సినిమాల్లో జరిగే గమ్మత్తుల్లా గుంటయ్, సరీగ్గా సమయానికి, సెంకడ్ షో చూసి - నేనూ,మా వెంకుగాడు మోటార్ బైక్ మీద వస్తున్నాం. ఆ గొందిలో ఉన్న వీళ్ళెందుకో మా కంట పడ్డారు.

అంతే....ఒక్కసారి బైక్ బ్రేక్ వేశాను. శర వేగంగా అక్కడికి పోయాను. వాళ్ళు బిత్తరపోయి ముసలమ్మను వదిలి నా వంక చూశారు. వాళ్ళు ఐదుగురున్నారు. ఇక నా విషయాని కొచ్చేసరికి నేనూ మా వెంకుగాడు! మా వెంకుగాడు కెమెరా 'క్లిక్' మనిపించటం తప్ప - ఓ 'కిక్' కూడా ఎదుటివాడికివ్వలేడు - వాళ్ళు తన్నితే తినటం తప్ప.

ఐదుగురూ నాకు ఎటాక్ యిచ్చారు.

వాళ్ళ చేతుల్లో చిన్నిచిన్ని కత్తులు! వారికి కాస్త దూరంలో భయంతో పరిగెత్తి పోతున్న ముసలమ్మ! పార్కు చెట్ల సందుల్లోంచి పడిన కాంతిలో ఆమె ముఖం నాకు దీనంగా కనిపించింది. తననెవరో చంపటానికే సిద్ధపడుతున్నారనే ఆందోళన ఆమె చీకటి కళ్ళల్లో మెరుస్తూంది. ముగ్గుబుట్టలా తల! ముడుతలు పడిపోయిన దేహం!

ఒక్కసారిగా ఆవేశం నాలో కట్టలు తెంచుకుంది! కరాటేలో బ్లాక్ బెల్ట్ వుందినాకు. ఇక ఆ తర్వాత మీకు చెప్పాల్సిన పనిలేదనుకుంటాను. పది నిమిషాల్లో ఐదుగురినీ పోలీస్‌స్టేషన్‌కూ, ముసలమ్మను మా ఇంటికి తీసుకెళ్లాను.

మరుదినం రిక్షా ఒకటి మాట్లాడాం! మైకులో మనపట్నమంతా ముసలమ్మ కొడుకు కోసం మా వెంకు గాలించాడు. చివరి కెలాగయితేనేం-అతడు దొరికాడు.

ముసలమ్మను కొడుక్కి అప్పజెప్పి-ఇకముందు ఎప్పుడూ చేయకని మందలించి చెప్పివంపించాం. ఇంత కంటే మంచి పనులేం చెయ్యమండీ!

ఎక్కడా తడబడకుండా చెప్పి ఆనంద్ ఆ అమ్మాయి ముఖంలోకి చూశాడు. అమ్మాయి ముఖంలో విచిత్రమైన భావనలు!

(ఇంకా వుంది)

'ఆ....వున్నాడు చెప్పండి.'

'మీరు బాగా పాడతారని చెప్పాడు.'

'అలా చెప్పాడా?'

'అవునండీ అలాగే చెప్పాడు.'

ఆమె నవ్వింది! ఆమె నవ్వుతుంటే ఆమె తెల్లని పలువరుస బయటపడింది. అప్పటికే వచ్చి ఆనంద్‌కు వెనుక నిలబడ్డ వెంకు చేతిలోని కెమెరా మరోసారి క్లిక్‌మంది! ఆమె దాన్ని సరీగా గమనించలేదు!

'ఎందుకు నవ్వుతారు.'

'నేను పాడటమేమిటండీ! అతడు నిజంగా పొరపాటు పడ్డాడు.'

'ఎలా?'

'మా ఇంటికి ప్రక్కనే సంగీతం మాస్టారున్నారు. ఆయన కోకూతురుంది. ఆమె పాడుతుంది. ఆ పాడే అమ్మాయిని నేనే అనుకున్నాడు.'

'పూర్ ఫెలో.'

తర్వాత ఇద్దరూ నవ్వుకున్నారు.

'మీ ఆర్కెస్ట్రాలోకి ఆ అమ్మాయి కావాలంటే నేను చెప్తాను. ఒక రోజువచ్చి ఆ అమ్మాయితో మాట్లాడండి.'

'తప్పనిసరిగా వస్తాను'.

కాస్సేపు ఆమె ముఖంలోకి చూసి -

'మీకు పాడటం అసలురాదా?' అన్నాడు.

'మీ శ్రోతలంతా గార్దభ ప్రియులయితే నా గాత్రం చాలా తీయగావుంటుంది. అప్పుడు భయం లేకుండా పాడతాను.'

ఆమె మాటలకు ఆనంద్ ఈసారి మరింత బిగ్గరగా నవ్వాడు. ఆ నవ్వుకు వెంకు జంటకలిపాడు. తను వేసిన ఆ జోక్ ఆ ఇద్దరినీ అంతగా నవ్విస్తున్నందుకు ఆ అమ్మాయి కూడా చిన్నగా నవ్వింది.

'ఒక్క ఫోటో తీసుకోనిస్తారా?' అర్థిస్తున్నట్టు ఆనంద్ ఆ అమ్మాయిని అడిగాడు. వెంకు వెంటనే ముందుకొచ్చాడు. ఆ అమ్మాయి ఒక్కసారిగా లేచి

మినార్ ఫ్యాన్లు - ఎవరైతే మచ్చలేని పనితనమొక్కటే నిజమైన గ్యారంటిగా, నమ్మి కోరుకుంటారో-వారి కోసమే ..!



MINAR
ఇంటిని మైమరపించేది

మినార్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్.
134, 1వ అంతస్తు, చంద్రలోక్ కాంప్లెక్స్, సరోజినీదేవి రోడ్,
సికింద్రాబాద్-500 003. ఫోన్: 844992, 841341.

పడతుల 'పట్టు' కొమ్మ పద్మావతీ విశ్వవిద్యాలయం

ఏలూరు, ఫిబ్రవరి 13: 'పట్టు' పరిశ్రమ గురించి చదవటం పోస్టు గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిల్లో అధ్యయనం చేయడానికి దేశం మొత్తం మీద తిరుపతిలోని పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో మాత్రమే అవకాశం కల్పించబడిందని వైస్ ఛాన్సలర్ శ్రీమతి రాజ్యలక్ష్మి వెల్లడించారు.

స్థానిక సెయింట్ థెరిస్సా మహిళా స్వయం ప్రతిపత్తి కాలేజీ వార్షికోత్సవంలో శ్రీమతి రాజ్యలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొంటూ సమాజంలో మహిళలను గౌరవించాల్సిన మహాత్ముని మాక్షుని అందరూ వల్లిస్తారే గాని, వాస్తవానికి మహిళలకు రాజ్యాంగ హక్కుగాని, సామాజిక ఉన్నతస్థాయి కల్పించడంలేదని ఆవేదన వెలిబుచ్చారు.

ఎన్నికలప్పుడు మాత్రమే ఓట్లకోసం ఆడవారు గుర్తుకు వస్తారని వ్యాఖ్యానించారు.

స్వాతంత్ర్యం సిద్ధించాక దేశంలో మహిళలస్థాయి తగినంతగా పెరగలేదు. వారు రోజంతా పురుషునితో సమానంగా పని చేస్తున్నా, చేతనం మాత్రం అతని కంటె తక్కువ ఇస్తున్నారని విమర్శించారు. ఒకవాటి దురాచారాలైన దేవదాసీ వద్దతి, సతి సహగమనం నేటికీ సమాజంలో కొనసాగడం దురదృష్టకరం అన్నారు.

ఓ వైపున మహిళలు వివిధ రంగాలలో అత్యున్నత స్థితికి చేరుతుండగా, మరో వైపున ఇలాంటి సాంఘిక దురాచారాలతో దిగజారుడం విలక్షణైన దుస్థితి.

ఈ విధంగా వెలుగులోకిరాని అన్యాయాలకు బలౌతున్నారని శ్రీమతి రాజ్యలక్ష్మి సోదాహరణంగా ఆవేదనతో వివరించారు.

నేటి మహిళలు సాంప్రదాయేతర ఉద్యోగాలైన ఇంజనీరు, న్యాయవాది ఆర్కిటెక్ట్‌లు వగైరా రంగాల్లో పని చేస్తూ కూడా మరో వైపు గృహిణిగా తన బాధ్యతల నుండి స్వేచ్ఛ పొందలేకపోతున్నది.

మహిళలకు తేడిన శిక్షణ ఇచ్చి నట్లైతే తన జీవితాన్ని సరైన పద్ధతిలో మార్చుకోవడమే గాక దేశంలో సాంఘిక చైతన్యం తేవడానికి ద్విగుణీకృతంగా ఉత్సాహంతో తోడ్పడుతుందన్నారు.

రాజ్యాంగంలో మహిళలకు సమాన హక్కులు కల్పిస్తామని వాగ్దానం చేసిన పాలకులు, షెడ్యూలు కులాలు, తెగలు వగైరాలకు కల్పించినట్లు 30 శాతం రిజర్వేషన్లు ఇవ్వటం సిగ్గుచేటు అని ఆగ్రహిస్తూ సమాజంలో రిజర్వుడు ప్రజానీకంగా గుర్తించబడటానికి మేము ఇష్టపడడంలేదు. రాజ్యాంగంలో పురుషులతో సమాన హక్కులు కావాలని కోరుతున్నాం' అంటూ ఆమె డిమాండ్ చేసారు. (వి)

గోర్బచేవ్‌కి మార్క్సిజం తెలుసు: సత్యమూర్తి

గుంటూరు, ఫిబ్రవరి 13: (నవవార్త): రష్యాలో గోర్బచేవ్, బాలన్‌లో శ్రీ చంద్ర రాజేశ్వరరావుకి మార్క్సిజం తెలియదని భావించరాదని, వారే స్పష్టంగా తమ వర్గాన్ని విర్గీయించుకున్నారని, తమకు ప్రయోజనకర భాగాలను మార్క్సిజం నుండి తీసుకుంటారని మార్క్సిస్ట్ లెనినిస్టు నాయకులు శ్రీ కె.జి. సత్యమూర్తి అన్నారు.

స్థానిక ఏకా దండయ్య వంతులు హాలులో తూర్పు యూరోపు పరిణామాలు అంశంపై జరిగిన బహిరంగ సభలో శ్రీ సత్యమూర్తి ప్రసంగించారు.

సభకు శ్రీ వై. రాజశేఖర్ అధ్యక్షత వహించారు. శ్రీ సత్యమూర్తి మాట్లాడుతూ రష్యా, తూ. యూరప్ దేశాలు, ఉత్పత్తి శక్తులను ప్రలుత్వ పరం చేస్తున్నారని, ఆస్తిహక్కు రద్దు చేశారని, అయితే మానవ సంబంధాలు మార్క్సిజం పరంగా విర్వడలేదన్నారు. మేధావులుఅధిక జీతాలు తీసుకుంటున్నారని, బ్రెజ్నేవ్ వంటి వారు 10, 20 కార్లు వాడారని గుర్తు చేశారు. ఆ దేశాల్లో కమ్యూనిజం వైఫల్యం కాదని, వారి ప్రజాస్వతి రేక పెట్టబడదారీ విధానాలవల్ల కొత్త పరిణామాలు జరిగాయని అంటూ, పౌర్ణమతంలోని మహాయానం, హీనయానం వలెనే కమ్యూనిజంలో కూడా ఉన్నాయన్నారు.

రాజ్యాలు బద్దలు కానిదే విప్లవం విజయం కాదని, ప్రభుత్వంపై పోరాటాలు జరవడం పొరపాటన్నారు. ఆర్థిక, రాజకీయ, తాత్విక రంగాల్లో విప్లవాన్ని చేపట్టాలన్నారు.

విప్లవ సంఘాలు కొన్ని తప్పులు చేశాయని దాపరికం లేకుండా పలు విషయాలు తెలిపారు.

మార్క్సిస్టు లెనినిస్టు నాయకులు శ్రీ సాంబశివరావు మాట్లాడుతూ, విప్లవ పార్టీల్లో అంతర్గత ప్రజాస్వామ్యం లేనందుననే రాష్ట్రంలో 14, దేశంలో 80 విప్లవ పార్టీలు ఏర్పడ్డాయని అన్నారు.

ప్రకాశంజిల్లానుండి-పదవిపీఠం-ఎక్కేదెవరు?

ప్రకాశం జిల్లా అన్ని రంగాలలో వెనుకబడినట్లుగానే రాజకీయ రంగంలో కూడా వెనుకబడుమన్నదనేది, ఈ జిల్లా ప్రజా ప్రతినిధులను, పార్టీ నాయకులను ఉన్నత పదవులు లభించకపోవటం వల్ల స్పష్టమగుచున్నది. గత లోక్‌సభ-శాసనసభ ఎన్నికలలో ఈ జిల్లా అందు అత్యధిక స్థానాలను కాంగ్రెస్ కైవసం గావించుకొన్నది. జిల్లా ప్రజలు ఒంగోలు, నర్సరావుపేట, బాపట్ల, నంద్యాల పార్లమెంటు సభ్యులుగా కాంగ్రెస్ వారిని గెలిపించారు. అదే విధంగా జిల్లా అందుగల 13 శాసనసభ స్థానాలలో 11 శాసన సభ స్థానాలందు కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. అదే విధంగా 56 మండల ప్రజా పరిషత్ అధ్యక్షులకు గాను 26 మంది కాంగ్రెస్ యం.పి.పి.లు కాగా, 5 పురపాలక సంఘాలకుగాను 3 పురపాలక సంఘాలు కాంగ్రెస్ అధీనంలో కలవు.

ప్రకాశం జిల్లా చీరాల అసెంబ్లీ స్థానం నుండి ఎన్నికైన శ్రీ కొణిజేటి రోశయ్యకు డా. చెన్నారెడ్డి మంత్రివర్గంలో స్థానం లభించినా, శ్రీ రోశయ్య ప్రకాశం జిల్లాకు చెందినవారు కాదని, ఆయనతోపాటు ప్రకాశం జిల్లాకు చెందినవారికి మరో మంత్రి పదవి, కార్పొరేషన్ ఛైర్మన్‌గిరి అప్పచెప్పాలని పలువురు కాంగ్రెస్ వాదులు వాంఛిస్తున్నారు. గతంలో గల తెలుగుదేశం ప్రభుత్వం ఈ జిల్లాకు చెందిన నాటి శాసనసభ్యులు శ్రీ కె. నారాయణస్వామి (దర్శి) శ్రీ ఆరేటి కోటయ్య (సంతమాగులపాడు) శ్రీ ముక్కు కాశిరెడ్డి (కనిగిరి) డా. దగ్గుబాటి వెంకటేశ్వరరావు (పర్చూరు)లకు మంత్రివర్గంలో స్థానం కల్పించారు. అదే విధంగా శ్రీ ఆరేటి కోటయ్యకు ఎ. పి.ఎస్. ఆర్.టి.సి. ఛైర్మన్‌గిరి కూడా అప్పగించారు. మధ్యలో శ్రీ నాదెండ్ల మంత్రి వర్గంలో కూడా ఈ జిల్లాకు చెందిన నాటి మార్కాపురం శాసనసభ్యుడు శ్రీ వి.వి. నారాయణరెడ్డికి మంత్రి పదవి లభించినది.

ఈ జిల్లాకు చెందిన శాసనసభ్యులలో మంత్రివర్గ రెండవ దఫా విస్తరణలో కనిగిరి శాసనసభ్యుడు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఇరిగినేని తిరుపతి నాయుడుకిగాని, మార్కాపురం శాసన సభ్యుడు శ్రీ కె.పి. కొండారెడ్డికిగాని రాగలదని, పార్టీ అధిష్టానవర్గం మాట కన్నా ముందుగా పత్రికల ఊహాగానాలు మిన్నగా ఉండటం వలన, మంత్రివర్గంలో ఎవరికి స్థానం లభించగలదోనని ప్రజలు చర్చలు సాగిస్తున్నారు. మార్చిలో జరిగే బడ్జెట్ సమావేశాల ముందు మంత్రి వర్గ విస్తరణ ఉండవచ్చునని భావిస్తూ శాసనసభ్యులు మంత్రి పదవి చేపట్టటకుగాను అధినాయకుల ఆశీస్సులకోసం హైదరాబాద్, ఢిల్లీ మట్టూ ప్రదక్షణాలు గావిస్తున్నారు.

వారితోపాటు వివిధ కార్పొరేషన్లు, ప్రభుత్వ సంస్థలందు అధ్యక్ష పదవులకు నామినేట్ చేయించుకోవటానికి గత ఎన్నికలలో ఓటమి పాలైన కాంగ్రెస్ అభ్యర్థులు, నాయకులు కూడా నెలలో పదిరోజులు హైదరాబాద్, పదిరోజులు ఢిల్లీలలో తమ తమ అనుకూలుర చుట్టూ తిరుగుచున్నారు.

మంత్రి పదవిని ఆశిస్తున్న శ్రీ ఇరిగినేని తిరుపతినాయుడికి కేంద్ర మాజీ మంత్రులు శ్రీయుతులు జలగం వెంగళరావు, పి. శివశంకర్‌ల ఆశీస్సులున్నవని, శ్రీ కె.పి. కొండారెడ్డికి ముఖ్యమంత్రితో నేరుగా సంబంధాలు కలవని, శ్రీ జి. అచ్యుతకుమార్, శ్రీ



ప్రకాశం జిల్లా లేఖ

ఎన్. జనార్దనరెడ్డి (వ్యవసాయ మంత్రి) ప్రోత్సాహం కలదని, శ్రీ జి.వి. శేషు (రిజర్వుడు)కు, రాష్ట్ర హరిజన నాయకులు శ్రీ జి. వెంకటస్వామి, కోటు పున్నయ్యల అండకలదని, శ్రీ కె. నాగార్జునరెడ్డి, డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి (యం.పి.) అభయం అందించారనేది ఈ జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల మధ్య వినివస్తున్న చర్చల నాధారంగా తెలుస్తున్నది.

ఇది ఇలా ఉండగా శాసనమండలి పునరుద్ధరణ జరిగితే కేంద్ర మాజీ మంత్రి శ్రీ పులి వెంకటరెడ్డికి కౌన్సిల్ పదవి లభించగలదని ముఖ్యమంత్రి శ్రీ యం. చెన్నారెడ్డి మాజీ ముఖ్యమంత్రి యం.పి. శ్రీ కె. విజయభాస్కరరెడ్డిల ఆశీస్సులు ఆయనకు లభించి, మంత్రివర్గంలో కూడా ఆయనకు స్థానం లభించగలదని తెలుస్తున్నది. శాసన మండలి సభ్యత్వం కొరకు రాష్ట్ర మంత్రి శ్రీ కొణిజేటి రోశయ్య సహకారం కొరకు జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ దేవతు మునలారావు (పావ, ఒంగోలు) చేనేత కార్మిక నాయకులు శ్రీ ప్రగడ కోటయ్య, పర్చూరు నుండి డా. వెంకటేశ్వరరావు (తె.దే.)పై ఓటమి పొందిన గాదెవెంకటరెడ్డి, మార్టూరు నుండి శ్రీ కె. బలరామకృష్ణమూర్తి పై ఓటమి పొందిన (తె.దే.) మాజీ జె.పి. ఛైర్మన్ శ్రీ జి. హనుమంతరావు ప్రభృతులు తమ తమ ప్రయత్నాలు చురుకుగా సాగిస్తున్నారు. కనిగిరి మాజీ సమితి అధ్యక్షులు శ్రీ పర్నా వెంకయ్య నాయుడికి, లేదా కందుకూరు మాజీ సర్పంచ్ శ్రీ బట్టరుశెట్టి కొండయ్యకుగాని అప్పగించాలని, కాపునాడు సంఘం నాయకులు పట్టుపడుచున్నారు. ప్రకాశం జిల్లాలో గత ఎన్నికల సందర్భంగా కూడా కాపు కులస్తులకు ప్రాధాన్యత ఇవ్వలేదని, శాసనమండలిలోనైనా ప్రాధాన్యత లభించాలని ఆ సంఘం నాయకులు అధిష్టానవర్గంపై వత్తిడి తేగలరని తెలుస్తుంది. రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ బండ్లమూడి సుబ్బారావు కూడా కౌన్సిల్ సభ్యత్వం కొరకు తీవ్ర ప్రయత్నాలు ప్రారంభిస్తున్నారని తెలుస్తుంది. అదే విధంగా పొగాకు బోర్డు, ఖాదీ బోర్డు, గ్రంథాలయ సంస్థ ఆప్కో ఛైర్మన్‌లాంటి నామినేట్ పదవుల కోసం శ్రీ పోతుల చెంచయ్య (మాజీ జెడ్.పి. ఛైర్మన్)

శ్రీ పేమా యల్లయ్య (మాజీ శాసనసభ్యుడు) మాజీ మంత్రి శ్రీ వి.వి. నారాయణరెడ్డి (మార్కాపురం) రాష్ట్ర కాంగ్రెస్ బి.సి. విభాగం కార్యదర్శి శ్రీ వై. వి. యాదవ్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి, కార్మిక నాయకుడు శ్రీ తాటి వర్తి సుబ్బారెడ్డి తమ తమ ప్రయత్నాలను తీవ్రతరం చేస్తున్నారని తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీనందు అనేకమంది మాజీ అధికార, ప్రజా ప్రతినిధులు వున్నందున పదవులు ఆశించేవారి సంఖ్య, రాజకీయ ప్రాబల్యం గలవారి సంఖ్య కూడా ఎక్కువగా కలదు.

ఏదో ఒక రీతిగా, ఎవరో ఒకరి ద్వారా పదవులు సంపాదించాలని నాయకులలో ఉన్నతవర్గంవారు ఎవరికి పదవులు కట్టబెట్టగలరో వేచి చూడాల్సి ఉన్నది. ఇది ఇలా ఉండగా, ఒక్కసారి అధికారం కోల్పోయి అంధకారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ పరిస్థితి ఏమీ అర్థం కావటంలేదు. ఆ పార్టీ నుండి ఇద్దరు శాసనసభ్యులు ఎన్నికైనా వారిద్దరి మధ్య సద్భావ వాతావరణం కానరావటం లేదు.

జనతా గల్ కేంద్రంలో అధికారంలో ఉంది. అనేక కార్పొరేషన్ల, బోర్డులందు సభ్యత్వం కోసం తె.దే. దానిమిత్రపక్ష పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారు.

సి.పి.ఐ., సి.పి.యం., బి.జె.పి., జనతాదళ్ వంటి పార్టీలు వారి పార్టీల సంస్థాగత పనులకే పరిమితమైనారు.

-- పాండురంగారావు

నెల్సన్ మండేలా విడుదలైన సందర్భంగా విజయవాడలో సోమవారం వివిధ రాజకీయ పక్షాల ఆధ్వర్యాన జరిగిన సంఘీభావ ప్రదర్శన.

స్పిన్నింగ్ మిల్లుల నిర్వహణపై మంత్రికివిజ్ఞప్తి

తాడిపత్రి, ఫిబ్రవరి 13: రాష్ట్రంలో వున్న 9 కో-ఆపరేటివ్ మిల్లులు నష్టంతో నడుస్తున్నాయనీ, ఈ మిల్లులకి సంబంధించిన నిర్వహణా పద్ధతులను మెరుగుపరచేందుకు కృషి చేయవలసిందిగా తాడిపత్రి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ ఇండ్ల కొండయ్య రాష్ట్ర సహకార, పట్టుపరిశ్రమల శాఖామంత్రి శ్రీ జె.సి. దివాకరరెడ్డికి సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు.

అధికారులు నాణ్యమైన దూదిని కొనుగోలు చేయాలనీ, ఉత్పత్తిని పెంచేందుకు కృషి చేయాలనీ, రైతులకు గిట్టుబాటు ధరలు లభించేందుకు కూడా ఈ మిల్లులు పాటుపడాలని ఆయన తమ విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు.

నాగారంపాఠశాలలో స్వపరిపాలనాదినోత్సవం

తుంగతుర్తి, ఫిబ్రవరి 13: తుంగతుర్తి నియోజకవర్గంలోని నాగారం జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో ఇటీవల స్వపరిపాలనా దినోత్సవం జరిగింది. ప్రధానోపాధ్యాయునిగా శ్రీ సి.హెచ్.అయోధ్య, డి.ఇ.ఒగా శ్రీ సి.హెచ్.క్రాంతిబాబు తదితర విద్యార్థులు చక్కగా నటించారు. ఈ ఉత్సవం అందర్నీ ఆకర్షించింది.

'దేశం' పాలనలో పక్షపాతవైఖరి

తిరుపతి, ఫిబ్రవరి 13: (నవవార్త): తెలుగుదేశం ప్రభుత్వం పాలనలో చిత్తూరుజిల్లా పరిపాలన పక్షపాతంతో కూడుకుని ఉన్నదని, ఇది అనుకోనిరీతిలో జరిగినదేమీ కాదని రాష్ట్ర రెవెన్యూ న్యాయశాఖ మంత్రి శ్రీ డి.కె. సమరసింహారెడ్డి అన్నారు.

జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులతో జరిగిన సమీక్షా సమావేశానంతరం శ్రీ సమరసింహారెడ్డి విలేకరుల సమావేశంలో పై విధంగా అన్నారు.

కొత్త ప్రభుత్వం ఎటువంటి పక్షపాతాలు చూపకుండా ప్రజలందరికీ ఒకే పరిపాలన అందించడానికి చర్యలు తీసుకుంటుందని మంత్రి అన్నారు. పక్షపాతానికి పాల్పడే ఉద్యోగులను తొలగించడం జరుగుతుందని అన్నారు. ప్రతిపౌరునికి అభివృద్ధి కార్యక్రమాలలో భాగముందని మంత్రి అన్నారు.

కాంగ్రెస్(ఐ) పార్టీకి చెందిన శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యుడు డా. చింతా మోహన్, తె.దే. పార్టీకి చెందిన జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీజి.వి. శ్రీనాథ్‌రెడ్డి న్యాయబద్ధమైన పరిపాలన పొందడానికి అంగీకరించారని. ఆయన అన్నారు.

జిల్లా ఎదుర్కొంటున్న సమస్యలను గురించి పరిపూర్ణమైన నివేదికను పంపమని జిల్లా యంత్రాంగాన్ని కోరినట్లు ఆయన చెప్పారు.

తెలుగుదేశం ప్రభుత్వం అనాలోచితంగా తల పెట్టిన పథకాలకు 3వేల కోట్ల రూపాయలు వ్యయమవుతుందని ఇందులో రాష్ట్రం వాటా 10శాతమని అయితే తె.దే. ప్రభుత్వం ఎటువంటి నిధులు సమకూర్చలేదని మంత్రి అన్నారు.

కాంగ్రెస్(ఐ) ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన రెండు నెలలకే చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలను కరువు జిల్లాలుగా ప్రకటించిందని ఆయన అన్నారు. జిల్లాకుచెందిన ప్రజాప్రతినిధులు చిత్తూరు జిల్లానంతటినీ కరువు జిల్లాగా ప్రకటించమని తనను కోరినట్లు మంత్రి తెలిపారు.

ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో కొందరు వ్యక్తులు తె.దే. పాలనలో బినామీపేర్లతో భూములను పొందారని, చిత్తూరు జిల్లాలో కూడా ఇలా జరిగాయని మంత్రి అన్నారు.

మత్స్యకారులకు సహాయం

బాపట్ల, ఫిబ్రవరి 13: (నవవార్త): బాపట్ల సమీపంలోని మార్టూరంక సమీపంలో రొయ్యపిల్లల పెంపక కేంద్రంకురు 2 కోట్లు మంజూరుకాబడినట్లు మత్స్యశాఖ అధికారి శ్రీ పి. వి. యల్. యన్. శాస్త్రి తెలిపారు.

తులేయని దివిపంచిన నరవర యుద్రియము తన మనంబునకగుదా
పొరులకువపేయుకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938-1972

మాజీ ప్రధాని భద్రత

ఏది 'రాజకీయమో' ఏది కాదో తెలుసుకోలేని గందరగోళ దుర్గం ధపూరిత వాతావరణం నేడు మన జాతి జనజీవితాన్ని అలముకొని ఉన్నది. అర్థం వర్థంలేని ఆధార శూన్యమైన నిందాభరితమైన దురుద్దేశపూరితమైన ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకోవడమే వరమో త్కృష్ట కర్తవ్యంగా రాజకీయవాదులు భావిస్తున్న చోట ఏ ఆరోపణ నిజమో, ఏది అబద్ధమో తెలుసుకోలేక పోతున్నాము. ఏ ఆరోపణను ఏ ఉద్దేశంతో చేస్తున్నారో తెల్సుకోలేకపోతున్నాము. బోఫోర్స్, ఫెయిర్‌ఫాక్స్, జలాంతర్గాముల కుంభకోణంవంటి ఘోరమైన దేశ భద్రతకు, వరువు ప్రతిష్టలకు సంబంధించిన అవినీతి ఆరోపణలు పోరెత్తిన చోట ఇప్పుడు మాజీ ప్రధాని భద్రతా సౌకర్యాలమీదకూడా సిగ్గుమాలిన స్థాయిలో వివాదం చెలరేగుతున్నది. మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీకి భద్రతా ఏర్పాట్లు చేయడంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తున్నదని కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖులు ఆరోపణ చేస్తున్నారు. కాంగ్రెస్ కురువృద్ధుడు శ్రీ కమలాపతి త్రిపాఠి, జర్నలిస్ట్, యువ పార్లమెంట్ సభ్యుడు శ్రీ ఎం.జె. అక్బర్, ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ కె.ఎన్. సింగ్ ప్రభృతులు ఈ వివాదాన్ని తరచుగా రగిలిస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు దృష్టితో శ్రీ రాజీవ్‌గాంధి భద్రతా యంత్రాంగం వాసిని రాశిని తగ్గించి వేసిందని ఆరోపిస్తున్నారు. మొన్న ఆదివారంనాడు ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రతినిధివర్గం రాష్ట్రపతి శ్రీ వెంకటరామన్‌కు ఈ విషయమై ఒక ఫిర్యాదు పత్రాన్ని కూడా సమర్పించింది.

శ్రీ రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్నంతకాలం ఆయనను కంటికి రెప్పలా కాపాడుతూ వచ్చిన ప్రత్యేక రక్షణ బృందాన్ని (ఎస్.పి.జి.) ప్రభుత్వం ఉపసంహరించింది. వీరి స్థానంలో ప్రత్యామ్నాయ భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ వారిని బాధించిన ప్రధానాంశం ఇదే అయిఉండాలి. చట్టప్రకారం ఒక్క ప్రధాన మంత్రికే మాత్రమే ఎస్.పి.జి. భద్రత లభిస్తుందని, శ్రీ రాజీవ్ గాంధి ఇప్పుడు ప్రధాని పదవిలో లేరు గనుక ఆయన భద్రత కోసం ప్రత్యామ్నాయ సిబ్బందిని నియమించామని ప్రభుత్వం చెబుతున్నది. అలాగే, శ్రీ రాజీవ్‌గాంధీ భద్రతపై వెట్టే ఖర్చు సాలీనా 75 లక్షలు అవుతున్నదని ప్రభుత్వం వివరించింది. ఈ ఖర్చును కోటి రూపాయలకు పెంచటానికి ప్రధాని శ్రీ విశ్వనాథ్‌ప్రతాప్‌సింగ్ నిర్ణయించారు. ప్రధాని భద్రతకు ఏటా పదికోట్లు ఖర్చు పెడుతూ, మాజీ ప్రధాని భద్రత కోసం ఇంత పెడుతున్నాము, అంత పెడుతున్నామని గొంతు చించుకొని ప్రచారం చేయడం ప్రభుత్వానికి తగదని కాంగ్రెస్ నాయకులు వివరిస్తున్నారు. మొత్తానికి ఈ వివాదం పుణ్యమా అని ప్రముఖుల భద్రతకు అయ్యే ఖర్చు వెచ్చాల ఖాతాలు దేశ ప్రజలకు తెలిశాయి.

దేశస్థులందరి ప్రాణాలకు రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. దేశభద్రతకోసం, రక్షణ కోసం బడ్జెట్‌లో అపారమైన నిధులను కేటాయిస్తున్నాం, ఖర్చు పెడుతున్నాం, శ్రీ రాజీవ్‌గాంధి ఇప్పుడు ప్రధాని పదవిలో లేనిమాట వాస్తవమే. కాని, ఆయన, ఆయన కుటుంబసభ్యుల ప్రాణాలకు దేశద్రోహులైన టెర్రరిస్టుల నుంచి ముప్పు నిరంతరము పొంచిఉంటున్న మాటకూడా వాస్తవమే. దేశ సమన్యాయ పరిష్కారంలో వారు చేసిన కృషికి, తీసుకున్న వైఖరికి "ప్రతిఫలం"గానే వారిని మృత్యువు నిరంతరం వెన్నాడుతూ ఉంది. అందుచేత వారి ప్రాణాలకు అనుమానానికి ఎట్టి అస్కారమూలేని గట్టిభద్రతను కల్పించవలసిన బాధ్యత జాతిమీద ఉంది. జాతిని నడిపించే అధికార వర్గాలు చేతబూనిన నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంమీద కర్తవ్యం గురుతరంగా ఉంది. దీనిని రాజకీయ వగసాధింపు దృష్టిలో చూడడం క్షంతవ్యం కాదు. అమృత్‌సర్ స్వర్ణాలయంపై బ్లూస్టార్ సైనిక చర్యకు ప్రతీకారంగా సిక్కు 'టెర్రరిస్ట్' ముష్కరులు శ్రీమతి ఇందిరాగాంధిని హతమార్చారు. వారి మృత్యు జాబితాలో శ్రీ రాజీవ్‌గాంధి పేరు ఉండడం సహజమే. అటువంటి అతి కీలకమైన వ్యక్తి భద్రత పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆరోపణ రావడం బాధాకరం. ఈ ఆరోపణలను కాంగ్రెస్‌వారు రాజకీయ ప్రయోజనాలు సాధించుకోవడం కోసమే చేస్తూవుంటే అంతకంటే నికృష్టమైన రాజకీయం ఇంకొకటి ఉండదు.

అలాకాకుండా అది వాస్తవమే అయితే ఫ్రంట్ ప్రభుత్వం వెంటనే తప్పును దిద్దుకోవలసి ఉంది. ఆయన భద్రత విషయంలో ఎటువంటి అనుమానాలకు అస్కారం లేకుండా చూడడమే ప్రధానం. ఇక్కడ రాజకీయ దురుద్దేశాలకు తావు కల్పించడం మన జాతీయ సంస్కారానికి మచ్చ తెస్తుంది. ఎంత గట్టి భద్రత ఉన్నా ఒక్కసారి విద్రోహుల పాచిక పారుతుంది. కంటిని కనురెప్ప కాటువేసిన చందంగా శ్రీమతి ఇందిరాగాంధీ ప్రాణాలను ఆమె ఏరికోరి నియమించనేసుకున్న భద్రతా సిబ్బందే బలి తీసుకోలేదా, ముందుగా ఊహించడానికి అలవికాని అటువంటి దారుణ పరిణామాలను నిరోధించడం సాధ్యం కాదుగాని, ఉన్నంతలో అత్యత్తమ స్థాయి భద్రతా కవచాన్ని మాజీ ప్రధానికి ఏర్పాటు చేయడం నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం విధి.

మాజీ ప్రధాని పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుని హోదా కలిగి ఉన్నారు కాబట్టి ఆయనకు ఒక కేబినెట్ మంత్రికి కల్పించే స్థాయిలో వసతి సౌకర్యాలు కల్పించుతున్నామని ప్రభుత్వం ప్రకటించింది.

శ్రీ రాజీవ్‌గాంధీ ప్రధానిగా నివసించిన రేస్‌కోర్స్ రోడ్‌లోని 7వ నంబరు భవనం నుండి జన్‌పథాలోని మరో ఇంటికి మారినప్పుడు ఆయన తనవెంట తీసుకువెళ్లిన ఫర్నిచర్ విషయంలో కూడా స్వల్ప వివాదం రేగింది. ఇటువంటి విషయాలు వివాదాస్పదం కావడం దురదృష్టకరం.

శ్రీ రాజీవ్‌గాంధీ భద్రతకోసం ఎంత ఖర్చు పెడుతున్నారు, ఏ స్థాయి సిబ్బందిని నియమిస్తున్నారన్నది కాదు ప్రశ్న. టెర్రరిస్టుల, హంతక వ్యూహాలకు ప్రతిగా అన్నిరకాల భద్రతా ఉపాయాలలోనైపుణ్యం సంపాదించిన ప్రత్యేక తరహా సిబ్బందికే తర్ఫీదు ఇచ్చి శ్రీ రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఆయనకు అమర్చారు. వారినే స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ (ఎస్.పి.జి.) అని వ్యవహరిస్తున్నారు. వీరిని తొలగించి జాతీయ భద్రతాదళాలు, ఢిల్లీ పోలీసులకు చెందిన సిబ్బందిని ఇప్పుడు నియమించారు. కాంగ్రెస్‌వారి అభ్యంతరాన్ని మన్నించి తిరిగి ఎస్.పి.జి. భద్రతను శ్రీ రాజీవ్‌గాంధీకి ఏర్పాటుచేస్తే సరిపోతుంది. ఇలా చేయడానికి సాంకేతికమైన ఇబ్బందులేమైన ఉంటే వాటిని తొలగించడం ప్రభుత్వానికి కష్టతరమేమి కాదు.

"పనిహక్కు" హామీ చేసేతవారికి ఉపాధి కల్పిస్తుందా?

1990 నూతన సం. ప్రారంభంతో కేంద్రంలో ఏర్పడ్డ క్రొత్త నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఎన్నికల ముందు దేశప్రజలకిచ్చిన ముఖ్యమైన 14 హామీలలో పనిచేసే హక్కును, ప్రాథమిక హక్కుగా గుర్తిస్తూ రాజ్యాంగంను సవరించే బిల్లును, వచ్చే బడ్జెట్ సమావేశాలలో ప్రవేశ పెడతామన్నది ఒకటి. దీనితో ఉపాధి హామీ కల్పించే పథకంను కూడా, అమలుపరుస్తామని చెప్పింది. యిది ఎంతవరకు సాధ్యమనేది మనము ఆలోచించాలి. పేదరికం నిర్మూలన యింతవరకు ఏ ప్రభుత్వంనకు సాధ్యంకాలేదు. తిండి, బట్ట, గూడులేని అభాగ్యులు, దేశంలో కోట్ల మందియున్నారు. భిక్షాటన చేసుకొంటూ, పని దొరకక, అర్ధాకలితో, చెట్ల క్రింద, బస్‌స్టాండ్, రైల్వేస్టేషనులలో, రోడ్ల ప్రక్కన పేవ్‌మెంట్లలో చినిగిన వస్త్రములతో పడియుండటం మనము చూస్తూనే యున్నాము. దేశసౌభాగ్యంనకై పంచవర్ష ప్రణాళికలు ఏర్పరచుకొన్నాము. ప్రభుత్వం కోట్ల రూ.లు ఖర్చుపెడుతూనే యున్నది. స్వాతంత్ర్యం వచ్చి 43 సం.లయింది. ఏడు పంచవర్ష ప్రణాళికలు పూర్తి అయినవి. 8వ ప్రణాళికలో అడుగుపెట్టబోతున్నాము. కాని మనదేశంలో దారిద్ర్యం, ఎటుచేసిన గొంగళి అచటనే వుంది అన్నట్లుంది.

"గ్రామసీమలే మనదేశానికి మూలాధారం. వాటి అభివృద్ధిలేనిదే మన దేశ ఔన్నత్యంలేదు. అచట కుటీర పరిశ్రమలే మన సంపద" అని ఏనాడో గాంధీ మహాత్ముడన్నారు. యిది యీనాటి ప్రజాపాలకులకు ఏ మాత్రం అవగతం కాదు. ఈ సిద్ధాంతం అనుకరణగ, నేటి ప్రభుత్వం మొత్తం ప్రణాళికా వ్యయంలో 50 శాతం గ్రామసీమలకే ఖర్చుపెడతామని నొక్కి చెపుతున్నది. ఈ ఉద్దేశ్యంతోనే అర్థికమంత్రి శ్రీ మధు దండావతె, చిన్నతరహా, కుటీర పరిశ్రమలుత్పత్తి చేసే ఉత్పత్తులను భారీ యంత్ర పరిశ్రమలుత్పత్తి చేయకుండా చర్యలు తీసుకొంటామని, యిటీవల అహమ్మదాబాద్‌లో చేసిన ప్రకటన, మరియు ప్రణాళికా తీర్మానములను పునాదులతో సహా మార్చివేస్తామని ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు శ్రీరామకృష్ణ హెగ్డే చెప్పిన మాటలు గ్రామీణాభివృద్ధి ద్వారా 'పని హక్కు' సాధించాలనేది స్పష్టమవుతున్నది. అందుకు వ్యవసాయ, పారిశ్రామిక రంగంలకు, ఎక్కువ పెట్టుబడులు పెట్టి అభివృద్ధివరిస్తేనే తప్ప పని కల్పించటానికి వీలు లేదు. రెంటిని సమానంగా చూస్తూ పోవాలి. మరొకటి పారిశ్రామిక రంగంలో కూడా, హెచ్చుమందికి పనికల్పించే కుటీర పరిశ్రమను నిర్లక్ష్యం చేసి, తక్కువమందికి పని కల్పించే యంత్ర పారిశ్రామిక రంగంనకువిలువనిచ్చి కోట్లు పెట్టుబడి పెట్టటం వలన అనుకొన్న లక్ష్యం నెరవేరదు. ఉదారహణకు- క్రిందటి ప్రభుత్వం, 1985 జూన్‌లో నూతన జవుళి విధానంను ఏర్పరచి, బట్టల మిల్లులకు, మరమగ్గాలకు యితోధిక రాయితీలు కల్పించింది. 1986 నాటికి మూసపడిన 52మూలు మిల్లులు, 32 బట్టల మిల్లులు, యింకా జాతీయ జవుళి కార్పొరేషన్ ద్వారా నడుపబడుతున్న 154 మిల్లులు మొత్తం 234 మిల్లులకు రాయితీలు యిస్తేనే తప్ప పని చేయవనే సాకుతో సాలుకు 131 కోట్ల రూ.లు వాటికి ఖర్చు పెడుతూవుంది. మర మగ్గాలకు ఎక్కువ ప్రాధాన్యత యిచ్చుట వలన, దేశంలో విచ్చలవిడిగా పెరిగిపోయిన, 15లక్షల మర మగ్గాలు, ప్రభుత్వం దేశానికి అవసరమని చెప్పిన 1450 కోట్ల మీటర్ల బట్ట కంటె, రెట్టింపు 3000 కోట్ల మీటర్ల బట్ట తయారు చేస్తూ యుంటే, యిక చేనేతబట్టతో పని ఏమి? మరి యీ 2 కోట్లమంది చేనేత పారిశ్రామికులు పనిలేక ఆకలి చావులు, ఆత్మహత్యలు జరుగుతూ వుంటే వారికేమి? ఏమీ పట్టించుకోలేదు. యిలా వున్న యిప్పటి పరిస్థితిని కొత్తప్రభుత్వం, పనిహక్కు హామీతో ఏమిచేస్తదో చేసి చూడాలి. అలాగే 1986 మార్చిలో మీరెలు, ధోవతులు, గళ్లగుడ్డలు, లుంగీలు, మొదలగు 22 రకాలను చేనేతకు కేటాయించితే, మిల్లుల యజమానులు ఒత్తిడికి లొంగి 5 మాసంలు తిరగకముందే, 1986 ఆగస్టులోరద్దుచేసి, యిని కూడా బట్టల మిల్లులు, మరమగ్గాలు తయారు చేసుకోవచ్చునంది. యిలాంటి పనులు యీ ప్రభుత్వం కూడా చేస్తూ వుంటె, లేక నోరుమెదపకుంటె, పనిహక్కు ప్రాథమిక హక్కుగా శాసనం చేసినప్పటికి, లోగడ ప్రభుత్వమే నయం అనిపిస్తుంది. అప్పుడు కోర్టులు కూడా ఏమీ చేయజాలవు. అప్పుడు యీ ప్రభుత్వం పోయిన వాడేమంచివాడనిపించుకొంటుంది.

1981 అక్టోబరు 19న అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కీ.శే. టంగుటూరి అంజయ్య పోచంపల్లి చేనేత సహకారసంఘ రజతోత్సవములను ప్రారంభిస్తూ ప్రభుత్వం చేనేత కార్మికులకు సంవత్సరమంతా పని లభించే ఉపాధి హామీ పథకం ప్రవేశపెడుతున్నామని చెప్పారు. కాని ఆచరణలో లేదు. యిలా ప్రతిసారి కొత్తగా వచ్చిన ప్రభుత్వాలు చేనేతవారికి చేతినిండా పని కల్పిస్తామని వాగ్దానాలు చేస్తూపోతూనే యున్నారు. కాని చేనేత పారిశ్రామికులకు 9 మాసములయినా పూర్తిపని కల్గుటలేదు. 1988లో కేంద్రం చేమగ్గాల లెక్కల సేకరణ (సెన్సస్) జరిపించింది- ఆలెక్కల ప్రకారము దేశంలో 30 లక్షల 60 వేల చేనేత కుటుంబాలు, 42 లక్షల చేమగ్గాలున్నవని సగటున వీరికి ఏడాదిలో కుటుంబంనకు, 194 రోజులు పనిగల్గియున్నవని, గ్రామ ప్రాంతంలలో 188 దినంలు, పట్టణ ప్రాంతంలలో 233 దినములు మాత్రమే గల్గియున్నారని, మరియు 10 లక్షల కుటుంబాలకు, కుటుంబం 1కి నెలకు రు. 100లు కంటె తక్కువ, మిగతా వారికి సగటున రు. 715లు ఆదాయం లభించుచున్నదని ఖచ్చితంగా తేల్చి చెప్పింది.

(మిగతా రేపటి సంచికలో)

- రామనాథం,
జగన్మోహనరావు



డెస్మండ్ హేన్స్‌రికార్డు

ముందొచ్చిన చెవులకన్నా వెనక వచ్చిన కొమ్ములు వాడి అనే నానుడి ఒక రోజు అంతర్జాతీయ క్రికెట్ (వన్‌డే ఇంటర్నేషనల్ క్రికెట్) పోటీలకు పూర్తిగా వర్తిస్తుంది. ఏదో వైవిధ్యం కోసం, కొద్ది సంవత్సరాల క్రితమే ప్రవేశపెట్టిన ఈ పోటీలు ఒన్స్ పోటీలకు పెద్ద ప్రమాదంగా పరిణమించాయని కొందరు క్రికెట్ పండితులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. వన్‌డే పోటీలు వచ్చిన తరువాత టెస్ట్ పోటీలు వచ్చే ప్రేక్షకుల సంఖ్య నానాటికీ పలచబడి పోతోంది. అదే వన్‌డే పోటీ కయితే ప్రేక్షకులు కిక్కిరిసిపోతున్నారు. ఈ వన్‌డే అంతర్జాతీయ పోటీల్లో వెస్ట్ ఇండీస్‌కు చెందిన డెస్మండ్ హేన్స్ 14 సెంచరీలు చేసి ప్రపంచ రికార్డులు నెలకొల్పాడు. ఇతను మొత్తం 158 వన్‌డే పోటీల్లో పాల్గొన్నాడు.

ఇతని రికార్డు అలా వుంచితే మన సునీల్ గవాస్కర్ కూడా ఈ పోటీల్లో ఒక విలక్షణమైన రికార్డు నెలకొల్పాడు.

ఇంగ్లండ్‌లో జరిగిన మొట్ట మొదటి ప్రపంచ క్రికెట్ కప్ పోటీల్లో ఇంగ్లండ్ మీద గవాస్కర్ 36 పరుగులు చేశాడు. విశేషం ఏమిటంటే ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా వచ్చిన గవాస్కర్ పోటీలోని మొత్తం అరవై ఓవర్లు ఆడి కేవలం 36 పరుగులు చేసి నాటౌట్‌గా వుండడం. అదేమని తరువాత ఎవరో అడిగితే ఎట్లాగూ ఈ పోటీలో భారతదేశం గెలిచే అవకాశం లేదు. కనీసం ప్రాక్టీస్ అన్నా లభిస్తుందని ఇట్లా ఆడానని సమాధానం చెప్పాడట!

మంచి మాట

మనుష్యుని చిన్న సోదరుడు స్వాతంత్ర్య సౌఖ్యాలు అనుభవించే వరకు ఏ దేశం స్వాతంత్ర్య సౌఖ్యాలు అనుభవించదు.

-సాధు టి.ఎల్. వాస్వాని

గవర్నర్ పదవి ప్రతిష్ఠ ఇప్పటికీ నిలుస్తుందా?

భారత రాజకీయాల్లో గవర్నర్ పదవి సృష్టించినంత వివాదం మరే పదవీ సృష్టించలేదని చెప్పడం అతిశయోక్తికాదు. ఒకవైపు అలంకారప్రాయమైన పదవిగా భావింపబడిన గవర్నర్ వ్యవస్థ మరొకనాడు అత్యంత వివాదాస్పదమైన అంశంగా తయారైంది. దేశ రాజకీయ పరిస్థితుల్లో సంభవించిన పరిణామాల ప్రభావం ఈ వ్యవస్థ పని తీరు తెన్నులో ప్రతిబింబిస్తుంది. ఉదాహరణకు స్వాతంత్ర్యానంతరపు రాజకీయాల్లో అనగా 1967 సంవత్సరంవరకు ఈ గవర్నర్ల పదవికి అంత ప్రాముఖ్యం ఉండేదికాదు. అందువల్ల అప్పుడు ఈ గవర్నర్ పదవిని అలంకరించినటువంటి వ్యక్తులు దీనిని "పంజరంలో చిలకలాంటిదని", "దర్బంతోకూడిన హోటల్ యజమానిలాంటిది" అని "గవర్నర్ పదవిని గవర్నర్‌కంటే అతని భార్యే సమర్థవంతంగా నిర్వహించగలుగుతుందనే" వర్ణనలు చేశారు. కాని తదనంతర కాలంలో ఈ గవర్నర్ పదవి ఎనలేని ప్రాముఖ్యాన్ని సంతరించుకొన్నది. ఈ దశలో గవర్నర్ల నియామకం విషయంలో ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులను సంప్రదించాలనే అంశం ప్రాచుర్యంలోకి వచ్చింది.

మనదేశంలో ఈ గవర్నర్ల నియామక విషయంలో రాజ్యాంగపరమైన సూత్రాలతోపాటు కొన్ని సాంప్రదాయాలుకూడా నెలకొన్నాయి. అవి గవర్నర్ నియామక విషయంలో ముఖ్యమంత్రిని సంప్రదించడం, ఏ రాష్ట్రానికి చెందిన వ్యక్తిని ఆ రాష్ట్రానికి గవర్నర్‌గా నియమించకపోవడం. ఒకటి రెండు సందర్భాలు తప్ప ఏ రాష్ట్ర వ్యక్తిని ఆ రాష్ట్ర గవర్నర్‌గా నియామించకపోవడాన్ని దాదాపు అన్ని ప్రభుత్వాలు పాటించాయి. హెచ్.సి. దుముక్తిని పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా నియమించడాన్ని, పశ్చిమ బెంగాల్ అప్పటి ముఖ్యమంత్రి అయిన బి.సి. రాయ్ సలహాపైన పద్మజా నాయుడును ఆ రాష్ట్ర గవర్నర్‌గా నియమించడాన్ని ఈ సందర్భంలో పేర్కొనవచ్చును. అంతేకాక ఈ సాంప్రదాయాన్ని పాటించడం అనేది రాజకీయాల్లో వివాదాస్పదమైన అంశంగా పరిణమించలేదు. గవర్నర్ నియామక సందర్భంలో ముఖ్యమంత్రిని సంప్రదించాలనే అంశం కొంతవరకు వివాదాస్పదంగా తయారైంది. సాధారణంగా దేశీయాంగశాఖ, ప్రధానమంత్రి సంప్రదింపుల అనంతరం ఎంపికైన వ్యక్తిని భారత రాష్ట్రపతి గవర్నర్‌గా నిమిస్తాడు. అధికార పూర్వకంగా భారత రాష్ట్రపతి గవర్నర్‌ను నియమించడానికి ముందుగానే ఈ సంప్రదింపుల తతంగం ముగియాలి. కాని నెహ్రూ ప్రధాన మంత్రిత్వ కాలంలో అనేక సందర్భాలలో ఈ సాంప్రదాయాన్ని పాటించడం జరగలేదు. అప్పట్లో దీన్ని పాటించక పోయినప్పటికీ ముఖ్యమంత్రులు ఎటువంటి నిరసన వెలిబుచ్చలేదు. అంతమాత్రంచేత నెహ్రూ ఈ సాంప్రదాయానికి వ్యతిరేకి అని భావించకూడదు.

నెహ్రూ అనంతరం జరిగిన నాల్గవ సాధారణ ఎన్నికల్లో మొదటిసారి కాంగ్రెస్ ఎన్నికల్లో ఓటమిని చవిచూడగా, అనేక రాష్ట్రాల ప్రతిపక్ష పార్టీల నాయకత్వంలో సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయి. వీటి ఫలితంగా దేశరాజకీయాల్లో అస్థిర రాజకీయాల యుగం (1967-71) ఆరంభమైంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రుల నియామకం, తొలగింపు, శాసనసభను సమావేశపర్చడం. వాయిదా వేయడం, రద్దుపర్చడం మొదలగు విషయాలలో గవర్నర్లు తమ స్వవివేచనాధికారాలు ఉపయోగించడంద్వారా చురుకైనటువంటి పాత్ర నిర్వహించాల్సి వచ్చింది. ఈ దశ గవర్నర్‌పదవి ప్రాముఖ్యాన్ని పెలుగులోకి తీసుకురావడమేకాక వివాదానికికూడా గురిచేసింది.

ముఖ్యంగా పై విషయాలలో గవర్నర్లు పక్షపాతవైఖరితో ప్రవర్తిస్తున్నారని ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వాలు ఆరోపించాయి. మారిన రాజకీయ నేపథ్యంలో ముఖ్యమంత్రులను సంప్రదించే విధానానికి ఇందిరాగాంధి నాయకత్వంలోని కాంగ్రెసు ప్రభుత్వం క్రమంగా స్వస్తిపలకడం ఆరంభించింది. ఉదాహరణకు పశ్చిమ బెంగాల్‌కు ధర్మవీరను, హర్యానాకు బి.యన్. చక్రవర్తిని గవర్నర్లుగా నియమించిన సందర్భంలో ముఖ్యమంత్రులను సంప్రదించక పోవడమేకాక ఈ అభీష్టానికి వ్యతిరేకమైనటువంటి అభ్యర్థులను కూడా గవర్నర్లుగా నియమించారు. ఈ పరిస్థితి గవర్నర్ నియామకంపట్ల నిరసన వ్యక్తంచేసేందుకు చేరుకొన్నది. అనంతశయనం అయ్యంగార్ అనంతరం బిహార్‌లో సంకీర్ణ ప్రభుత్వ నాయకుడైన మహామాయా ప్రసాద్ సిన్హాను సంప్రదించకుండా యన్.యన్. కావంగోను గవర్నర్‌గా నియమించటం జరిగింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపట్ల నిరసనగా గవర్నర్ రాష్ట్రానికి విచ్చేసిన ఎటువంటి స్వాగతగౌరవాలు చెయ్యొద్దని మంత్రి మండలి సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇంతేకాక పశ్చిమబెంగాల్ ప్రభుత్వం మూడు పేర్లతో ఒక జాబితాను పంపి వారిలో నుండి ఒకరిని రాష్ట్రానికి గవర్నర్‌గా నియమించాలని హోంశాఖ మంత్రిని కోరింది. గవర్నర్ల నియామకంలో ముఖ్యమంత్రుల అభిప్రాయాన్ని విస్మరించడంపట్ల పశ్చిమబెంగాల్‌తోపాటు అనేక కాంగ్రెసేతర ప్రభుత్వాలు నిరసనను వెలిబుచ్చటంలో అప్పటి హోంశాఖ మంత్రి అయిన వై.బి. ఛవాన్ 1967 నవంబరు 17న లోక్‌సభలో మాట్లాడుతూ కేంద్రం నియమించిన గవర్నర్లను తిరస్కరించే అధికారం ముఖ్యమంత్రులకు లేదని స్పష్టంగా పేర్కొన్నారు.

దేశంలో 356 ప్రకరణ అనుసరించి అనేక సార్లు ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వాలున్న రాష్ట్రాల్లో ఎక్కువసార్లు రాష్ట్రపతిపాలనను విధించడం జరిగింది. రాష్ట్ర గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ విజంట్లుగా వ్యవహరిస్తున్నారని, అధికార పార్టీ ప్రయోజనాలకు అనుగుణంగా రాష్ట్రపతిపాలనకు సిఫారసు చేస్తున్నారని కూడా ప్రతిపక్షాలు ఆరోపించాయి. 1980 సం. తర్వాత అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి రావడంతో గవర్నర్ వ్యవస్థ మరింత వివాదాస్పదమైంది తయారైంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ రామ్‌లాల్ నిర్వహించిన పాత్ర ఈ వ్యవస్థను మరింత విమర్శలపాలు చేయడమేకాక గవర్నర్ వ్యవస్థనే రద్దుచేయాలనే దశకు దారితీసింది. మారిన రాజకీయ వాతావరణంలో కేంద్ర, రాష్ట్ర సంబంధాలలో ప్రవేశపెట్టాల్సిన మార్పులను సూచించేందుకు నియమించిన జస్టిస్ సర్కారియా కమిషన్ తన నివేదికలో గవర్నర్లను నియమించే విషయంలో ముఖ్యమంత్రిని సంప్రదించిన అనంతరమే ఆ రాష్ట్రానికి గవర్నర్‌ను నియమించాలని సూచించింది.

ప్రస్తుతం దేశంలో అధికారంలోకి వచ్చిన నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం అనూహ్యమైన రీతిలో గవర్నర్లను తొలగించి, అమెరికాలోని విజ్ఞేయ విభాగపద్ధతిని స్వరణకు తెచ్చింది. ఇంతకాలంగా కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు వాడుకుందని విమర్శించిన నూతన ప్రభుత్వం గవర్నర్ల నియామక విషయంలో ముఖ్యమంత్రులను సంప్రదించే సాంప్రదాయాన్ని నూతన గవర్నర్ల నియామక విషయంలో పాటించిందని చెప్పవచ్చు. జమ్మూ - కాశ్మీర్ రాష్ట్రానికి జగ్‌మోహన్‌ను గవర్నర్‌గా నియమించటంపట్ల నిరసనతో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన ఫరూఖ్ అబ్దుల్లా రాజీనామా చేశాడు. కాని ఆ నియామక విషయంలో కూడా ముఖ్యమంత్రిని సంప్రదించటం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డికూడా శ్రీ కృష్ణకాంత్‌ను రాష్ట్రానికి గవర్నర్‌గా నియమించే విషయంలో కేంద్రం తనను సంప్రదించిందని, అదే విధంగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి కోరికపైననే ప్రొఫెసర్ నూరల్ హుసన్‌ను ఒరిస్సా నుండి పశ్చిమబెంగాల్‌కు బదిలీ చేయటం జరిగింది. దీన్నిబట్టి నూతన ప్రభుత్వం రాష్ట్ర గవర్నర్ మరియు ముఖ్యమంత్రులు సమ్మిద్భావంతో కలసి మెలసి పనిచేయటానికి అవసరమైన పరిస్థితిని సృష్టించిందని చెప్పవచ్చు. ముఖ్యమంత్రిని సంప్రదించటం అంటే అతనికి ఇష్టమైన వ్యక్తిని గవర్నర్‌గా నియమించటమేనని భావించడం సబబు కాదేమో.

ప్రస్తుత ప్రభుత్వం గవర్నర్ల వ్యవస్థ ప్రాముఖ్యతను పెంచాలంటే గవర్నర్ పదవులను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోకుండా జాగరూకత వహించాలి. ఇదే ఇంతకుముందు గవర్నర్లకు ప్రస్తుత ప్రభుత్వం నియమించిన గవర్నర్లకు మధ్య తేడా చూపించడానికి దోహదం చేసే ప్రధాన అంశం. వీరికి రాష్ట్ర ముఖ్య కార్యనిర్వహణాధికారులుగా పనిచేసేందుకు పూర్తి స్వేచ్ఛ సహకారాలు అందించాలి. పార్టీ ప్రయోజనాలకోసం కేంద్రం గవర్నర్లపై వత్తిడి తీసుకురాకూడదు. దీనితో పాటు గవర్నర్లు కూడా నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన అధికారాలను నిర్వర్తిస్తూ రాజ్యాంగ రక్షకుడుగా పనిచేయాలి. క్రియాశీల రాజకీయాల్లో పాల్గొనరాదు. కాని రాష్ట్ర రాజకీయ పరిణామాలని నిరంతరం పరిశీలిస్తుండాలి. అప్పుడే రాష్ట్రంలో ఏదైనా సమస్య ఉత్పన్నమైనట్లయితే తాను స్వయంగా నిర్ణయం తీసుకోగలిగే స్థితిలో ఉంటాడు. సమస్య ఉత్పన్నమైనవుడు ఢిల్లీకి వెళ్లి కేంద్ర నాయకులతో సంప్రదించడం పనికొస్తేనటువంటి విధానంకాదు. అందువల్ల ప్రస్తుత ప్రభుత్వం నియమించిన గవర్నర్లు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు స్నేహితులుగా, తాత్వికులుగా మరియు మార్గదర్శకులుగా వ్యవహరిస్తూ గత కొద్ది కాలంగా వివాదాస్పద వ్యవస్థగా మారి విలువను పోగొట్టుకొన్న గవర్నర్ పదవికి వన్నె తెస్తారని ఆశిద్దాం.

- ఎస్. బుచ్చయ్య

ఆగ్రాలో అడుపుతప్పిన కాలుష్యం

ఆగ్రాలోను, మథురలోను వాయు కాలుష్యం ప్రమాదకరమైన స్థాయికి చేరుకొంది. మథుర రిఫైనరీ, ఆగ్రాలోని ఇనుప భాండీలవల్ల తాజ్ మహల్‌కు కలిగే నష్టాన్ని దృష్టిలో వుంచుకొని ఈ అంశంపై వెంటనే చర్య తీసుకోవాలని "ఇండియన్ జర్నల్ ఆఫ్ ఎన్విరాన్ మెంటల్ రీసెర్చ్" ప్రచురించిన ఒక నివేదిక కోరింది. ఈ కర్మాగారాలనుంచి వెలువడుతున్న విషవాయువులు ఏ మేరకు వాయుకాలుష్యాన్ని కలిగిస్తున్నద

ఆర్కియలాజికల్ సర్వేఆఫ్ ఇండియా

పనిచేయు స్థలము వద్దకు 50.8 X 25.4 X 7.6 సె.మీ పరిమాణంగల ప్రత్యేకంగా అచ్చువేసే కాల్చి తయారు చేసిన ఇటుకలకు ఏవి ఖర్చులు మరియు (Specially Moulded bricks) సర ఫరా చేయుటకు సి.పి.డబ్ల్యుడి, పి.డ బ్ల్యుడి, ఎం.ఇ.ఎస్ ప్రభుత్వ యాజ మాన్యసంస్థలకు చెందిన కాంట్రాక్టర్ల నుండి సీలువేసిన కవరులో పర్సం టేజ్/బిలం రేటు టెండర్లు సూపరిం టెండెంటింగ్ ఆర్కియాలజిస్ట్, ఆర్కి యలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సర్కిల్, హైదరాబాద్ 500044 వారికి 22-2-1990 మ. 3-00 గం.ల వరకు అందుకోబడి అదే రోజు 3.15 గం.లకు తెరువబడును.

నిబంధనలు మరియు టెండరు ఫారములను రూ.30-30లను చెల్లించి (తిరిగి ఇవ్వబడదు) ఈ కార్యాలయంనుండి లేదా కన్సర్వేషన్ అసిస్టెంట్, ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, అర్జున్‌స్ట్రీట్, విజయవాడ (ఆం.ప్ర.) నుండి 20-2-90వ తేదీ వరకు కార్యాలయ పనివేళలయందు మ.3-00 గం. ముందుగా పొందవచ్చును.

davp 512(121)89

జాడతెలీని నక్సల్స్‌బందీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 13: : అసిస్టెంట్ ఇంజనీర్, ఆయన మిత్రుడిని నిజామాబాద్ జిల్లాలో పీపుల్స్‌వార్ గ్రూప్‌కు చెందిన నక్సలైట్లు కిడ్నాప్‌చేసి 36 గంటలు గడిచినప్పటికీ వారిజాడ గురించి ఇంతవరకూ ఎటువంటి సమాచారం అందలేదు.

వీరిద్దరినీ నక్సలైట్లు విడుదల చేసినట్లు ఇంతవరకూ ఎటువంటి సమాచారం లేదని పోలీసు డైరక్టర్ జనరల్ శ్రీ సుశీల్‌కుమార్ తెలియజేశారు.

5గురి పోలీసుల సస్పెన్షన్ ఉత్తర్వులు రద్దుచేయాలని, రాజమల్లు, ఐలయ్యలను విడుదల చేయాలని, ఆంధ్రా ప్రాంతాల్లో పోలీసు శిబిరాలను ఎత్తివేయాలని, నక్సలైట్లపై వేధింపు చర్యలకు స్వస్తి చెప్పాలని వీరి విడుదలకు నక్సలైట్లు షరతులుగా పెట్టారు.

నిజాంసాగర్ పవర్‌హౌస్ వద్ద విధి నిర్వహిస్తున్న 5గురు పోలీసులను సస్పెండ్ చేస్తూ గత శనివారం జారీ అయిన ఉత్తర్వు కేవలం శాఖాపరమైన చర్య అని, ఇది శిక్షగా పరిగణించలేమని డి.జి.పి. పేర్కొన్నారు.

పోలీసు శిబిరాలను గురించి శ్రీ సుశీల్‌కుమార్ ప్రస్తావిస్తూ పాయుధ అవుట్ పోస్ట్ శిబిరాలను ఇప్పటికే ఎత్తివేసినట్లు, కేవలం శాంతి పరిక్షిగము కీలక ప్రాంతాలలో పోలీస్ పికెట్లు మాత్రమే ఉన్నాయని అన్నారు. రాజమల్లు, ఐలయ్యలు పోలీస్ కస్టడీలో లేరని, ఇప్పటికే అనేకసార్లు స్పష్టంగా పేర్కొన్నట్లు ఆయన తెలియజేశారు.

నక్సల్స్ బందీల విడుదలకు స్థానిక పాత్రికేయులు, అధికారవర్గాల ద్వారా మధ్యవర్తులతో ఇప్పటికే ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించిందని ఆయన అన్నారు.

బి.ఎన్.సుభాషితాల పంపిణీ

ఆలేరు, ఫిబ్రవరి 13:

ప్రముఖ వాస్తు శిల్పి, కవి, మిర్యాలగూడ ఎం.పి శ్రీ బి.ఎన్.రెడ్డి రచించిన బి.ఎన్ సుభాషితాలు, ఆయనే వరనం చేసిన స్వీయకవితల క్యాసెట్‌ను రామన్నపేట, తుంగతుర్తి నియోజకవర్గంలోని ప్రాథమిక పాఠశాలలకు, ఉన్నతపాఠశాలలకు ఉచితంగా పంపిణీ చేశారు. రిపబ్లిక్‌డే దినోత్సవం సందర్భంగా ఇవి విద్యార్థులకు వినిపించడం జరిగిందని ప్రముఖ కథాకారుడు, ఉపాధ్యాయుడు శ్రీ రుమూమాన్ తెలిపారు.

యండమూరి రచించిన 'రుద్రవీణ' నాటికలో ఒక దృశ్యం

బస్సులుకాల్చకండి బాబూ!

విజయవాడ, ఫిబ్రవరి 13: (నవపాత్ర): ఒకే రోజు ఒకేరోడ్డులో సందేశాత్మకమైన రెండు వీధినాటికలు ప్రదర్శించబడ్డాయి. ఒకటి ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. పామ్నూరువారి 'పాక్కు' కథగా, రెండోవది. డా. రాజారావు మెమోరియల్ ఆర్ట్ అకాడమీ సమర్పించిన రుద్రవీణ.

జీవితాంతం పాలాలు చెప్పి, ఉద్యోగ విరమణ చేసిన బడివంతులు తనకు రావలసిన పెన్షన్ డబ్బులుకోసం ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి చివరకు తను బ్రతికుండగానే బ్రతికున్నట్లు సర్టిఫికేట్ కావాలనే దుస్థితిలో అమరణ దీక్షాపరిక్ష చేసి అశువులుబాసిన ఒక ఉపాధ్యాయుడి ఇతివృత్తం శ్రీ యండమూరి రచించిన 'రుద్రవీణ'

ఈ నాటికను శ్రీ బి. బాబూరావు దర్శకత్వం వహించగా, శ్రీ మైత్రేయ, శ్రీ యండమూరి రచనమ వీధినాటికగా రూపొందించారు. ఇందులో శ్రీ కె.ఎస్. కుమార్, శ్రీ డి. పుల్లారావు, శ్రీ బి. బాబూరావు, శ్రీ డి. జార్జ్ నటించారు. రోటరీక్లబ్ నెలవారి సమావేశం సందర్భంగా ఈ ప్రదర్శన జరిగింది.

అర్థంపర్థం లేని ప్రతి చిన్న విషయానికీ ఆందోళన సాగిస్తూ, అన్నెం పున్నెం ఎరుగని ఆర్టీసీ బస్సులను తగలబెట్టే స్వార్థపరుల కార్యకలాపాలను ఎత్తి చూపుతూ ఆర్టీసీ ప్రజలందరిదని, దాన్ని నాశనం చేయడంవల్ల నష్టపోయేది ప్రజలేనని సందేశమిచ్చిన నాటిక 'పాక్కు'.

శ్రీ సరిపల్లా రావు, రచన, దర్శకత్వం వహించిన పాక్కు వీధినాటికలో, శ్రీ ఎ. రామారావు, శ్రీ ఎం.ఎ.ఎన్. శాస్త్రి, శ్రీ ఎస్.ఎ.పాష్. కుమార్, శ్రీ పై.బి. సందం నటించారు.

ఈ నాటికను రాష్ట్రంలోని 186 ఆర్టీసీ డిపోలలో ప్రదర్శించాలని తమ ఆశయమని. అందుకు ఆర్టీసీ అధికార్లు సహకరించి, ఇందులో పాల్గొనే కళాకారులకు అందరికీ ఒకే రోజు సెలవునివ్వే సౌకర్యాన్ని కల్పించాలని 'పాక్కు' నాటిక రచయిత శ్రీ నరసింహారావు కోరారు.

'పాక్కు' నాటికను సోమవారం బస్‌స్టాండ్, ఆంధ్రపత్రిక, లెంబర్కిల్ కేంద్రాల్లో ప్రదర్శించారు.



బి. వరశింహారావు రచించిన 'పాక్కు'నాటికలో ఒక దృశ్యం

మడకశిర మండలంలో భూమిశిస్తు వసూలు

మడకశిర, ఫిబ్రవరి 13:

మడకశిర మండలంలోని అన్ని గ్రామాల్లోనూ భూమిశిస్తు వసూళ్ళ కార్యక్రమాన్ని - చేపట్టవలసినదిగా జిల్లా కలెక్టర్ శ్రీ సత్యనారాయణ అదేశాలు జారీ చేశారు. అధికార్లు, సిబ్బంది సాయంతో గ్రామాల్లో శిస్తు వసూళ్ళు ప్రారంభించారు. గత ప్రభుత్వం రద్దు చేసిన శిస్తుని ఒకేసారి కట్టటం ప్రస్తుత పరిస్థితిల్లో ఇబ్బందికరమని రైతాంగం పేర్కొంటున్నారు. అనావృష్టితో పంటలు పండక అసలే తిండి బాధపడుతుంటే శిస్తులు ఎక్కడ నించి తెచ్చికట్టగలమని ప్రశ్నిస్తున్నారు. శిస్తుత్తి వాయిదా వేయవల్సినదిగా రైతాంగం కోరుతున్నారు.

దిలావర్‌పూర్ మండలకేంద్రాన్ని నర్సాపూర్‌కిమార్చాలి!

నిర్మల్, ఫిబ్రవరి 13:

అదిలాబాద్ జిల్లా దిలావర్‌పూర్ మండల కేంద్రంలో సరియైన వసతులులేవనీ, అన్ని వసతులూ వున్న నర్సాపూర్(జి)ని మండల కేంద్రంగా మార్చాలనీ నర్సాపూర్(జి) సర్పంచ్ శ్రీ టి.గంగారెడ్డి ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డికి ఒక వినతిపత్రం సమర్పించినట్లు పేర్కొన్నారు.

దిలావర్‌పూర్ కేంద్రానికి కనీసం బస్ సౌకర్యంలేదనీ, నర్సాపూర్(జి) గ్రామానికి బస్ సౌకర్యంతోపాటు పోలీస్‌స్టేషన్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, స్టేట్ బ్యాంకు, కుటుంబ నియంత్రణ కేంద్రం తదితర వసతులున్నాయనీ, కనుక నర్సాపూర్(జి)ని మండల కేంద్రంగా మార్చవలసినదని సర్పంచ్ శ్రీ గంగారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గ్రామీణక్రీడలకు ప్రభుత్వప్రోత్సాహం

ఆలేరు, ఫిబ్రవరి 13:

నగర ప్రాంతాలకే ప్రాధాన్యం ఇవ్వకుండా గ్రామాలలో కూడా క్రీడోత్సవాలు నిర్వహించినప్పుడే గ్రామీణ యువతలో సమైక్యతా భావం, సహృదయతా పెంపొందుతాయనీ, కేంద్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అత్యధిక ప్రోత్సాహం ఇస్తోందని రామన్నపేట ఎం.ఎల్.ఎ శ్రీ గుర్రం యాదగిరిరెడ్డి ఇటీవల గుండాలలో జరిగిన అవుల పూర్ణచందర్ స్మారక క్రీడోత్సవాల్ని ప్రారంభిస్తూ అన్నారు. ఈ సభకు గుండాల మండలాధ్యక్షురాలు శ్రీమతి రావుల పారితాదేవి అధ్యక్షత వహించారు.

ఆలేరులో క్రీడోత్సవాలు

ఆలేరు, ఫిబ్రవరి 13:

నల్గొండ జిల్లా ఆలేరు పట్టణంలో ఫిబ్రవరి 24, 25, 26 తేదీల్లో క్రీడలపోటీలు జరుగుతాయి. నల్గొండ, వరంగల్ జిల్లాల ప్రజలు ఈ పోటీలలో పాల్గొనవచ్చు. కబడ్డీకి 35 రూపాయలు, వాలీబాల్‌కు 30 రూపాయలు, షటిల్ బాడ్మింటన్ సింగిల్స్‌కు 15 రూపాయలు, డబుల్స్‌కు 25 రూపాయలుగా నిర్ణయించారు. ఎంట్రీ ఫీజు ఫిబ్రవరి 20వ తేదీలోపు చెల్లించాలి. కావలసిన వివరాలకు ఎం.నర్సయ్య, జి.ప్ర.వ.ఉన్నత పాఠశాల, ఆలేరు - 508 101కు సంప్రదించవచ్చు.

ఉద్యోగాలభర్తీకి ఉత్తర్వులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13:

రాష్ట్రంలోని మండల, జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర పంచాయతీ రాజ్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శ్రీ పి. సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆయన సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ మేరకు ప్రభుత్వం జిల్లా అభివృద్ధి అధికారులను ఆదేశిస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేసిందని ఆయన తెలిపారు. ఈ ఉత్తర్వు ద్వారా గత ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాలపై విధించిన ఆంక్షలు రద్దుకావడంతోపాటు తక్షణమే ఉపాధ్యాయుల నియామకాలు జరుగుతాయని ఆయన స్పష్టం చేశారు.

ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని శ్రీ పి. సుధాకర్ రెడ్డి జెడ్.పి.పి. చైర్మన్లను కోరారు.

'కృష్ణ'తరలింపు లాభదాయకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13:

జంటనగరాలకు మంచినీటి పరిష్కారానికి కృష్ణానదీ జలాలను తరలించడం సాంకేతికంగా సాధ్యమైన పని ఆర్థికంగా లాభదాయకమైనదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు అభిప్రాయపడ్డారు.

బి.జె.పి నగరశాఖా అధ్యక్షుడు శ్రీ బద్దం బాల్‌రెడ్డి, అసెంబ్లీలో బి.జె.పి నాయకుడు శ్రీ పి.పెద్.విద్యాసాగరరావు, మాజీ ఎమ్మెల్యేలు శ్రీ ఎ.నరేంద్ర, శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి ప్రభృతులు నిపుణుల కమిటీకి సూచించారు.

జంటనగరాలకు మంచినీరును కృష్ణా నదీనుంచి తరలించాలా, గోదావరినదీ జలాలనుంచి తరలించాలనే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీకి బి.జె.పి నాయకులు కొన్ని సూచనలు చేశారు.

పులిచింతల రజర్వాయర్‌ను నియమించడం, నాగార్జునసాగర్ ఎడమకాలువ ద్వారా దుమ్ముగూడెం, కంతలపల్లి ఆనకట్ట ద్వారా నాగార్జునసాగర్ రిజర్వాయర్‌నుంచి మంచినీటిని జంటనగరాలకు తరలించవచ్చునని వారు అభిప్రాయపడ్డారు.

గోదావరి నదీ నుంచి కృష్ణాతీర ప్రాంతం ద్వారా నదీ జలాలను తరలించే ప్రతిపాదనకు 200 కోట్ల రూపాయల వ్యయం అవుతుందని నిపుణుల కమిటీ అంచనాలు వాస్తవంగాలేవని దీనికి 638 కోట్ల రూపాయలనుంచి 1121 కోట్ల రూపాయలు గోదావరినదికి కుంతలపల్లి వద్ద ఆయకట్ట నిర్మాణంకట్టడం ద్వారా వ్యయం అవుతుందని, ఇచ్చంపల్లి వద్ద గోదావరి నదికి ఆయకట్ట కట్టి నదీ జలాలను తరలించడంవల్ల 1421 కోట్ల రూపాయలవరకు వ్యయం అవుతుందని బి.జె.పి నాయకులు అన్నారు.

విద్యుత్ కొరతనెదుర్కోవలేం కేంద్రసహాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 13:

ఇక్కడికి సమీపంలోని గుమ్మడిదల గ్రామ సమీపంలో సుశీల్ కెమికల్స్ ఇండస్ట్రీ వారి డ్రైఐస్, కార్బన్ డయాక్సైడ్ యూనిట్‌ను రాష్ట్ర ఆర్థిక, విద్యుత్‌శాఖ మంత్రి శ్రీ రోశయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఒక వ్యక్తి విలాసాలకు వాడేవారని, ఇప్పుడు అది నిత్యావసరమైందనీ అన్నారు. రాష్ట్రంలో పరిస్థితి సరిచేస్తామని చెప్పడానికి ధైర్యం చాలట్లేదనీ, 1993-94 కల్లా రాష్ట్రం తీవ్ర దర్భర పరిస్థితిని ఎదుర్కొంటుందని ప్లానింగ్ కమీషన్ వారు చెప్పారని, అయితే తాము ఎంతైనా శ్రమించి ఆ పరిస్థితి రానివ్వమనీ, అవసరమైతే ఇందుకు కేంద్ర సహాయం తీసుకుంటామనీ ఆయన అన్నారు. రాష్ట్రంలో కృష్ణా, గోదావరి డెల్టాలో గ్యాస్ విక్షేపాలు లభించాయనీ, దాంతో థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే ఆలోచన ఉన్నట్లు ఆయన వివరించారు. ఇందుకు ఎంత లేదన్నా 18 నుండి 20 నెలలు పడుతుందని ఆయన అన్నారు. పారిశ్రామిక, వ్యవసాయ రంగాలకు విద్యుత్ సరఫరా ఎంతెంత చేయాలో ఇంకా నిర్ణయించలేదని కేంద్రమంత్రులు తెలిపినట్లు ఆయన అన్నారు. రాష్ట్రానికి ఎంత లేదన్నా 2600 మెగావాట్ల విద్యుత్ అవసరమనీ, రామగుండం, విజయవాడలలో నాలుగు యూనిట్లు చెడిపోయిన కారణంగా పరిశ్రమలకు విద్యుత్ సరఫరాను తగ్గించాలని తాము నిర్ణయించామనీ, అయితే వ్యవసాయ రంగానికి ఈ కోత ఉండదనీ ఆయన అన్నారు. గత ప్రభుత్వం విద్యుత్, నీటి పారుదుల శాఖలను నిర్లక్ష్యం చేసిన కారణంగా ప్రస్తుతం ఇలాంటి పరిస్థితి ఎదురైందని ఆయన ఆరోపించారు. తరువాత సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీమతి గీతారెడ్డి మాట్లాడుతూ రసాయనిక కర్మాగారాల వల్ల వాతావరణ కాలుష్యం ఆధికరుచుతుందని, దాన్ని నివారించడానికి ఆధునిక పద్ధతులు అవలంభించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట పార్లమెంటు సభ్యుడు శ్రీ నంది ఎల్లయ్య, నరసాపూర్ శాసన సభ్యుడు శ్రీ సి. విఠల్ రెడ్డి హాజరైనారు. ఈ డ్రైఐస్ ఉత్పత్తి చేసే కర్మాగారం రాష్ట్రంలోనే మొదటిదని సుశీల్ కెమికల్స్ ఇండస్ట్రీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సి. మానిక్ రెడ్డి పేర్కొన్నారు.

కరెంట్ కోతకు విద్యార్థులనిరసన

ఆలేరు, ఫిబ్రవరి 13:

మార్కి సెలలో ఎస్.ఎస్.సి, ఇంటర్మీడియట్, వివిధ యూనివర్సిటీల విద్యార్థులకు డిగ్రీ పరీక్షలు ఉన్నందువలన కరెంట్‌కోత విధించరాదని విద్యార్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కరెంటుకోతవలన తమ చదువులకు అంతరాయం కలుగుతుందని. విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

సైన్యానికిబెదిరి లైబేరియన్లవలస

వాషింగ్టన్, ఫిబ్రవరి 13:

లక్షకుపైగా లైబేరియావాసులు సైనిక చర్యలను తప్పించుకునేందుకు ఇతర దేశాలకు వలస వెళ్లుతున్నారు. లిబియా మద్దతుతో తిరుగుబాటుకు ప్రచారం చేస్తున్న సైన్యం బారి నుండి తప్పించుకునేందుకు పశ్చిమాఫ్రికాకు చెందిన ఈ దేశం నుండి దాదాపు ఇప్పటి 40 వేల మంది పరిరోకోస్ట్, గినియా దేశాలకు వలస వెళ్లినట్లు అధికారి ఒకరు చెప్పారు. సైనిక చర్యలు ఆందోళనకరంగా ఉన్నాయని, విదేశ వ్యవహారాలలో సహకరించే అమెరికా కార్యాలయం డైరెక్టర్ ఆండ్రూస్ నాట్సోమోన్ చెప్పారు. ప్రజలలో తిరుగుబాటుకు సైన్యమే ప్రధాన కారణమని ఆయన చెప్పారు. మానవహక్కులకు సైన్యం ఆటంకం కలిగిస్తున్నదని ఆయన చెప్పారు.

అయితే పుకార్లవల్లే ప్రజలు వలస వెళుతున్నారు కాని వాస్తవానికి అంత భయపడాల్సిన పరిస్థితి లేదని మరొక అధికారి చెప్పారు. పేరు చెల్లడించడానికి ఆయన అంగీకరించలేదు. ప్రభుత్వ దళాల చర్యలు అదుపుచేసేందుకు అమెరికా సైనికాధికారులు జనవరిలో రంగంలోనికి దిగినట్లు విదేశాంగశాఖ తెలిపింది.

ఇక్కటిన్నర శతాబ్దాల క్రితం స్వేచ్ఛపొందిన అమెరికా బానిసలు లైబేరియాను స్థాపించుకున్నారు. 20 లక్షల జనాభా దేశంలో ఉంది.

అమెరికా, లైబీరియాల మధ్య బాలా కాలం నుండి మంచి సంబంధాలు ఉన్నాయి. అయితే తమ హక్కులకు ఆటంకం కలిగిస్తున్నారని, అధ్యక్షుడు సామ్యూల్ కెడో ప్రభుత్వం విమర్శించడంతో గత దశాబ్దమునుండి రెండుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి.

కొత్తపద్ధతిలో చమురు

దుబాయ్, ఫిబ్రవరి 13:

నార్వీజియన్ కంపెనీ చమురును వెలికితీయడంలో ఒక క్రొత్త పద్ధతిని కనుకొన్నది. ఈ పద్ధతివల్ల సంవత్సరానికి కొన్ని మిలియన్ల డాలర్లు అదా అవుతాయి.

అనేక సంస్థలు చాలాకాలంగా ఈ క్రొత్తపద్ధతిని వలంబించడానికి ఎంతో కృషి చేసాయి. కాని ఇప్పుడు నార్వేలోని నార్స్క్‌హైడ్రో అత్తే పెద్ద పారిశ్రామిక సంస్థ ఉత్తర సముద్రంలోని ఒక చమురు బావినుండి ఈ నూతన పద్ధతిని అవలంచిండం ద్వారా చమురును పైకి తీసింది. ఈ సంస్థ గతనెలలో 2800 టన్నుల ఆయిల్‌ను అక్కడ నుండి తీయగలిగింది.

ఇంతవరకూ నిరుపయోగంగా ఉన్న భూభాగాన్ని ఈ నూతన ప్రక్రియద్వారా వాణిజ్యపరంగా మార్చవచ్చని ఆ సంస్థ అభిప్రాయపడుతోంది.

కమ్యూనికేషన్ల మంత్రిత్వశాఖ

డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్స్

వసతికావలెను

విశాఖపట్నంలో సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్ వారి కార్యాలయం వుండడానికి గుత్తపద్ధతిమీద వసతిని యివ్వగోరే వ్యక్తులనుండి సీలువేసిన కొటేషన్లు కోరబడుచున్నవి. నీరు సీపేజ్ వగైరావంటి అన్నిసౌకర్యాలతో సుమారు 2,500 చ. అడుగుల స్థలం కావలెను. విశాఖపట్నం మునిసిపల్ పరిధులలో ఆ వసతి వుండవలెను. గుత్తకు సంబంధించిన నిబంధనలను సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్, విశాఖపట్నం డివిజన్, విశాఖపట్నం - 530 001 కార్యాలయంనుండి ఏ పనిరోజునైనా పొందవచ్చును. నెలకు అద్దెసొమ్మును అక్షరాలలోనూ మరియు అంకెలలోనూ తెలుపుతూ సీలువేసిన కొటేషన్లను సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్, విశాఖపట్నం డివిజన్, విశాఖపట్నం - 530 001 వారికి 28-2-1990నాడు ఉ. 11 గంటలకు లేదా అంతకుముందుగా చేరునట్లు పంపవలెను. అది అదేరోజు మ. 3 గంటలకు తెరువబడును.

(బి.వి. కామేశ్వరరావు)
సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్,
విశాఖపట్నం డివిజన్,
విశాఖపట్నం - 530 001

davp 710(348)89

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

హైదరాబాద్‌లోని DCDA (R&D) నకు ఆఫీసు వసతి ఏర్పాటు చేయుటకై తగిన తరగతికి చెందిన ఆమోదిత కాంట్రాక్టర్ల నుండి దరఖాస్తులు 27-2-90 నాటివరకు చీఫ్ ఇంజనీర్(పి) ఆర్.ఓ.డి, పిక్కెట్, సికింద్రాబాద్-3 చే కోరబడుచున్నవి. అంచనాఖరీదు రూ. 24.72 లక్షలు దరావత్తు సొమ్ము రూ. 30,500/- వివరాలకై 31-1-90 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

davp 683(2003)89

భారతప్రభుత్వం

డిపార్ట్‌మెంట్ ఆఫ్‌పోస్ట్స్

సూపరింటెండెంట్,
పోస్టల్ స్టోర్స్‌డిపోకార్యాలయం,
హైదరాబాద్-500002

ఫైల్ కవర్లు (S-97) ముద్రించి సరఫరా చేయుట.

20,000 ఫైల్ కవర్లను (S-97) క్లాత్ లైనింగ్‌తో ముద్రించి పోస్టల్ స్టోర్స్‌డిపో, హైదరాబాద్-500002 నకు సప్లయి చేయుటకై సీలువేసిన టెండర్లు రిజిస్టర్‌పోస్ట్ ద్వారా 20-2-1990 నాడు మ. 3 గంటలకు లేదా అంతకు ముందుగా కోరబడుచున్నవి.

స్పెసిఫికేషన్లు, నిబంధనలు మరియు యితర వివరాలకు దరఖాస్తు పెట్టుకొని సూపరింటెండెంట్, పోస్టల్ స్టోర్స్‌డిపో, హైదరాబాద్-500002 కార్యాలయం నుండి ఉచితంగాగాని స్వయంగాగాని లేదా, పోస్టు ద్వారాగాని పొందవచ్చును.

davp 710(331)89

రక్షణమంత్రిత్వశాఖ

డిఫెన్స్ మెటలర్జికల్ రిసర్చ్ లేబోరేటరీ,ఒ.కాంచన్‌బాగ్
హైదరాబాద్-500258(ఎ.పి)

ఈ క్రింది వాటిని సరఫరాచేయుటకై డిజిఎస్ మరియు డి తో రిజిస్టరైన సరఫరాదార్లగా ఉండిగాని, లేదా లఘుపరిశ్రమగా రిజిస్టరైన సంస్థల నుండి సీలువేసిన టెండర్లు డైరెక్టర్, డిఫెన్స్ మెటలర్జికల్ రిసర్చ్ లేబోరేటరీ, పి.వో కాంచన్‌బాగ్, హైదరాబాద్-500258చే కోరబడుచున్నవి. (i) 50 KVA డీసెల్ జనరేటర్ సెట్-1 నం. అంచనాఖరీదు రూ. 2.5 లక్షలు. (ii) డిజిటల్ స్టోరేజ్ ఆసిల్లోస్కోప్-1 నం. అంచనాఖరీదు రూ. 1.25 లక్షలు. (iii) ఎయిర్ కంప్రెసర్-1 నం. అంచనాఖరీదు రూ.1.40 లక్షలు. (iv) AISI 304 SS. rods (వివిధ సైజులలో) అరచనాఖరీదు రూ. 1.00 లక్ష. సంస్థలు టెండరు ఫారముల కోసం దరఖాస్తు చేసే సమయంలో తాము డిజిఎస్ మరియు డిజిటిడితో సమోదైనవట్లుగాని లేదా లఘుపరిశ్రమగా సమోదైనట్లుగాని నంబరు తెలుపవలెను. ఈ వివరాలు లేకుండా దరఖాస్తు పరిశీలింపబడదు. పైన గల 1 నుండి 4 అంశాలకు ఒక్కొక్కదానికి రూ.20/-లకు డైరెక్టర్, డి.ఎం.ఆర్.ఎల్. హైదరాబాద్ పేర్న డి.ఒ ద్వారా చెల్లించి నిర్ణీత టెండరు ఫారములు మరియు ప్రత్యేక నిబంధనలను డైరెక్టర్, డిఫెన్స్ మెటలర్జికల్ రిసర్చ్ లేబోరేటరీ పి.ఒ. కాంచన్‌బాగ్, హైదరాబాద్-258 (ఎ.పి)వారి కార్యాలయం నుండి లేదా అంతకుముందుగా పొందవచ్చును. టెండరు దాఖలుపర్చవలసిన ఆఖరుతేది 7-3-90 . ఏ కారణం తెలుపకుండా తక్కువ లేదా యితర ఏదైన టెండరును పూర్తిగా లేదా పాక్షికంగా అంగీకరించుటకు లేదా వదలిపెట్టుటకు అధికారం రిజర్వు చేసికోబడింది.

davp 686(429)89

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

నం.7/GNT-MCLA/1990. తేది: 2-2-1990

క్రింది పనికి ఫినియర్ డివిజనల్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్, దక్షిణమధ్యరైల్వే, విజయవాడవారిచే సీలువేసిన టెండర్లు 19-3-1990 నాడు మ. 3.00 గం.ల వరకు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	టెండరు నెంబరు	పని పేరు	అంచనా విలువ రూ.	జమచేయవలసిన ధరావత్తు సొమ్ము రూ.
1.	GMC/7/90	Conversion of track from MGtoBG between Guntur-Macherla-Leading, loading and unloading and stacking of P.way materials such as Rails, wooden sleepers and P.way fittings,cement from/to Railway wagons/trucks at stations between KrishnaCanal (III K.B. site) and Sattenapalli. (ITEM ONE ONLY)	1,59,200/-	4,000/-

ఈ క్రింది విధంగా నగదు రసీదును దాఖలుపర్చి సీనియర్ డివిజనల్ ఇంజనీరు, కన్‌స్ట్రక్షన్, కృష్ణా బ్రిడ్జి ద.మ.రైల్వే. విజయవాడ కార్యాలయం నుండి పొందిన నిర్ణీత పారములందే టెండర్లుదాఖలు పర్చవలెను.

1) స్వయంగా: రు.30/- +రు.2/-(యస్.టి. మరియు సర్‌ఛార్జిలు)=రు.32/-

2) పోస్టుద్వారా: రు.30/- +రు.2/- (యస్.టి. మరియు సర్‌ఛార్జిలు) రు.+ 10/- (పోస్టేజి) రు.=42/-

పైన చెప్పిన మొత్తమును సీఫ్ క్యాషియర్, ద.మ.రైల్వే, సికింద్రాబాద్ వారికి లేదా డివిజనల్ క్యాషియర్(పే) ద.మ.రైల్వే, విజయవాడ /గుంతకల్లు లేదా హుబ్లి వారికి లేదా దక్షిణ మధ్య రైల్వేపై గల ఏదేని స్టేషన్‌మాస్టరుకుగాని చెల్లించి ఆ మీదట పొందిన రసీదును టెండరుఫారములు జారీ చేయవలసిందిగా కోరుతూ సంపు దరఖాస్తునకు జతపర్చి పంపవలెను.సీనియర్ డివిజనల్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్‌వారి కార్యాలయములో సరాసరి చెల్లింపులు అంగీకరించబడవు. టెండరు ఫారముల బదిలీ చేయబడవు. టెండరు ఫారములు ఖరీదు తిరిగి యివ్వబడదు.

గమనిక:

1పనుల కాంట్రాక్టులకు సంబంధించి దక్షిణ మధ్య రైల్వే వద్ద రూ. 25,000/- లేదా రూ. వో 10,000ఎ- ఒకే మొత్తం క్రింద శాశ్వత దరావత్తు సొమ్ము గల్గివున్న టెండరుదారు/కాంట్రాక్టరు టెండరు ఆమోదించు నిమిత్తం ఈ విషయానికి సంబంధించిన వివరాలు అందజేయవలెను.

2టెండరుదారుడు /కాంట్రాక్టరు తన టెండరుతోపాటు తమ ఆర్థిక స్తోమత, టెండరువేసిన పనికి సమానమైన పనులు నిర్వహించడంలో తమకుగల అనుభవం యొక్క వివరాలను మరియు సాల్వెన్సీ అందజేయవలెను. లేని పక్షంలో తరువాత తెలియజేయకుండా తమ టెండర్లు తిరస్కరించబడును.టెండరుతోపాటు లేదా తరువాత గాని పిలైనంతతొందరలో ఇటీవలి ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్ పొందుపరచవలసి వుండును.

టెండరు ఫారములు జారీచేయుటకు ఆఖరు తేది:

పోస్టు ద్వారా : 12-3-1990
స్వయంగా : 15-3-1990 5 సా.గం. వరకు

ధరావత్తు సొమ్ము(డివిజనల్ క్యాషియర్ పే/విజయవాడ వారికి) డిపాజిట్ చెల్లింపుకు ఆఖరు తేది: 16-3-1990 మ.2-00 గం. టెండర్లు దాఖలుపర్చుటకు ఆఖరు తేది: 19-3-1990 మ. 3 గం.లకు టెండర్లు తెరచు తేది మరియు సమయం: 19-3-1990 మ.3-30 గం.

గమనిక:

ఆలస్యంగా/ఆలస్యం చేయబడిన, పోస్టల్ ఆలస్యంవలన చేరిన టెండర్లు పూర్తిగా తిరస్కరించబడును.

19-3-90 ఒక వేళ సెలవుదినంగా ప్రకటించిన పక్షంలో టెండర్లు మరునటి పనిరోజున తెరువబడును.

సీనియర్ డివిజనల్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్స్,
ద.మ.రైల్వే విజయవాడ.

PUB 730/89-90

మునిసిపల్ కౌన్సిల్ :నల్గొండ

నం.2488/E/89-90/CBI తేది: 5-2-1990

టెండరు ప్రకటన

ఈ దిగువ తెలిపిన పనులకుగాను రిజిస్టరు కాంట్రాక్టర్లనుండి

"న్యాయపోరాటం" ప్రారంభోత్సవంలో

నవదర్శకుడి "న్యాయపోరాటం"

'ప్రజాతీర్పు' వంటి ప్రజా చిత్రాన్ని ...ంచి మంచి నిర్మాతగా పేరు తెచ్చు...యున నిర్మాత భాస్కరరాజా ...ర దర్శకుడవుతున్నారు. ఆయన ...త్రంపై శ్రీ వాసూ ప్రొడక్షన్స్ ...న్న తాజా చిత్రం "న్యాయపో...." అయన్ను దర్శకుడ్ని చేస్తోంది. ...ఈ తాజా చిత్రం 5వ తేదీ ...ం 9 గంటలకు ఏ.ఆర్.ఎన్. ...లో కన్నుల పండుగగా ప్రారం...ంది

...ప్రీం చిరంజీవి సోదరుడు దుర్గ ...ఈ చిత్రం ద్వారా హీరోగా పరిచ...తున్నారు. ఆ నవనాయకుడు, ...ర్ నాయకుడు చంద్రమోహన్‌తో ముహూర్తం షాట్ తీశారు. ...హూర్తం షాట్‌కి ఈ చిత్ర నాయి...విజయరేఖ కెమెరా స్విచ్ ఆన్ చేయగా, వైష్ణవి తొలి క్లాప్ ఇచ్చారు.

ఈ చిత్రం మాటింగ్ మొత్తం క్లయిమాక్స్ తప్ప మద్రాసు పరిసరాల్లోనే దాదాపు ఒకే షెడ్యూల్‌లో పూర్తవు...తుందని దర్శకులు నాయుడు బండారు చెప్పారు. క్లయిమాక్స్ తిరుపతిలో చిత్రీకరింపబడుతుంది.

దుర్గబాబు, విజయరేఖ, చంద్రమోహన్, వైష్ణవి, ఈ చిత్రంలో హీరో హీరోయిన్స్ కాగా మిగిలిన తారలను చంద్రమోహన్, ఆరోజు విలేకరులకు పరిచయం చేసి వారిని ఆశీర్వదించారు.

ఈ చిత్రంలో మిగిలిన పాత్రలను చిన్న, అలేఖ్య, షావుకారు జానకి, హేమసుందర్, జి.వి.జి., మిరాయి చిట్టి, ఏమూరి, టెలిఫోన్ సత్యనారాయణలతో పాటు గత రెండు సంవత్సరాల్లో నాటక రంగంలో అనేక అవార్డులు అందుకున్న నాయుడు గోపి, వేముల మోహనరావు రెండు ప్రముఖ పాత్రలు నటిస్తున్నారు.

ఈ చిత్రం ద్వారా అడయార్ ఫిలిం ఇనిస్టిట్యూట్‌కి చెందిన బాబూ గణేష్ సంగీత దర్శకత్వం వహించడమే కాకుండా ఒక మంచి పాత్రను నటిస్తున్నారు. ఈ యువకుడే "ప్రజాతీర్పు" చిత్రాన్ని తమిళంలోకి అనువదించారు ఈ చిత్రాన్ని కూడా అనువదిస్తారు.

మిగిలిన సాంకేతికులు ఎస్.కె. ప్రదర్స్ సుధాకరరెడ్డి, సత్యం, రంగారావు, కృష్ణ, చంద్రశేఖర్, వెంకట్, మోహన్, శ్రీను, రెడ్డి శ్రీనివాస, సురేష్. నవనిర్మాతలు: టి.పి. దాసు, శ్రీ రంగనాథ్. నిర్మాత: భాస్కరరాజా, దర్శకత్వం: నాయుడు బండారు.

రాజేంద్రప్రసాద్, రవిరాజాల క్రేజీ చిత్రం

రాజేంద్రప్రసాద్, రవిరాజా

1989లో 12 చిత్రాల్లో నటించిన ఎవర్‌గ్రీనింగ్ హీరో రాజేంద్రప్రసాద్, అతిక్కువ కాలంలోనే తన ఖ్యాతి ఉత్తరాదికి కూడా పంచనున్న క్రియేటివ్, కమ్మర్షియల్ దర్శకులు పినిశెట్టి రవిరాజా ఈ ఇద్దరూ కల్సిన సెన్సేషనల్ చిత్రం "ముత్యమంత ముద్దు". ఈ ఇద్దరూ కల్సి ఒక సరికొత్త చిత్రాన్ని చేస్తున్నారు.

ఆ చిత్రాన్ని శ్రీ చైతన్య ఆర్ట్ ప్రొడక్షన్స్ అనే నూతన చిత్ర నిర్మాణ సంస్థ నిర్మిస్తోంది.

త్వరలోనే నిర్మాణం జరుపుకోనున్న ఈ చిత్రం మిగిలిన వివరాలు త్వరలోనే అందుతాయి.

- కె. ఉమామహేశ్వరరావు

సినిమా

...ఈ పోరాటం ఆగిపోదు

...మాసాచూసెట్స్, ఫిబ్రవరి 13: ...తి విషక్షపై నల్లజాతి పోరాటం ...తో ఆగిపోలేదు. ఇది స్వల్ప...ం మాత్రమే" అని మండేలా విడు...ప్రతిస్పందిస్తూ అతని కుమార్తె ...వే మండేలా అమూవా వ్యాఖ్యా...ది

...డేలా ఆదివారంనాడు జైలు ...ల నుంచి బయటకు నడవగానే ...వా ఇంటిలో హార్దధ్వనాలు ప్రతి...రాయి. ఎతను హాయిగా జైలు ...బయటకు నడవటం చూడ...తనకు ఎంతో ఆనందం కలిగిం...మువా అంది. ఆ క్షణంలో ...రేకెత్తిన ఆనందోత్సాహ స్పందన ...లతో పాటు గత రెండు సంవత్సరాల్లో నాటక రంగంలో అనేక అవార్డులు అందుకున్న నాయుడు గోపి, వేముల మోహనరావు రెండు ప్రముఖ పాత్రలు నటిస్తున్నారు.

ఈ చిత్రం ద్వారా అడయార్ ఫిలిం ఇనిస్టిట్యూట్‌కి చెందిన బాబూ గణేష్ సంగీత దర్శకత్వం వహించడమే కాకుండా ఒక మంచి పాత్రను నటిస్తున్నారు. ఈ యువకుడే "ప్రజాతీర్పు" చిత్రాన్ని తమిళంలోకి అనువదించారు ఈ చిత్రాన్ని కూడా అనువదిస్తారు.

మిగిలిన సాంకేతికులు ఎస్.కె. ప్రదర్స్ సుధాకరరెడ్డి, సత్యం, రంగారావు, కృష్ణ, చంద్రశేఖర్, వెంకట్, మోహన్, శ్రీను, రెడ్డి శ్రీనివాస, సురేష్. నవనిర్మాతలు: టి.పి. దాసు, శ్రీ రంగనాథ్. నిర్మాత: భాస్కరరాజా, దర్శకత్వం: నాయుడు బండారు.

టీచర్ పైదౌర్జన్యం

డండి, ఫిబ్రవరి 13: డండి మండలంలోని తిప్పలనేని గౌరారం గ్రామంలో విధి నిర్వహణలో వున్న శ్రీ సి.హెచ్.నారాయణాచారి అనే ఉపాధ్యాయుడిపై అదే గ్రామానికి చెందిన హామాలీ పడగోని యాదయ్య దౌర్జన్యం చేసినట్లుగా తెలుస్తోంది.

అల్లరి పిల్లలు కిటికీలోనుంచి రాళ్లు తరగతిగదిలోకి విసురుతుండగా వారించబోయిన టీచర్‌మీద ఈ దౌర్జన్యం జరిగినట్లు ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

ఈ విషయమై డండి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామనీ, విద్యాధికారులకు కూడా వినతిపత్రాలు సమర్పించామని అక్కడి టీచర్లు తెలియచేశారు.

బల్గేరియాలో ప్రత్యామ్నాయపార్టీ

సోఫియా, ఫిబ్రవరి 13: ...యా కల్లోల కమ్యూనిస్టు పార్టీ విడిపోయి సాంఘిక ప్రజాస్వామ్య ...క్యంతో ప్రత్యామ్నాయ సోష...ఏర్పాటయిందని బిటిఏ వార్తా ...లిపింది

...నిస్టు పార్టీలోని సంస్కరణాభి...ష ఆల్టర్నేటివ్ సోషలిస్ట్ అర్గ...(ఎ ఎస్.వో.) ఈ పిలుకకు ...ం మద్దతు ప్రకటించింది. పార్టీ ఏర్పడిన వెంటనే 300 మంది ఇందులో చేరారు. 80 నుండి 90 వేల మంది ఈ పార్టీలో చేరతారని భావిస్తున్నారు.

సామ్యవాదాన్ని ఒక సాంఘిక విధానంగా కాక, నాగరికతాభివృద్ధిలో విడదీయరాని పరిణామంగా పార్టీ ప్రాథమిక ప్రకటలో పేర్కొన్నారు. ఈ వ్యక్తిగత స్వేచ్ఛ, మార్కెట్‌పై ప్రభుత్వ పరిమిత నియంత్రణ కొత్తపార్టీ లక్ష్యాలలో ఉన్నాయి.

సోషలిజాన్ని వీడనంటున్న చైనా

సోవియెట్ యూనియన్, మిగతా తూర్పు యూరపులో ...తూర్పులెన్నొచ్చినా, తమ దేశం సోషలిజానికి కంచుకోటలాగా ...ఉంటుందని చైనా ప్రపంచానికి స్పష్టం చేస్తోంది. చైనా అధికార ...పత్రికొకటి ఇతర సోషలిస్ట్ దేశాల్లోని రాజకీయ సంస్కరణలను ...రించి ప్రస్తావించకుండా చైనా విధానం గురించి పేర్కొంది. ...నలు అమెరికా, పశ్చిమ దేశాలు 40ఏళ్ళ నుండి వారి సంస్కృ...ని చైనాలో ప్రవేశపెట్టాలనుకుందని అది పేర్కొంది. అయితే ...చైనా మాత్రం బూర్జువా ఉదారవాదాన్ని ఎంత మాత్రం ఆనుమ...తించదని, సోషలిస్ట్ వ్యవస్థను పటిష్టపరుస్తుందని చెప్పింది. తన ...విధానం సరైందనే విషయాన్ని చైనా పెద్ద ఎత్తున ప్రచారం ...చేస్తోంది

వార్సాపరిధిలోని దేశాలపట్ల రష్యా వైఖరిలో మార్పు

మాస్కో, ఫిబ్రవరి 13: వార్సా ఒప్పందదేశాలనుండి తమసైన్యాన్ని తగ్గించేందుకు, ఉపసంహరించుకునేందుకు రష్యా సంసిద్ధతను వ్యక్తం చేసింది.

పోలండ్ కోరితే ఆ దేశంలోని తమ సైన్యంగూర్చి చర్చిస్తామని ప్రభుత్వం ఒకప్రకటనలో తెలిపింది.

సైనిక ఉపసంహరణగూర్చి హంగరీ, చెకోస్లవేకియాలతో రష్యా చర్చలు ప్రారంభించింది. తూర్పుజర్మనీలో తమ సైన్యాన్ని తగ్గించి వేశాము. వియన్నా ఒప్పందం పూర్తయిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని ప్రకటనలో తెలిపారు.

రెండవప్రపంచయుద్ధం తరువాత ఏర్పడిన నాలుగుదేశాల అగ్రరాజ్యాలకు తూర్పు, పశ్చిమజర్మనీలో సైన్యానికి సంబంధంవున్న దృష్ట్యా, అన్నిదేశాల భద్రత దృష్ట్యా ఈ రెండు దేశాలకు సంబంధించి నిర్ణయం తీసుకోవాలని ప్రకటన తెలిపింది.

వాతావరణకాలుష్యం పెరిగిపోతోంది

ధర్మవరం, ఫిబ్రవరి 13:(నవవార్త) ధర్మవరం పట్టణంలోని సాలెవీధిలో నున్న "డయింగ్"వల్ల యీ ప్రాంతంలో వాతావరణ కాలుష్యం పెరిగిపోతూ, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, దీనివల్ల కళ్ళు మంటలు రావడం, తలనొప్పి, ఎండాకాలంలో భరించరాని వేడిమి, తదితర బాధలతో ప్రజలు అనారోగ్యులవుతున్నారని ధర్మవరం కాంగ్రెస్ నాయకుడు శ్రీ గిర్రాజు శివప్రకాష్ ఆరోపించారు.

ఈ విషయమై మున్సిపలు అధికారులకు ఫిర్యాదుచేసినా, యింతవరకు ఎలాంటి చర్య తీసుకోకపోవటంతో తాను హైకోర్టువందు 'రిట్' వేసినట్లు ఆయన చెప్పారు.

తొలిసారి దేశంలో లఘుచిత్రోత్సవం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: మన దేశంలో మొదటి సారిగా జరగబోతున్న అంతర్జాతీయ లఘుచలనచిత్రోత్సవంలో నుళ్ దే, జార్జి మెలీస్‌ల రిట్రాస్పెక్టివ్‌లు చోటుచేసుకోబోతున్నాయి.

బొంబాయి అంతర్జాతీయ లఘు, డాక్యుమెంటరీ చలనచిత్రోత్సవంలో ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎఫ్.టి.ఐ.ఐ.) విద్యార్థినీ విద్యార్థుల చిత్రాలను ప్రదర్శిస్తారు. ప్రతి విడాది మార్చి ఒకటి నుంచి ఏడవ తేదీ వరకూ నిర్వహించే ఈ ఉత్సవంలో కథా చిత్రాలను, నాన్‌ఫీచర్ చిత్రాలను కూడా ప్రదర్శిస్తారు.

లఘు చలన చిత్రాల నిర్మాత జె.ఎన్. భోనాగరి ఏడుగురు సభ్యుల అంతర్జాతీయ జ్యూరీకి అధ్యక్షత వహిస్తారు. ఈ ఉత్సవానికి ఇప్పటికే 50 చిత్రాలు పోటీకి వచ్చాయి.

మహారాష్ట్ర ప్రభుత్వం, ఎన్.ఎఫ్.డి.సి. ఇతర చనల చిత్ర సంస్థల సహకారంతో ఫిల్మ్స్ డివిజన్ ఈ చిత్రోత్సవాన్ని నిర్వహిస్తోంది.

మూడు విభాగాల్లో ఉత్తమ చిత్ర దర్శకులకు రెండు లక్షల యాభై వేల నగదును బహూకరిస్తారు.

ఉత్సవంలోని చిత్రాలను బొంబాయిలోని నేషనల్ సెంటర్ ఫర్ పర్ఫార్మింగ్ ఆర్ట్స్ (ఎన్.సి.పి.ఎ)లో ప్రదర్శిస్తారు.

నర్సిరెడ్డి విడుదలకు ఇంజనీర్ల అభ్యర్థన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13: నిజామాబాద్ జిల్లాలో ఆదివారం రాత్రి ఫీపుల్స్‌వార్ గ్రూప్ నక్సలైట్లు కిడ్నాప్‌చేసిన పంచాయితీరాజ్‌శాఖ సహాయయింజనీరు శ్రీ నర్సిరెడ్డిని వదలిపెట్టాలని తెలంగాణా సహాయయింజనీర్ల సంఘం కార్యదర్శి శ్రీ సి. అశోక్‌కుమార్ ఒకప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

విధినిర్వహణలో కిడ్నాప్ అయిన శ్రీ నర్సిరెడ్డి ప్రాణాలకు ఎలాంటి ముప్పువాటిల్లకుండా వదలాలని ఆయన తీవ్రవాదులను కోరారు.

పాలకవర్గాలు పేదరికాన్ని రూపుమాపాలి

అనంతపురం, ఫిబ్రవరి 13: కాశ్మీర్‌తో సహా, ఇంకా అనేక ప్రాంతాలలో చెలరేగుతున్న ఉద్యమాలకూ, అలజడులకూ ఆర్థిక అసమానతలు, పేదరికమే ప్రధాన కారణమని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్, ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ హరగోపాల్ వ్యాఖ్యానించారు. ఇటీవల శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని ఆడిటోరియంలో స్టడీ సర్కిల్ ఏర్పాటుచేసిన కాశ్మీర్ సమస్య సెమినార్‌లో మాట్లాడుతూ శ్రీ హరగోపాల్ పేదరికాన్ని నిర్మూలించేబదులు పాలకవర్గాలు కులాల్నీ, మతాల్నీ రెచ్చగొడుతున్నారని ఆయన అన్నారు. కాశ్మీర్ మనదేశంలో అంతర్భాగమా, కాదా, విడిపోవచ్చా, లేదా అని ఆలోచించేబదులు అక్కడ ప్రజల సమస్యల్ని పరిష్కరించాలనీ, పరిష్కరించలేని పక్షంలో ప్రజలకు విడిపోయే హక్కు వుంటుందని ఆయన పేర్కొన్నారు.

భారతదేశం వివిధ జాతుల నిలయమనీ, ఒక జాతిని మరో జాతి అణిచివేయరాదని ఆయన అన్నారు. భారతదేశ సమగ్రతను కోరేవారు, ముందు వివిధ జాతుల పేదరికాన్ని, వారి సమస్యల్ని తీర్చాలని ప్రొ.హరగోపాల్ ఉద్బోధించారు.

19 వేల కుటుంబాలకు ఆర్థిక సహాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13: హైదరాబాద్ జిల్లా షెడ్యూల్డుకులాల కార్పొరేషన్ జనవరి నెలఖారు వరకు 19 వేల కుటుంబాలకు వివిధ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందజేసినట్లు హైదరాబాద్ జిల్లా ఎస్.సి. కార్పొరేషన్ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

ప్రజాస్వామ్యం దారిలో దక్షిణాఫ్రికా

జోహాన్‌స్బర్గ్, ఫిబ్రవరి 13: దక్షిణాఫ్రికా నల్లజాతి స్వాతంత్ర్య సంగ్రామ నాయకుడు శ్రీ, నెల్సన్ మండేలా విముక్తి అనంతరం చెలరేగిన ఆనందోత్సవాల వెల్లువ ఆగిపోయినమీదట, దేశం దశాబ్దాలుగా వున్న జాతుల విభేదాలను అంతంచేసే పెద్ద సవాలుతో పాటు, నూతన దేశనిర్మాణం అనే బృహత్తర కర్తవ్య నిర్వహణా బాధ్యతను కూడా ఎదుర్కొనవలసి ఉంటుంది.

అల్పసంఖ్యాక శ్వేతజాతీయుల పాలన అంతం కానుండటంతో దేశచరిత్రలో ఒక విశిష్టమైన శకం అంతరిస్తుందని నల్లజాతి, శ్వేతజాతి నాయకులు కూడా చెబుతున్నారు. అయితే అనేక ఆందోళనలు, ముప్పుందు ఎదుర్కోగల సంఘర్షణ బెదరతో భవిష్యత్తు చాలా సంక్లిష్టంగా వుండగలదని కూడా వారు పేర్కొంటున్నారు.

ఇన్నేళ్లుగా వుంటూ వచ్చిన జాతి వెలి విధానం అనంతరం దక్షిణాఫ్రికా వారు దేశ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకొని, సమానత్వంలో సహజీవనం గడపగలగటానికి మార్గాన్ని అన్వేషించుకోవాలని, నాయకులు ప్రబోధిస్తున్నారు.

అయితే శ్వేతజాతి ప్రభుత్వం, దాన్ని వ్యతిరేకించే వర్గాలు, ఉత్తర ధ్రువం, దక్షిణ ధ్రువాల మాదిరిగా అందిక, పొందిక లేకుండా ఉన్నారు. నల్లజాతివారి అభ్యంతరాలు వివయినా తమకి ప్రత్యేక పాత్ర వుండాలని శ్వేత జాతీయులు పట్టుబడుతున్నారు.

"ఇప్పుడు ఇక వెనుకకు తగ్గే ప్రసక్తి లేదు. తిరుగులేని రీతిగా దక్షిణాఫ్రికా నూతన భవిష్యత్ పథంలో ప్రవేశపెట్టబడింది" అని పన్‌డే టైమ్స్ అనేక మంది దక్షిణ ఆఫ్రికన్‌ల అభిప్రాయాలను ప్రతిబంబిస్తూ ప్రాసిన సంపాదకీయంలో పేర్కొన్నది. శాంతి అన్వేషణ, సాధన చాలాకాలం పట్టవచ్చు. చాలా క్లిష్టతతో కూడుకున్న వ్యవహారం. అయితే ఒకటి రెండు సంవత్సరాల క్రితం ఊహించలానికే అసాధ్యం అయిన మార్పులు దేశంలో అప్పుడే జరిగిపోతున్నాయి.

మండేలాను విడుదల చేయటానికి ప్రెసిడెంట్ డీక్లర్క్ చేసిన నిర్ణయం, ప్రతిపక్ష గ్రూపులపై నిషేధాన్ని తొలగించే నిర్ణయం చాలామంది శ్వేత జాతీయులకు, నల్లజాతి వారికి కూడా అమిత ఆశ్చర్యాన్ని కలిగించాయి. దేశంలోని 28 మిలియన్ నల్లజాతివారిని రాజకీయ అధికారం నుంచి వేరుచేసే పద్ధతిని అంతంచేసే కొత్త చిర్నాటు అన్వేషణకు, ప్రభుత్వం సంకటం కట్టుకొన్నదని డీక్లర్క్ ప్రకటించారు. అయితే తాము నల్లజాతి వారి మెజారిటీ పరిపాలనను వ్యతిరేకిస్తున్నామని ఆయన అన్నారు.

భవిష్యత్ రాజ్యాంగం గురించి జరుగవలసిన సంభాషణలో ప్రభుత్వం తన వైఖరి ఎలా ఉండేదీ చెప్పటానికి విరాకరిస్తున్నది. కాని, అధికార వేషనల్ పార్టీ అధికార్లు మాత్రం దేశాన్ని విభజించి, జాతుల ఆధారంగా చిర్నటి వ్యయం ప్రతిపత్తి క్యాంటన్‌లు, శేక ప్రాంతాలు నెలకొల్పాలని పేర్కొంటున్నారు. ప్రతి క్యాంటన్ ఆంతరంగిక వ్యవహారాలలో అజమాయిషీ వహించి, తన ప్రత్యేక జాతి ప్రయోజనాలను పరిరక్షించుకోవాలని, క్యాంటన్‌లన్నీ ఫెడరేషన్ క్రింద కలిసి ఉంటాయి. ఆర్థిక సహకారం జాతీయ అంశాలను గురించి ఫెడరేషన్ వ్యవహరించుకొంటుంది. అయితే ఇటువంటి ఆలోచనలన్నీ "మారురూపంలో జాతి వెలి విధానం" అని విమర్శకులు తోసివుచ్చుతున్నారు. పూర్తి ప్రజాస్వామ్యం వినా తక్కువేదీ అంగీకరించబోమని ప్రతిన స్వీకరించి, ప్రతిపక్షాలు స్పష్టం చేశాయి. శ్రీ మండేలా నమూనా పాక్కులు, గ్రూప్ పాక్కులు విషయంలో తాము తమ విధానం మార్చుకొనజాలమని స్పష్టం చేశారు.

జాతి భేదభావ రహిత సమాజం ద్వారానే ఉమ్మడి భవిష్యత్తు తీర్చిదిద్దుకోవటం సాధ్యం అనీ, అందుకోసమే కృషిచేయాలని ఆయన స్పష్టం చేశారు. శ్వేతజాతీయుల ప్రత్యేక రాజకీయ అవకాశాలు, ప్రతిపత్తి కోరుకొనే సమాహారం ద్వారా, ఉమ్మడి భవిష్యత్ సాధన వీలుకాదని శ్రీ మండేల స్పష్టం చేశారని దక్షిణ ఆఫ్రికన్ ప్రెస్ అసోసియేషన్ తెల్పింది.

రాష్ట్ర పోలీస్ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎం. పి. శేషయ్య జాతీయ సమైక్యతా వార్షికు ఎంపికయ్యారు. అఖిలభారత సమైక్యత కాన్ఫరెన్స్ ప్రదానం చేసే ఈ అవార్డుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీ శేషయ్యను ఎంపిక చేయడంపట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు పార్టీలతో ప్రమేయం తగదు

నందిగామ, ఫిబ్రవరి 13: "వాని సత్యాన్ని దూరంగా అణచివేయడానికి విద్య నభ్యసిస్తున్న విద్యార్థులు అనేక రకాల యితర విషయాలకు బానిసలుగా మారుతున్నారని" ప్రముఖ సినీకవి శ్రీ జాలాది రాజారావు తన విచారాన్ని వెలుబుచ్చారు.

స్థానిక కాకాని వెంకటరత్నం కళాశాల సాంస్కృతికోత్సవములను శనివారంనాడు ప్రారంభిస్తూ సినీకవి జాలాది తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ " కళాశాల సాంస్కృతి కోత్సవాలను నూతన పద్ధతిలో నిర్వహిస్తున్నందులకు అభినందిస్తున్నానని, నందిగామ కాలేజీ పేరు దశదిశలా వ్యాపింపచేస్తున్నందులకు సంతోషిస్తున్నానని" విద్యార్థులను అభినందించారు.

"విద్యార్థిలోకం మురాలుగా, వర్గాలుగా, పార్టీలుగా చీలిపోవలసిన అవసరమేమిటని" శ్రీ జాలాది విద్యార్థులను ప్రశ్నించారు.

విద్యార్థులు అనే అన్నంలో ఖర్చు పెట్టే రూపాయలో, మీ తల్లిదండ్రుల స్థితిగతులను వారి త్యాగనిరతిని అంచనా వేసుకోవలసిందిగా విద్యార్థులకు శ్రీ జాలాది బోధించారు.

"అభిమాన సినీ హీరోలకు, అభిమాన స్థానన్లకు విద్యార్థులు బానిసలుకారాదని, తల్లిదండ్రుల సేవకంటే విద్యార్థులకు వేరే వెన్నిధిలేదని" శ్రీ జాలాది పలికారు.

"రాష్ట్రాంగంలో లోపముందని, ధ్వనినీ మార్చటానికి మాత్రమే విద్యార్థులు రాజకీయాలోనికి రావాలని, చట్టంలో తప్పులున్నాయని వాటిని సరిదిద్దటానికే విద్యార్థులు ఉద్యోగులు కావాలని, న్యాయంలో కుంటెడక ఉన్నదని దానిని సరిదిద్దటానికే విద్యార్థులు న్యాయాధికారులు, న్యాయవాదులు కావాలని శ్రీ జాలాది విద్యార్థులకు ఉద్బోధించారు.

"ఒక అభిమన్యుడు, ఒక బాల చంద్రుడు వంటి శక్తియుక్తులను కలిగిన విద్యార్థులు పనికిమాలిన విషయాల కొరకు ప్రాకులాడుతున్నారని, కళాశాలల విద్యార్థులు పరిపూర్ణతను సాధించాలని తన ఆశయమని" శ్రీ జాలాది తన ప్రసంగాన్ని ముగించారు.

సమావేశానికి ప్రిన్సిపాల్ శ్రీ కె. జి. తిలక్ అధ్యక్షత వహించగా, విద్యార్థి సంఘ ప్రతినిధి కుమారి జి. కరుణశ్రీ అతిథిలను వేదిక మీదికి ఆహ్వానించారు మరో విద్యార్థి సంఘ ప్రతినిధి కుమారి ఎన్. ఎల్. పి. చంద్రిక అతిథులకు పుష్పగుచ్ఛాలను అందచేశారు

సభానంతరం విద్యార్థి సంఘ ప్రతినిధి కుమారి ఎన్. హరిత వందన సమర్పణ కావించారు.

ఈ రోజు ఉదయం 11 గం చిత్రకళా ప్రదర్శనను కళాశాల కోశాధికారి శ్రీ కొంకిమళ్ల వెంకటేశ్వరరావు ప్రారంభించారు. వృక్షశాస్త్ర అధ్యాపకుడు శ్రీ టి. ఎం. ఎస్ రాయ్ ఆధ్వర్యంలో చిత్రకళా ప్రదర్శన ఏర్పాటుచేయబడింది.

టైసన్ పై పందెం గోవిందా!

లాస్‌వేగాస్, ఫిబ్రవరి 13: 'గెలుపు ఓటమిలు సహజమే' అయినప్పటికీ, అంతకు ముందు చూపిన సామర్థ్యాన్ని బట్టి ఆయా వ్యక్తులు గెలుస్తారని పందాలు కాయడం మామూలే. అలాగే టైసన్ లాంటి బాక్సర్ ఓడిపోతాడని అప్పుడే ఎవరను కుంటారు? అలా భావించే ఔదార్యదృష్ట వంతుడు టైసన్ గెలుస్తాడని 100,000 డాలర్లు పందెం కాసి పతికేల పడ్డారు.

పోటీ ప్రారంభంకాకముదు శనివారం రాత్రి వరకు 35-1తో టైసన్ ఫేవరిట్‌గా ఉన్నాడు. మిరేక్ స్పోర్ట్స్ బుక్ మేనేజర్ జన్‌కల్వర్ అయితే ఇది పోటీకాదు, కేవలం ఎగ్జిబిషన్ మాత్రమే అని ధీమాగా చెప్పాడు. పందాలు కాసే వాళ్ళు కూడా పాపం అలేగే అనుకున్నారు. అందుకే కుప్పలు కుప్పలుగా డబ్బును టైసన్‌పై పెట్టారు. పోటీ మొదలయ్యేసరికి 42-1 పందాలు సాగాయి. ఇంకా జనం టైసన్ మీద పందెం కాస్తూనే ఉన్నారని, నిజానికి టైసన్ గెలిస్తే వారికి పెద్దగా డబ్బురాకపోయినా సరదాగా పెట్టారని కల్వర్ తెలిపారు.

పోటీకి ముందే మిరేజ్ విచిత్రాలు జరగవచ్చు అనే దానికింద పందేలు కాయడానికి అప్పనించింది. దీనిపై గెలిచిన టిక్కెట్టుకు 2,000 డాలర్లే లభిస్తుంది. టైసన్ గెలుపు గ్యారంటీ కదా అని చాలామంది డబ్బు పెట్టారని, అదీగాక బ్యాంకు వడ్డీకన్నా ఎక్కువ వడ్డీ మూడు రోజుల్లో సొందవచ్చనే ఉద్దేశంతో పెట్టారని కల్వర్ తెలిపారు.

టైసన్ ఓడాడని తెలిశాక మిరేజ్ గెలిచిన వారికి డబ్బులు ఎంత ఇవ్వాలోకూడా లెక్కలు తేల్చేసింది కూడా అయితే రిఫరీ డగ్లస్ లేచేముందు కౌంట్ చేయడానికి చాలా వ్యవధి తీసుకున్నానని తెలపడం, ఫలితం తేలక పోవడం జరిగింది.

అయితే మిరేజ్ మాత్రం గెలిచిన వారికి డబ్బులు చెల్లించేసింది

సంచలనసృష్టించిన విదేశీజర్నలిస్టులు

జోహాన్‌బర్గ్, ఫిబ్రవరి 13 నల్లజాతి నాయకుడు నెల్సన్ మండేలా విడుదల ఎంత సంచలనం సృష్టించిందో, ఈ విడుదల సన్నివేశాన్ని తిలకించడానికి విదేశాల నుండి కోర్కెలుగా వచ్చిన విదేశీ జర్నలిస్టులు కూడా అంతే సంచలనం సృష్టించారు.

ఈ విదేశీ జర్నలిస్టుల గూర్చి స్థానికులు కథలు కథలుగా చెప్పుకుంటున్నారు వారు ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు నిర్వహించారని, మండేలా ఎక్స్‌క్లూసివ్ ఫోటోల కోసం విదేశీ ప్రచురణకర్తలు లక్షలాది డాలర్లు ఇస్తామన్నారనేటువంటి ఆరోపణలు స్థానికులు చేశారు

టీచర్ పై దాడి

హన్మకొండ, ఫిబ్రవరి 13: ...ఆదివారం ఉదయం 10 గంటల ప్రాంతంలో ...ఇంటి ముందు ఆడుకుంటున్న ...ఇద్దరు పిల్లలపై ఒక వ్యక్తి ...కత్తితో దాడి చేసి గాయపరిచి ...పారిపోయాడు. ఇతని పేరు ...తెలియలేదు. ఇతడు ...పిల్లలకు పరిచయస్తుడే ...అని తెలుస్తోంది. ...పిల్లలు ఆ సమయంలో ...ఇంటి ముందు ఆడుకుంటున్నారు. ...ఇతడు వచ్చి పిల్లలిద్దరి ...పొట్టలో కత్తితో పొడిచి ...పారిపోయాడు. ...పిల్లలిద్దరి పరిస్థితి ...విషమంగా ఉన్నట్లు ...తెలుస్తోంది. ...పిల్లలిద్దరి పరిస్థితి ...విషమించి ...మరణించిన

ఆకాశవీధుల్లో అంతుతెలియనిరహస్యం

బ్రస్సెల్స్, ఫిబ్రవరి 13:

బెల్జియం ఆకాశవీధుల్లో చిత్ర విచిత్రమైన వస్తువులు ప్రత్యక్షమవుతుండటంతో అన్ ఐడెంటిఫైడ్ ఆబ్జెక్ట్స్ (యు.ఎఫ్.ఒ)లపై చర్చ తారాస్థాయినం దుకుంటోంది.

కొద్ది వారాల క్రిందట నుండి పెద్ద పెద్ద ఆకృతి గల వస్తువులను ఆకాశంలో చూసినట్టు ప్రజలు చెబుతున్నారు. అయితే యు.ఎఫ్.ఒలపై అందరి వర్ణనలకు పోలిక వుండటం గమనించదగ్గ విషయం. ఇవి దాదాపు 50 మీటర్ల వెడల్పు, 7 మీటర్ల నిడివిలో ఉండి త్రికోణాకారంలో వున్నాయని చూసినవారు చెబుతున్నారు.

గత నవంబర్‌లో తూర్పు బెల్జియంలో ఒక పోలీస్ యు.ఎఫ్.ఒను గుర్తించి దాని వెంట కారులో కొద్ది దూరం వెళ్లాడుకూడా. అప్పటి నుంచి దాదాపు 600 మంది ఆకాశంలో విచిత్రాకృతులను చూశారు.

మరోసారి ఫుట్‌బాల్ పోటీ సాగుతుండగా ఒక యు.ఎఫ్.ఒ మైదానంపైకి రావటంతో ఆటకు అంతరాయం కలిగింది.

ఇలాంటి 300 వింత సంఘటనలను నిపుణులు అధ్యయనం చేసినా వీటి గురించి సమాచారం మాత్రం స్పష్టమవటంలేదు.

ఈ యు.ఎఫ్.ఒలు ఇక్కడికి దగ్గరలో ఉన్న అమెరికా వైమానిక దళాల రహస్యకార్యకలాపాలకు సంబంధించినవా? అన్న అనుమానాలను కూడా నిపుణులు పరిశీలించారు. అయితే ఈ విషయాన్ని బెల్జియం రక్షణ మంత్రి, అమెరికా వైమానిక దళ కార్యాలయం కూడా తోసిపుచ్చింది. ఇక ఈ యు.ఎఫ్.ఒల సమాచారాన్ని సేకరించేందుకు బెల్జియం వైనిక విభాగం చేసిన పరిశోధనలు కూడా ఫలించలేదు.

సముద్రయానంలో స్వేచ్ఛకావాలి

అటావా, ఫిబ్రవరి 13:

గగనమార్గాన స్వేచ్ఛగా విమానాల రాకపోకలు సాగించడానికి వీలు కల్పించే సమావేశంలో ప్రసంగిస్తూ సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ షెవర్డ్‌నడ్జె సముద్రమార్గాన స్వేచ్ఛా సంచారంపైకూడా ఒప్పందాలు కుదురాలని, అలాగే అంతరిక్ష విషయాలపైకూడా అవగాహన అవసరమని సూచించారు.

తొలిసారిగా వార్సా, నాటోరాజ్యాల విదేశాంగ మంత్రులు యీ సమావేశంలో పాల్గొన్నారు. నిరాయుధంగా వున్న విమానాలు పరస్పర భూభాగాలపై గస్తీ చర్యలు సాగించాలని నాటో, వార్సారాజ్యాలు సంకల్పించాయి. ఆధునిక సంచార బలగాలు వాడే ఆయుధాలు, నౌకాబల అంతర్భాగమని ఆయన చెప్పారు. సముద్రమార్గాన లేదా అంతరిక్షం నుంచి ఆకస్మికదాడి మరింత మేలభమని అన్నారు. అంతరిక్షంలో ప్రవేశం నిలిపివేయిస్తే గగనమార్గంనుంచి చర్యలు ఫలదాయకం కాజాలవని వివరించారు. పైపేటు కంప్యూటర్లు కూడా అంతరిక్ష ఉపగ్రహాలను యిప్పుడు ప్రయోగించేస్థితిలో వున్నాయని గుర్తించవలసిందిగా కోరారు. నౌకాబలాల శక్తి సామర్థ్యాలు, ప్రయోగాలు గురించిన సమాచారం, పరస్పరం మార్చిడి చేయడంద్వారా సముద్రమార్గాన స్వేచ్ఛా సంచారం నిలువుతుందని సూచించారు. అంతరిక్షంలో ప్రవేశం, కార్యకలాపాలను ఏదైనా డైరెక్టరేట్ లేదా నిఘాసంస్థ పర్యవేక్షించవచ్చని స్పష్టంచేశారు.

అమెరికా విదేశాంగమంత్రి శ్రీ జేమ్స్ బేకర్ క్రమం తప్పకుండా గగనం నుంచి కనిపెట్టివుంటే అది ప్రాక్పశ్చిమ దేశాల మధ్య సహకారానికి శక్తివంతమైన సాధనం కాగలదన్నారు. నూతనసమైక్య ఐరోపా గురించిన అమెరికా దృక్పథంలో అంతర్భాగం కూడాకావచ్చని చెప్పారు.

కెనాడా ప్రధానమంత్రి శ్రీ బ్రియాన్ మల్రోనీ భద్రతాసహకారం గురించి నూతనంగా అధినేతలస్థాయి సభ జరగాలని కోరారు. ఐరోపాలో ఆయుధాల తగ్గింపుపై జరిగే విమర్శా చర్చల ఫలితంగా ఒప్పందంపై ఆ సభలో సంతకాలు చేయవచ్చని అన్నారు. పశ్చిమ జర్మనీ కూడా యిటువంటి అధినేతల స్థాయి సమావేశం జరగాలన్న ప్రతిపాదనను సమర్థించింది.

చెరకురైతు చేదు బతుకు

జోగిపేట, ఫిబ్రవరి 13:(నవవార్త)

చెరకును పండించి అందరికీ తీపినిచ్చే రైతు నిత్య జీవితంలో చేదును అనుభవించాల్సి వస్తోంది. ప్రభుత్వ ఆదేశాలను ఖండసారి చక్కెర పరిశ్రమల యజమానులు పెడచెవినపెట్టడం, ప్రభుత్వరంగస్థాపన్న నిజాం చక్కెర, కార్మాగారాలు, సహకార చక్కెర కర్మాగారాలు అందుబాటులో లేనందువల్ల చెరకురైతులు పైపేటు ఖండసారి యజమానులు స్వార్థానికి బలికాక తప్పడం లేదు. చెరకురైతులకు అన్యాయం చేస్తున్న పైపేటు చక్కెర పరిశ్రమలపై చర్య తీసుకోవడంలో ప్రభుత్వాధికారులు కూడా నిర్లక్ష్యం వహిస్తుండటంవల్ల చెరకు రైతుల వేదన అరణ్యరోదనంగా మారింది. ముఖ్యమంత్రి డాక్టర్ మర్రిచెన్నారెడ్డి ప్రకటించిన చెరకు కనీసమద్దతు ధరను కూడా అమలు చేయమని ఖండసారి కర్మాగారాల యజమానులను నిలదీసేవారు లేకుండా పోయారు. ప్రభుత్వమద్దతుధరను అనుసరించి అన్ని ప్రోత్సాహాలతో కలిపి 405 రూపాయలు పొందాల్సినరైతులు ఖండసారి యజమానుల నుంచి 250, 300 మధ్యమాత్రమే పొందగలుగుతున్నారు, మంజోజిపల్లి నిజాం చక్కెర కర్మాగారానికి వెల్దుర్తి దాదాపు 50 కిలోమీటర్ల దూరాన ఉన్నందున రైతులు చెరకు తోలడంలో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తోంది. కయ్యలు,గోతులువడి కంకరతేలి ప్రయాణానికి కూడ అనుకూలంగా లేని రోడ్లపైనుంచి కర్మాగారానికి చెరకు తోలడంతో ప్రతి టన్ను చెరకుకు 50 రూపాయలు ఖర్చువస్తోంది. అంతే గాకుండా రవాణా సౌకర్యం మూలంగా ఇబ్బందికి గురికావలసివస్తోందని చెరకు రైతులు ఎంతో ఆవేదనకు గురవుతున్నారు. అందోలువద్ద, అల్మాయిపేట వద్ద, చింతకుంటవద్ద, చిట్కుల్ వద్దగల చక్కెరఫ్యాక్టరీలలో యజమానులు ఇష్టం వచ్చినట్లు ధరనిర్ణయించి ఇస్తున్నట్లు పులుకల్, అందోలు, ఓకాల్, కౌడిపల్లి మండలాల రైతులు తెలిపారు.

పైపేటు పరిశ్రమల నుంచి పంట కోసం ఎలాంటి ప్రోత్సాహం ఇవ్వకపోవడం అన్ సీజన్‌లో భారీగా ఉండడంవల్ల చెరకురైతులు ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వ నియామకాలకు విరుద్ధంగా చెరకును రోజుల తరబడి నిలవ ఉంచుతున్నందున చెరకు రైతులకు తీవ్రనష్టం వాటిల్లుతోంది. టన్నుకు క్వింటాలు బరువుతగ్గి నష్టం తప్పటం లేదు. జోగిపేట, పులుకల్, వెల్దుర్తి, మెదక్ కొల్చారం, రామాయంపేట, చేగుంట, చిన్నశంకరంపేట, కౌడిపల్లి మండలాల్లోని రైతులు గతంలో స్థానికంగా ప్రభుత్వరంగ చక్కెర కర్మాగారం లేకపోవడంతో ఖండసారి చక్కెర కర్మాగారాలపై ఆధారపడి పంటపండించేవారు. గత ప్రభుత్వంలో పంచాయతీరాజ్ శాఖమంత్రిగా ఉన్న శ్రీ కరణం రామచంద్రారావు కృషితో మెదక్‌కు ఆరు కిలోమీటర్ల దూరంలోని మంజోజిపల్లివద్ద నిజాం చక్కెరకర్మాగారం రెండోయూనిట్‌ను ప్రారంభించారు.

అయితే స్థానికంగా 1250 టన్నుల క్రషింగ్ సామర్థ్యం మాత్రమే ఉన్నందువల్ల 60 శాతం స్థానిక చెరకురైతులకు ఇది అందుబాటులో లేకుండా పోయింది. దాంతో కష్టపడి పండించిన చెరకును ఖండసారి కర్మాగారాలకు తక్కువధరకు అమ్మడమేగాకుండా డబ్బుకోసం ఏడాది పొడవునా తిరగవలసివస్తున్నదని చెరకురైతులు ఆవేదన చెందుతున్నారు. అందోలు, అల్మాయిపేట, చింతకుంట, చిట్కుల్, మసాయిపేట, ఖండసారి పరిశ్రమకు చెరకు తెచ్చి నాలుగు రోజులవుతున్నదని మరో రెండు రోజులవరకు తూకం జరగకపోవచ్చని పలు గ్రామాల చెరకు రైతులు వాపోయారు. ఎండకు, జాప్యానికి చెరకు ఎండిపోయి తూకం రోజురోజుకు తగ్గిపోతున్నదని వారు విచారం వెలిబుచ్చారు.

ప్రభుత్వరంగ చక్కెర కర్మాగారాలు అందజేస్తున్న ప్రోత్సాహకాలేవీ ఖండసారి కర్మాగారాలు అందించడం లేదు. కనీసం రైతులు సేదతీర్చుకోవడానికి కూడా ఏర్పాటు చేయకపోవడం శోచనీయం, మహారాష్ట్రలో చెరకును నరికి పరిశ్రమలవరకు రవాణాచేసే బాధ్యతను పరిశ్రమల యజమానులే తీసుకుంటారు. కనుక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం న్యాయసమ్మతంగా చెరకురైతులకు చెల్లించాల్సిన కనీసమద్దతు ధరను ఖండసారి పరిశ్రమలనుంచి అందేందుకు తగు చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

'పోలీసుభార్య' అభినందనసభలో ప్రసంగిస్తున్న నరేష్

డ్రా అయిన రెండవటెస్ట్

నేపియర్, ఫిబ్రవరి 13:

భారత-న్యూజిలాండ్‌ల మధ్య రెండవ క్రికెట్ టెస్ట్ డ్రాగా ముగిసింది. ఐదవ రోజున ఆటను కొనసాగించటానికి వర్షంతో తడిసిన పిచ్ అనుకూలించకపోవటంతో ఒక బాల్ కూడా బౌల్ చెయ్యకుండానే ఆటను ముగిస్తున్నట్టు ప్రకటించారు.

తన తొమ్మిదవ సెంచరీని సాధించిన న్యూజిలాండ్ కెప్టెన్ జాన్‌రైట్ మరో రికార్డును పొందే అవకాశం కోల్పోయాడు. 113 పరుగులు చేసిన రైట్ మరో 30 పరుగులు సాధించి ఉంటే తన టెస్ట్ జీవితంలో నాలుగువేల పరుగులు పూర్తి చేసుండేవాడు.

న్యూజిలాండ్ ఇప్పటివరకు 1-0తో ఆధిక్యతతో ఉన్న ఈ టెస్ట్ సీరీస్‌లో చివరిదైన మూడవ మ్యాచ్ ఆక్‌లాండ్‌లోని ఎడెన్‌పార్క్‌లో ఈ నెల 22న మొదలవుతుంది.

స్కోర్ వివరాలు

భారత్ మొదటి ఇన్నింగ్స్ 358/9

న్యూజిలాండ్ మొదటి ఇన్నింగ్సు 178/1.

జనతాదళ్ అభ్యర్థి ఫిర్యాదు

ఇంఫాల్, ఫిబ్రవరి 13:

తమెంగ్‌లాంగ్ జిల్లాలోని నంగ్‌బా నియోజకవర్గంలో ఒక పోలింగ్ స్టేషన్‌లో 300 బేలట్ పత్రాలు ఒక బేలట్ పెట్టెలో తమ కార్యకర్తలు కనుగొన్నారని జనతాదళ్ అభ్యర్థి ఫిర్యాదు చేశారు.

న్యూఢిల్లీ ప్రధాన ఎన్నికల కమిషన్‌కు, ఇక్కడి ప్రధాన ఎలక్టోరల్ అధికారికి ప్రొఫెసర్ గంగుమెయి కామెయి ఫిర్యాదు చేశారు. అక్కడ పోలింగ్ జరగకుండా చూడాలని ఆయన కోరారు.

కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి శ్రీ గయి ఖాంగమ్‌తో ప్రొఫెసర్ కామెయి ముఖాముఖి తలపడుతున్నారు. ఎటువంటి చర్యలు తీసుకోని తమెంగ్‌లాంగ్ జిల్లా ప్రిసైడింగ్ ఆఫీసర్‌ను, రిటర్నింగ్ ఆఫీసర్‌ను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.

చైతన్యయువజనసంఘం కార్యవర్గం

జోగిపేట, ఫిబ్రవరి 13: (నవవార్త)

నేరడిగుంటు చైతన్య యువజన సంఘం అధ్యక్షుడిగా శ్రీ రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా శ్రీ శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీ రవీందర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా శ్రీ బాల్‌శెట్టి, కోశాధికారిగా శ్రీ బాపురెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

లాకౌట్ ఎత్తివేసినా యాజమాన్యం బేఖాతరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13:

నగరంలోని ఎ.పి ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ శ్రీ బాలసర్యను వెంటనే అరెస్టు చేసి ప్రాసిక్యూట్ చేయాలని ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్రశాఖ ముఖ్య ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీ పి. జనార్దన్‌రెడ్డితో పాటు మరో ఆరుగురు కార్మికనాయకులు డిమాండ్ చేశారు. మంగళవారంనాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీ జనార్దన్ రెడ్డితోపాటు సర్వ శ్రీ కె. సుదర్శన్ (హెచ్.ఎం.టి.), విద్యాసాగర్ (మిధాని), జగదీశ్ (బి.హెచ్.ఇ.ఎల్), పి. నర్సింగరావు (ఎ.జి.ఎల్.), ప్రకాష్ (బి.కె.ఎన్.), వెంకటరావు (ఎ.పి.ఎలక్ట్రికల్స్) పాల్గొన్నారు. ఎ.పి ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ కార్పొరేషన్‌లో అక్రమంగా వందరోజుల నుంచి లాకౌట్ కొనసాగిస్తున్నారని, లాకౌట్‌ను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 29న ఒక ఉత్తర్వు జారీ చేసినా యాజమాన్యం ప్రభుత్వ ఉత్తర్వులనుసైతం ఖాతరుచేయడంలేదని వారు విమర్శించారు.

గతంలో యాజమాన్యంతో కార్మికులు కుదుర్చుకున్న ఒప్పందం 1988 అక్టోబరుతో ముగిసిందని, కొత్త ఒప్పందం కోసం కార్మికులు డిమాండ్ చేస్తే 89 నవంబర్ 8న కనీసం కార్మికులకు అక్టోబరు నెల జీతాలైనా ఇవ్వకుండా ఫ్యాక్టరీ లాకౌట్ ప్రకటించారని, ఫ్యాక్టరీలో పని చేసే 89 మంది రోజువారీ వేతనం కార్మికులను తొలగించారని వారు ఆరోపించారు.

ఫ్యాక్టరీలో చట్టవ్యతిరేకంగా లాకౌట్ ప్రకటించడంపై యాజమాన్యం, కార్మికనాయకులు కలసి సంయుక్తంగా గత ఏడాది డిసెంబర్ 27న కార్మిక మంత్రి శ్రీ చిత్తరంజన్‌దాస్ వద్ద సమావేశం అయినప్పుడు ఎనిమిదివారాల్లో ఫ్యాక్టరీ తెరుస్తామని ఫ్యాక్టరీ జి.ఎం శ్రీ బాలసర్య హామీ ఇచ్చినప్పటికీ ఇంతవరకు లాకౌట్ ఎత్తివేయడానికి తగిన చర్యలు తీసుకోవడంలేదని వారు ఆరోపించారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఐ.ఎన్.టి.యు.సికి చెందిన కార్మికులు ఎ.పి ఎలక్ట్రికల్స్ ఎక్విప్‌మెంట్ కార్పొరేషన్‌లో లాకౌట్ ఎత్తివేయవల్సిందిగా డిమాండ్ చేస్తూ ఈ నెల 17న రాష్ట్ర సచివాలయంముందు ఒకరోజు నిరాహారదీక్షకూడా చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

లాభాలతో నడుస్తున్న ఫ్యాక్టరీలో కొత్త ఒప్పందం అమలు చేయాలని కార్మికులు అడిగితే, రోజువారీ కార్మికులను తొలగించి లాకౌట్ ప్రకటించడం అన్యాయమని కార్మిక నాయకులు అన్నారు. రాష్ట్రంలో ఎలక్ట్రికల్స్ ఎక్విప్‌మెంట్లు తయారు చేసే ఫ్యాక్టరీ ఒక్కటే ఉందని, వెంటనే దీనిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఫ్యాక్టరీ లాకౌట్ ప్రకటించడంతో పని చేసే కార్మికులు బజారునపడ్డారని, ఇంటి అద్దెలు, పిల్లలకు స్కూలుఫీజులు చెల్లించలేక నానా ఇబ్బందులకు గురి అవుతున్నారని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వీరిని ఆదుకోవాలని కార్మిక నాయకుడు శ్రీ పి. జనార్దన్‌రెడ్డి కోరారు.

తూర్పుయూరప్ సినిమాపై విస్తృత చర్చ

పశ్చిమబెర్లిన్, ఫిబ్రవరి 13:

తూర్పు ఐరోపా దేశాలలో కమ్యూనిస్ట్ ప్రభుత్వాలలో వచ్చిన మార్పులలో ఇప్పటివరకు అంతర్జాతీయంగా వెనుకబడి వున్న ఈ దేశాల చిత్రరంగాలలో చేయవలసిన మార్పులను తూర్పు ఐరోపా, పశ్చిమ ఐరోపా, అమెరికా చిత్రరంగ ప్రముఖులు చర్చిస్తున్నారు.

నలభైయవ అంతర్జాతీయ బెర్లిన్ చలన చిత్రోత్సవ సందర్భంగా సోమవారంనాడు జరిపిన ఈ చారిత్రాత్మక సమావేశం వల్ల ఇకపై ఫిన్‌లాండ్‌లోని రిక్యవిక్ నుండి రష్యాలోని వ్లాడివోస్తోక్‌దాక చిత్రాల పంపిణీ విస్తరించగలదని భావిస్తున్నారు.

బెర్లిన్‌లో జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్న వారందరూ అమెరికా ఇతర పశ్చిమ దేశాలతో కలసి చిత్రాలను నిర్మించేందుకు చిత్రాల పరస్పర మార్పిడికి ఎంతో ఉత్సాహం ప్రదర్శించారు. అయితే తమ ప్రభుత్వాల గుత్తాధిపత్యాన్ని తొలగించుకోవటానికి హాలీవుడ్‌కు తమ దేశాలలో ఎక్కువ చిత్రాలను ప్రదర్శించేందుకు అనుమతినివ్వమని వారు చెప్పారు.

హాలీవుడ్‌ను వారు ఎక్కువగా విమర్శించటంతో హాలీవుడ్ ప్రతినిధి మోషన్ పిక్చర్ ఎక్స్‌పోర్ట్ అసోసియేషన్ ఆఫ్ అమెరికా అధ్యక్షుడు మైకోల్ కార్లిన్ మాట్లాడుతూ, తమను అందరూ ఐరోపాలో ఎక్కువ చిత్రాలను విడుదల చేస్తున్నట్టు విమర్శిస్తున్నారని అన్నారు. అయితే దీనికి కారణం మంచి చిత్రాలు తీయలేని ఆయా దేశాల చిత్ర నిర్మాతలేనని, ఆ దేశాల ప్రజలు హాలీవుడ్ చిత్రాలను చూడటానికే ఎక్కువ ఇష్టపడుతారని, అందుకు మేము గర్విస్తున్నామని కార్లిన్ అన్నారు.

తూర్పు ఐరోపా చిత్ర నిర్మాతలు కేవలం తమ సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన చిత్రాలు మాత్రం తీస్తారని, ఇందువల్ల చిత్రాలు అంతర్జాతీయ మార్కెట్‌లో ఫ్లాప్ అవటమేకాక, తగిన రాబడి కూడా ఉండదని కార్లిన్ వ్యాఖ్యానించారు.

అయితే ఇవేకాక ఇతర కారణాలు కూడా తమ దేశాల చిత్రరంగ వెనుకబాటుకి కారణమని తూర్పు ఐరోపా నిర్మాతలు భావిస్తున్నారు. అతి తక్కువ వుండే సినిమా టికెట్ ధరలు, సాంకేతిక వెనుకబాటుతనం వీటిలో ముఖ్యమైనవి.

సోవియట్ చిత్ర నిర్మాత ఎలెమ్‌క్లిమోవ్ మాట్లాడుతూ, తూర్పు ఐరోపా దేశాల చిత్ర రంగంలో పరిష్కరించాల్సిన సమస్యలు చాలా వున్నా, తమకున్న అతి ప్రధానమైన ఆస్తి మంచి నటనా ప్రావీణ్యం వున్న నటీనటులు వుండటమని అన్నారు.



ఉ.	7.00	ఉదయంప్రసారాలు
	9.00	పెలిస్కూల్
	12.45, 4.00	ఉన్నతవిద్యా కార్యక్రమాలు
మ.	1.45	మధ్యాహ్నప్రసారాలు
	5.30	బుర్రకథ, ఒగ్గుకథ
	6.00	వ్యక్తులు,ప్రదేశాలు-ఇంటర్వ్యూ
	6.30	గ్రామీణఆరోగ్యకార్యక్రమం
	6.45	రైతులకార్యక్రమం
	7.00	'సువర్ణభారత్'-సీరియల్
రా.	7.30	వార్తలు
	7.45	జాబులు-జవాబులు
	8-10	సరోజినీనాయుడు-కార్యక్రమం
	8.40	సమాచార్
	9.00	ఇండియాక్విజ్-సీరియల్
	9.30	దిన్యూస్
	9.50	డాక్యుమెంటరీచిత్రం
	10.20	ప్రశ్నామంచ్, క్విజ్ కార్యక్రమం
	10.50	గ్రేట్ మాస్టర్స్

భార్యనైనా బలవంతం కూడదు

లండన్, ఫిబ్రవరి 13:

పెళ్లైన తరువాతకూడా భర్త భార్యను బలవంతంగా అనుభవిస్తే దానిని మానభంగంగా పరిగణించాలా? ప్రజల నుండి దీనిపై వత్తిడి రావడంతో దానిని పరిశీలిస్తామని బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించింది. 1984లో విధించిన షరతుల ప్రకారం భార్యాభర్తలు విడిపోతే తప్ప భర్త పై భార్యను బలవంతంగా అనుభవించాడన్న ఆరోపణ మోపడానికి వీలులేదు.

వివాహమైన తరువాత భార్యను భర్త బలవంతంగా అనుభవించినా అతనికి రక్షణ కల్పిస్తూన్న చట్టం ప్రస్తుతం అమలులో ఉంది. ఈ చట్టాన్ని సమీక్షించడానికి ఒక కమీషన్ అంగీకరించిందని హోం ఆఫీసుమంత్రి జాన్‌పటెన్ సోమవారం కామన్స్ సభకు చెప్పారు.

యూదుల వలసపై సమావేశానికి డిమాండ్

న్యూయార్క్, ఫిబ్రవరి 13:

సోవియట్ యూదులు ఇజ్రాయిల్‌కు వలసపోకుండవల్ల ఉత్పన్నమయ్యే పరిస్థితులను గురించి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అత్యవసర సమావేశాన్ని ఏర్పరచాలని మాస్కో విజ్ఞప్తి చేసింది.

ఈ సమావేశం ఎప్పుడు నిర్వహించాలనేది ఇంకా నిర్ణయించలేదు.

అక్రమసంబంధం అనుమానంతో హత్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13:

రంగారెడ్డిజిల్లాలోని సిరిపురం గ్రామంలో గోపాలరెడ్డి(35) అనే వ్యక్తిని పరస్త్రీతో అక్రమసంబంధం వుందనే అనుమానంతో అదేగ్రామానికి చెందిన నలుగురు వ్యక్తుల హత్యచేశారు.

మంగలి శివయ్య భార్యతో గోపాలరెడ్డికి అక్రమసంబంధం వుందని, ఆ కక్షతోనే ఆయన మరోముగ్గురు మిత్రులతో కలసి గోపాలరెడ్డిని ఆదివారం రాత్రి హత్యచేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

శివయ్య, కిష్టయ్య, శంకరయ్య, మల్లయ్య అనే నలుగురు నిందితులు పరారీలో వున్నట్లు పోలీసులు తెలిపారు.

ఈ కేసును మర్‌పల్లి పోలీసులు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఇళ్ళపట్టాలకోసంధర్నా

సూర్యాపేట, ఫిబ్రవరి 13: (నవవార్త) సూర్యాపేటపట్టణ ఎల్.బి.నగర్‌లో గత 20 సంవత్సరాలనుంచి వక్కా ఇండ్లు నిర్మించుకుని నివసిస్తున్నప్పటికీ పట్టాలు లేనందున సామవారంనాడు ఎం.ఆర్.ఒ కార్యాలయం ముందు పట్టాలకొరకు ధర్నా చేసినట్లు యువసేన యూత్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ గోగుల శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.

కల్తీకల్లు వ్యాపారం నిరోధానికికృషి

ఆదోని, ఫిబ్రవరి 13:

గతవారం కర్నూలు పట్టణంలో పోలీసులు కల్తీ కల్లును ప్రాణాప్రాయం కలిగించే మత్తు పదార్థాలైన క్లోరల్‌హైడ్రేటును పెద్ద ఎత్తున పట్టుకోవడం జరిగింది. ప్రజల ప్రాణాలకు హానికలుగుతున్న దృష్ట్యా కర్నూలు పట్టణంలో పోలీసుశాఖ ఎంతో చాకచక్యంతో, సహనంతో కల్తీకల్లును క్లోరల్ హైడ్రేటు మత్తు పదార్థాలను పట్టివేసినందులకు కర్నూలు పట్టణంలోని ప్రజలే కాక మొత్తం జిల్లాలోని ప్రజలు యస్. పి. శ్రీ దినేష్‌రెడ్డిని, పోలీసుశాఖను అభినందిస్తున్నారు. ఒక మంచిపనిని మనము చేయలేని దానిని ఇతరులు చేసినప్పుడు దానిని పూర్తించాలేగాని వారి బాధ్యత కాదని ఎక్సైజుశాఖవారు యస్.పి. శ్రీ దినేష్‌రెడ్డిని, పోలీసుశాఖ చేసినపనిని విమర్శించడం చాలా శోచనీయమని పట్టణ బి.జె.పి. అధ్యక్షులు శ్రీ ఆర్. లక్ష్మణరావు, పట్టణ బి.జె.పి. కార్యదర్శి శ్రీ వి. లక్ష్మన్న, పట్టణ బి.జె.వై.యం. అధ్యక్షులు శ్రీ యస్. సోమన్న అన్నారు.

ఈ విషయంపై పోలీసు ఉద్యోగుల సంఘం, ఎక్సైజు అధికారుల సంఘం ఒకరిపై ఒకరు విమర్శిస్తూ వివరకు రాష్ట్రసంఘాల వారు కూడా ఈ విషయంపై ఖండించడం చాలా విచారింపదగ్గవిషయం. ఇరుసంఘాల వారు విమర్శించుకోవడంమాని అమాయక పౌరజన, గిరిజన, బడుగువర్గాలవారు ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బుతో కల్లు త్రాగడానికిపోయి కల్తీ వ్యాపారుల ఆటకట్టించడానికి పోలీసు, ఎక్సైజుశాఖలు సంయుక్తంగా కృషి చేయాలని పట్టణ బి.జె.పి. అధ్యక్షులు శ్రీ ఆర్. లక్ష్మణరావు, కార్యదర్శి శ్రీ వి.లక్ష్మన్న, పట్టణ బి.జె. వై.యం. అధ్యక్షులు శ్రీ యస్. సోమన్న ఇక్కడ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలియచేశారు.(కం)

బిజూపట్నాయక్‌కు పట్టంకట్టండి!

భువనేశ్వర్, ఫిబ్రవరి 13:

లోక్‌సభ ఎన్నికల్లో యిచ్చిన తీర్పునే మళ్లీ యివ్వాలని, రాష్ట్రాన్ని పట్టపీడిస్తున్న అవినీతి, నిరుద్యోగం, దారిద్ర్యాలపై పోరాడడానికి "భావి ముఖ్యమంత్రి" శ్రీ బిజూపట్నాయక్‌కు అవకాశం కల్పించాలని సీనియరుడు శత్రుఘ్నసిన్హా ఒరిస్సా ప్రజలకు పిలుపునిచ్చారు.

ఒరిస్సా రాష్ట్ర జనతాదళ్ అధ్యక్షుడు శ్రీ బిజూపట్నాయక్ పోటీచేస్తున్న నియోజక వర్గంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తూ తాను ఏ పార్టీకి చెందినవాడినికానని, దళ్‌లో తప్పులున్నా ఎలుగెత్తిచాటే జాగ్రత్తగల పౌరుడినని ఆయన అన్నారు. కాంగ్రెస్(ఐ) చేస్తున్న వాగ్దానాలను, యోజనలనునమ్మి మోసపోవద్దని ఆయన హెచ్చరించారు.

ఎలాటి వ్యక్తిగత లాభాల కోసమూ తాను ప్రతిపక్షాల తరపున ప్రచారం చేయడం లేదని, అనేక విదాలుగా తాను, తనతల్లి బెదిరింపులను ఎదుర్కోవలసి వస్తోందని ఆయన అన్నారు. అయినా "ప్రజలే నా బలం"అని ఆయన చెప్పారు.

మధురలో లోక్‌సభ ఎన్నికల సందర్భంగా అప్పటి ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ సభకు కేవలం 5000 మంది మాత్రమే వచ్చారని, తన సభకు లక్ష మంది వచ్చారని శత్రుఘ్నసిన్హా అన్నారు. ఆ సమావేశంలో అల్లర్లుజరిగే వాతావరణాన్ని సృష్టించడానికి పోలీసులు విఫలయత్నం చేశారనికూడా ఆయన ఆరోపించారు.

"కాంగ్రెస్(ఐ) ఎన్నికల చిహ్నమైన హస్తం కేవలం ఓట్లు అడుక్కోవడానికే" నని ఆయన అన్నారు.

కాంగ్రెస్ (ఐ) గాలిలో గాలికాట్టర్లకుంభకోణం ద్వారా, భూ, బోఫోర్స్ వివాదం ద్వారా, సముద్రం జలాంతర్గాముల కుంభకోణం ద్వా అవినీతిని వ్యాపింపచేసిందని ఆయన ఆరోపించారు. అవినీతిని విచ్ఛిన్నం చేయడా జనతాదళ్ ఎన్నికల చిహ్నమైన చక్ర శ్రీ కృష్ణుని సుదర్శన చక్రంలా ఉపయోగించుకోవాలని శత్రుఘ్నసిన్హా జలను కోరారు.

మల్లుమృతికి సంతాపసభ

షాద్‌నగర్, ఫిబ్రవరి 13:

పి.సి.సి అధ్యక్షుడు మల్లు మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ ఇటీవల ఇక్కడ సంతాపసభ జరిగింది. ఈ సభతో షాద్‌నగర్ శాసనసభ్యుడు డా.పి.శంకరర్జున్, మాజీ సమితి అధ్యక్షుడు అమర్‌నాథ్ రెడ్డి, కొందుర్గు ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం. రంగయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ పంచాయితీఎన్నికలు

షాద్‌నగర్, ఫిబ్రవరి 13:

షాద్‌నగర్ పంచాయతీ సర్పంచ్ పదవికి ఎన్నికలు ఫిబ్రవరి 25వ తేదీ జరుగుతాయి. మొత్తం ఓటర్లు 12,265 మంది. 35 పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు. నామినేషన్లు 14వ తేదీతో ముగుస్తాయి. ఉపసంహరణ 18వ తేదీ. సర్పంచ్ పదవికి అనేక మంది అభ్యర్థులు రంగంలో వుంటారని భావిస్తున్నారు.

సినీ ప్రకటన

వి.ఐ.పి. (మళయాళం) కలర్ చిత్రం M/s.హైమా పిక్చర్స్ ప్రొప్రయిటర్ శ్రీ పి. రాజారెడ్డి, గాండ్లకొత్తూరు (చిత్తూరు జిల్లా) వారు ఆంధ్రప్రదేశ్ అంతటా డిస్ట్రిబ్యూషన్, ఎగ్జిబిషన్ మరియు ఎక్స్‌ప్లాయిటేషన్ చేయుటకు మాకు హక్కును కలుగజేస్తూ ది. 20.1.90వ అగ్రిమెంట్ వ్రాసుకోవడమైనది. కావున నదరు చిత్రంను శ్రీ పి. రాజారెడ్డిగారు, మరి ఇతరులుగాని మ